మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/26/A0019
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

| రాజన్న సిరిసిల్ల | శుక్రవారం | 30.01.2026 | సంపుటి : 01 | సంచిక : 26 | పేజీలు : 08 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | FRIDAY | 30.01.2026 | Volume : 01 | Issue :26 | Pages : 08 | Cost : 2/- |


విలేకరులు కావలెను
హైదరాబాద్ కేంద్రంగా
దిగ్విజయంగా నడుపబడుతున్న
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాల వారిగా, మండలాల వారిగా విలేఖరులు కావలెను.
(అనుభవం గల వారికి ప్రాధాన్యత)
మన సమగ్ర ప్రజావాణి తెలుగు డైలీ
Ph:9440032006

## దేశ అభివృద్ధి లక్ష్యంగా
# నిర్ణయాలు



- ఐరోపా సమాఖ్యతో ఒప్పందంపై మోడీ
- రాష్ట్రపతి ప్రసంగం ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించదని వ్యాఖ్య

**న్యూఢిల్లీ,జనవరి 29 :** పార్లమెంటు సమావేశాలు బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో ప్రారంభమయ్యాయి. గురువారం పార్లమెంట్ సమావేశాల ప్రారంభం సందర్భంగా మీడియాతో ప్రధాని మోదీ మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం ప్రధాని మోదీ పార్లమెంట్ వద్ద మీడియాతో మాట్లాడారు. దేశ అభివృద్ధే లక్ష్యంగా తమ ప్రభుత్వం ఏ నిర్ణయమైనా తీసుకుంటుందని అన్నారు. ప్రజల అభివృద్ధి సౌభాగ్యాలే లక్ష్యంగా పథకాలు, నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారు. ఆధునిక సాంకేతికతలో మార్పులకు అనుగుణంగా తాము మారతామని చెప్పారు. అయితే, ప్రజలకు మేలు చేకూర్చే విధంగా తమ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు. ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ సాంకేతికతను జోడించి ముందుకు సాగుతామని అన్నారు. ప్రజల స్థానాన్ని సాంకేతికత భర్తీ చేయజాలదని కూడా ప్రధాని మిగతా2లో...

# అజిత్ పవార్‌కు
# కన్నీటి వీడ్కోలు..
- ముగిసిన అంత్యక్రియలు


2లో



## వనం వీడి..
## జనంలోకి సమ్మక్క..
- గౌరవంగా గాల్లోకి ఎస్పీ కాల్పులు..!

**మేడారం,జనవరి 29 :**ఆసియాలోనే పెద్దదై న మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. ఆదివా సీలు దేవతామూర్తిగా కొలిచే సమ్మక్క గద్దెపై కొలు వుదీరింది. శుక్రవారం చిలుకల గుట్ట వద్ద పూజుల చేసిన పూజారులు మేడారానికి సమ్మక్కకు తీసుకొచ్చారు. తల్లికి గౌరవ సూచకంగా ములుగు ఎస్పీ సుధీర్ రామ్‌నాత కేకన్ గాల్లోకి కాల్పులు జరిపారు.రెండేళ్లకోసారి జరిగే మిగతా2లో...

## జీడీపీ 6.8 శాతం నుంచి
# 7.2 శాతం వృద్ధి

### పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే
### ఉభయ సభల్లో ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ,జనవరి 29 :** దేశ ఆర్థిక గమనానికి దిక్సూచిగా నిలిచే ఆర్థిక సర్వేను కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వే ను కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. తర్వాత రాజ్యసభలో కూడా మంత్రి సర్వేను ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్ సమర్పణకు ముందు ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టడం ఆనవాయితీగా వస్తోంది.గత ఆర్థిక సంవత్సరంలో భారత్ సాధించిన అభివృద్ధి, ఎదురైన సవాళ్లు, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలు తదితర కీలక విషయాలను ఆర్థిక సర్వేలో ప్రస్తావిస్తారన్న విషయం మిగతా2లో...



## ఖర్గే, రాహుల్‌తో
# థరూర్ భేటీ
- కేరళ అసెంబ్లీ ఎన్నికలపై నేతల చర్చ

**న్యూఢిల్లీ,జనవరి 29 :** కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ గురువారం కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీలతో సమావేశమయ్యారు. బుధవారం పార్లమెంటులో ఖర్గే కార్యాలయంలో కొన్ని గంటలపాటు ఈ సమావేశం జరిగింది. గతవారం కేరళలో జరిగి న కీలక సమావేశానికి థరూర్ హాజరుకాలేదు. మిగతా2లో...

# అదృష్టంతో విజయం వరించదు
- కృషి, లక్ష్యం ఉంటేనే సాధ్యం
- గ్లోబల్ మ్యాప్‌లో తెలంగాణ అగ్రస్థానమే లక్ష్యం
- హార్వర్డ్‌లో భారతీయ విద్యార్థులతో సిఎం రేవంత్


2లో

## మేడారం జాతర గిరిజనుల
# మహాకుంభమేళా
- దేశంలోనే అతి పెద్ద గిరజనుల పండగ
- కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం
- కిషన్‌రెడ్డితో కలసి గద్దెల వద్ద మంత్రుల ప్రత్యేక పూజలు



**మేడారం,జనవరి 29 :** మేడారం సమ్మక్క-సారక్క జాతర సందర్భంగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ప్రత్యేకంగా గద్దెలను దర్శించుకుని మొక్కులు సమర్పించారు. సందర్భంగా రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి అనసూయ సీతక్క, అడ్లూరి మిగతా2లో...

## నేటి విచారణకు రాలేను
- ముున్సిపల్ ఎన్నికలతో బిజీగా ఉన్నా...
- ఇకముందు విచారణకు సహకరిస్తా
- నోటీసులను ఎర్రవల్లికి పంపించండి
- విచారణ కూడా ఇక్కడే చేపట్టాలి
- సిట్ నోటీసులకు కెసిఆర్ సమాధానం



**హైదరాబాద్,జనవరి 29 :** సిట్ నోటీసులపై తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు స్పందించారు. ఈ మేరకు గురువారం సిట్ అధికారులకు ఆయన లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని ఆ లేఖలో కేసీఆర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. ఆ లేఖలో కేసీఆర్ ఇంకా ఏమన్నారంటే..
మిగతా2లో...

## మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు
# భూమి అప్పగింత
- చరిత్రలో నిలిచిపోయే రోజ అన్న డిప్యూటి సిఎం
- ఆదిలాబాద్, కొత్తగూడెం ఎయిర్ పోర్టులను త్వరితగతన పూర్తి చేయాలి
- బేగంపేట సభలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు


2లో

## వాస్తవాలు తెలుసుకునే ప్రయత్నంలో సిట్
- కెసిఆర్‌కు నోటీసులపై పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్



**హైదరాబాద్,జనవరి 29 :** జరిగిన వాస్తవాలు తెలుసుకోవడానికి సిట్ ఎవరికైనా నోటీసులు ఇవ్వొచ్చని స్పష్టం టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ చేశారు. సిట్ సంపూర్ణ విచారణ జరిగితేనే తెలుస్తుందని.. నిజాలు బయటకు వస్తాయని తెలిపారు. ఈ విషయంలో వాస్తవాలు వెలుగులోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని టీపీసీసీ చీఫ్ అన్నారు. మాజీ సీఎం కేసీఆర్‌కు
మిగతా2లో...

# జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

తెలిసిందే. 2026–27 ఆర్థిక సంవత్సరంలో భారత దేశ రియల్ జీడీపీ 6.8 శాతం నుంచి 7.2 శాతం వృద్ధి చెందే అవకాశం ఉందని ఆర్థిక సర్వే తేల్చింది. సుస్థిర దేశీయ డిమాండ్, స్థూల ఆర్థిక అంశాలు సానుకూలంగా ఉండటంతో భారత ఆర్థిక ప్రగతికి ఢోకా లేదని ఆర్థిక సర్వే తేల్చింది. ఈ సర్వే ప్రకారం, ప్రపంచ ఆర్థిక వ్యవస్థ పరిస్థితి కాస్త ఆందోళనకరంగానే ఉంది. ప్రతికూల అంశాల ప్రాబల్యం కొనసాగు తోంది. ఫలితంగా ప్రపంచ ఆర్థిక ప్రగతి ఓ మోస్తరు స్థాయిలోనే కొనసాగుతుంది. స్థూలంగా చూస్తే వస్తువుల ధరలు ఈ ఏడాదిలో స్థిరంగా కొనసాగే అవకాశం ఉంది. కృత్రిమ మేధతో ఆశించిన మేర ఆర్థిక ఫలాలు అందకపోతే ఆస్తుల విలువ తరిగి ఆర్థికరంగంపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. భౌగోళిక అనిశ్చితుల కారణంగా పెట్టుబడులపై ప్రతికూల ప్రభావం పడి ప్రపంచ ఆర్థిక వ్యవస్థ మరింత నెమ్మదించవచ్చు. ప్రస్తుత పరిస్థితి నిలకడగా ఉన్నా రాబోయే రోజుల్లో ప్రతికూలతలు పెరిగి పరిస్థితి వికటించే అవకాశం ఉందని కూడా ఆర్థిక సర్వే అంచనా వేసింది.అమెరికా సుంకాల భారం ఉన్నా భారత ఆర్థిక వ్యవస్థ పరుగులు తీసిందని ఆర్థిక సర్వే తేల్చింది. సుంకాల విధింపు తరువాత జీడీపీ వృద్ధి అంచనాలు తగ్గినా వాస్తవంలో మాత్రం ఇందుకు భిన్నమైన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం చేపట్టిన వ్యవస్థాగత మార్పులు, విధానపరమైన నిర్ణయాల కారణంగా సుంకాల భారాన్ని భారత్ తట్టుకోగలిగిందని ఆర్థిక సర్వే అభిప్రాయపడింది. గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఈ ఎకనామిక్ సర్వే. ఆర్థిక మంత్రిత్వశాఖకు చెందిన ఎకనామిక్ అ÷ర్స్ డిపార్ట్‌మెంట్‌లోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందిస్తుంది. తొలుత 1950–51 సంవత్సరం నుంచి ఆర్థిక సర్వేను బడ్జెట్ తో పాటే ప్రవేశపెట్టేవారు. 1960 తర్వాత బ్జడెట్‌కు ముందు ప్రవేశపెట్టే సంప్రదాయం మొదలైంది. 2026–27 ఆర్థిక సంవత్సరానికి గానూ.. దేశ జీడీపీ 6.8–7.2 శాతంగా ఉండొచ్చు. గతేడాదితో పోలిస్తే అంచనాలను పెంచింది. 2025–2026కు జీడీపీ అంచనాలను 7.4 శాతం నుంచి తగ్గించింది. ఇటీవల ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 7.4? వృద్ధి రేటు నమోదుకావొచ్చని గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వశాఖ అంచనా వేసిన సంగతి తెలిసిందే. 2024–2025 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు 4.8శాతం. 2025–2026 ఆర్థిక సంవత్సరంలో అది 4.4 శాతంగా ఉంటుందని సర్వే అంచనా వేసింది. అంతర్జాతీయంగా అనిశ్చితులు కొనసాగుతున్నప్పటికీ.. 2026–2027కు భారత్‌లో స్థిరమైన వృద్ధి నమోదవు తుందని అంచనా వేసింది.వికసిత్ భారత్‌ను సాధించడంలో వ్యవసాయ రంగం కీలకపాత్ర పోషిస్తుంది. దేశీయంగా తయారీ, ఎగుమతులు ఎలక్ట్రానిక్ రంగం వృద్ధికి దోహదం చేస్తున్నాయి. ఇందులో మొబైల్ తయారీ కీలకం. పదేళ్లలో ఉత్పత్తి విలువ 30 రెట్లు పెరిగి.. రూ.18వేల కోట్ల నుంచి రూ.5.45 లక్షల కోట్లకు చేరింది. డిజిటల్ సేవల విషయంలో గ్రామాలు, పట్టణాల మధ్య అంతరం తగ్గుతోంది. ఇటీవల భారత్–ఈయూ మధ్య

# మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు భూమి అప్పగింత

**హైదరాబాద్,జనవరి 29 :** ప్రజా ప్రభుత్వం ఏర్పడగానే మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన భూమిని సేకరించి గురువారం కేంద్ర విమానయాన శాఖకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. వరంగల్ జిల్లాలోని మామునూరు ఎయిర్‌పోర్ట్ కు అవసరమైన 300 ఎకరాల భూమిని కేంద్ర వైమానిక శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుకు అప్పగించడం చరిత్రలో నిలిచిపోయే రోజు అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. గురువారం బేగంపేట విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. మామునూరు తరహాలోనే ఆదిలాబాద్, కొత్తగూడెం పట్టణాల్లో ఏర్పాటు చేయదలచిన ఎయిర్‌పోర్ట్ ల నిర్మాణం పనిని వేగవంతం చేయాలని కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. తెలుగు గడ్డపై పుట్టిన వ్యక్తి కేంద్రంలో వైమానిక శాఖ మంత్రిగా ఉండడం అభినందనీయమని వారు తెలంగాణ రాష్ట్ర అవసరాలను గుర్తిస్తూ సహకారం అందించాలని డిప్యూటీ సీఎం కోరారు. 2007లోనే ఎయిర్‌పోర్ట్ అథారిటీతో మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి ఒప్పందం చేసుకున్నప్పటికీ గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు పట్టించుకోకపోవడంతో వరంగల్ ఎయిర్‌పోర్ట్ నిర్మాణం ఆలస్యమైందని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని టూ టైర్ సిటీలు అయినా కొత్తగూడెం ఆదిలాబాద్ లో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేయాలని కేంద్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టగానే రామ్మోహన్ నాయుడును రాష్ట్ర క్యాబినెట్ మొత్తం కోరగా వారు సానుకూలంగా స్పందించి ముందుకు వెళ్లడం శుభసూచకం అని తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ 1930లో నిజాం కాలంలోనే పనులు మొదలుపెట్టారని ఇది ఆనాడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద ఎయిర్‌పోర్ట్ అని డిప్యూటీ సీఎం తెలిపారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ భూ సేకరణకు 300 కోట్లు అవసరమని గుర్తించి వాటిని వెంటనే విడుదల చేసి వడివడిగా అడుగులు వేసి భూసేకరణ ప్రక్రియను పూర్తి చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు.

# అదృష్టంతో విజయం వరించదు

**హైదరాబాద్,జనవరి 29 :** విజయం అనేది అదృష్టం వల్ల రాదని.. నిరంతర కృషి, లక్ష్యం పట్ల స్పష్టత ఉంటేనే సాధ్యమని తన విజయ మంత్రాన్ని సిఎం రేవంత్ రెడ్డి హార్వర్డ్‌లో విద్యార్థులకు బోధించారు. భారతీయ విద్యార్థుల ప్రత్యేక ఆహ్వానం మేరకు సిఎం రేవంత్ క్యాంపస్‌ను సందర్శించారు . ఈ మేరకు విద్యార్థులతో తన ఆలోచనలను పంచుకున్నారు. కెరీర్ ప్రారంభంలో ఎదురయ్యే ఒడుదొడుకులను ఎలా అధిగమించాలో విద్యార్థులకు దిశానిర్దేశర చేశారు. విజన్ తెలంగాణను గ్లోబల్ మ్యాప్‌లో అగ్రస్థానంలో నిలబెట్టడమే తన ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను కేవలం ఐటీ హబ్‌గానే కాకుండా అన్నిరంగాల్లో నూ మేటిగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంటోంది. తన పర్యటనలో భాగంగా సీఎం పలు కీలక సమావేశాలు, అంతర్జాతీయ సంస్థలతో చర్చలు, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాల్లో పాల్గొంటు న్నారు. ముఖ్యంగా ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన హార్వర్డ్ బిజినెస్ స్కూల్లో భారతీయ విద్యార్థులతో జరిగిన భేటీ.. రాజకీయ, విద్య, ఆర్థిక వర్గాల్లో విస్తృత చర్చకు దారితీసింది. సీఎం అమెరికా పర్యటన తెలంగాణకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావడమే కాకుండా విదేశాల్లో ఉన్న విద్యార్థులను రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేసేలా ఉంది. విద్యార్థులతో జరిగిన చర్చా గోష్ఠిలో సీఎం రేవంత్ తన రాజకీయ ప్రస్థానాన్ని, ఎదుర్కొన్న సవాళ్లను వివరించారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'ఫ్యూచర్ సిటీ' ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించారు. తెలంగాణ అభివృద్ధిలో అంతర్జాతీయ ప్రమాణాలను ఎలా పాటిస్తున్నామో చెప్పారు. భారతదేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని సీఎం అభిప్రాయపడ్డారు. విద్యార్థులు పొందుతున్న ఈ ప్రపంచ స్థాయి విద్య, కేవలం మీ కెరీర్ కోసమే కాకుండా దేశాభివృద్ధికి ఉపయోగపడాలని మార్గనిర్దేశర చేశారు. భారతీయ యువత మేథస్సు ప్రపంచాన్ని శాసిస్తోందని వ్యాఖ్యానించారు. హార్వర్డ్ వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు, అంతర్జాతీయ వేదికలపై హైదరాబాద్, తెలంగాణకు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించాలని సీఎం పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అద్భుతమైన అవకా శాల గురించి ప్రపంచానికి చాటి చెప్పాలని కోరారు.

# మేడారం జాతర గిరిజనుల మహాకుంభమేళా

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మణ్ కుమార్ ఆలయ ప్రధాన ద్వారం వద్ద కేంద్ర మంత్రులకు ఘన స్వాగతం పలికారు. గిరిజన సంప్రదాయ డోలు,డప్పుల నడుమ ఆలయంలోకి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించి మొక్కులు చెల్లించారు. తదనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి జువల్ ఓరం మాట్లాడుతూ, సమ్మక్కసారక్క జాతర దేశంలోనే అతిపెద్ద గిరిజన పండుగ. ఇది గిరిజనుల మహాకుంభంగా నిలుస్తోంది. సుమారు 20 ఏళ్ల క్రితం నేను ఇక్కడికి వచ్చాను. ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు మళ్లీ ఈ పవిత్ర జాతరకు రావడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో నిధులు అందిస్తోందని తెలిపారు. జాతర నిర్వహణకు సహకరిస్తూనే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు పాత మిత్రులని, పార్లమెంటులో కలిసి పనిచేసిన అనుభవం ఉందని గుర్తు చేశారు. గిరిజన సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను వివరించారు. ధర్తీ ఆబా గిరిజన గ్రామ ఉత్కర్ష్ అభియాన్ కింద 1 లక్ష కోట్లు పీఎం జన్–మన్ యోజన కింద 24,000 కోట్లు, తెలంగాణకు 23 ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మంజూరు చేయడం జరిగిందన్నారు. అటల్ బిహారీ వాజ్‌పేయి హయాంలో గిరిజన వ్యవహారాల ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటై, తొలి క్యాబినెట్ మంత్రిగా తాను బాధ్యతలు నిర్వహించిన విషయాన్ని గుర్తు చేశారు. భగవాన్ బిర్సా ముండా వంటి గిరిజన వీరుల త్యాగాలను దేశం గౌరవిస్తోందని అన్నారు.ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ఈ జాతర గిరిజన ప్రజల అతిపెద్ద పండుగ. నెల రోజుల పాటు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తులు ఇక్కడికి వస్తారని తెలిపారు. జాతర ఏర్పాట్లలో భాగస్వాములైన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ఈ ప్రాంత అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ములుగు, లక్నవరం, మేడవరం, తాడ్వాయి, బొగత జలపాతం ప్రాంతాల పర్యాటక అభివృద్ధికి 80 కోట్లు, రామప్ప దేవాలయ అభివృద్ధికి 140 కోట్లు, ఈ ఏడాది జాతర నిర్వహణకు 3.70 కోట్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. సమ్మక్క–సారక్క పేరుతో 890 కోట్లతో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుందని, పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంబించు కుంటామని వెల్లడించారు. లక్షలాది మంది వచ్చే ఈ మహాజాతరలో భక్తులకు కనీస వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తూ, అంకితభావంతో పనిచేస్తున్న అధికారులు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.

# పకడ్బందీగా కొనసాగుతున్న మేడారం మహా జాతర

- అవసరమైన వారికి వైద్య సహాయం అందేలా ఏర్పాట్లు
- జాతరను నిరంతరం పర్యవేక్షిస్తున్న ప్రభుత్వం
- అధికారులతో మంత్రి పొంగులేటి ఆరా




**మేడారం,జనవరి 29:** తెలంగాణ కుంభమేళా మేడారం మహా జాతర పకడ్బందీగా కొనసాగుతున్నది. సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహణను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అవసరమైన ఏర్పాట్లు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మేడారం జాతర ఏర్పాట్లను గురువారం ఉదయం బైక్ ల పై జిల్లా కలెక్టర్ దివాకర ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. మేడారం జంపన్న వాగు వద్ద భక్తుల స్నానాలకు గల ఏర్పాట్లను, పరిసర ప్రాంతాల పారిశుద్ధ్యం స్వయంగా తిరిగి పరిశీలించిన మంత్రి పలు సూచనలు చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జాతర సందర్భంగా భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్ద ఎత్తున భక్తులు వచ్చే మహా జాతరలో తప్పిపోయిన వ్యక్తులను తిరిగి వారి కుటుంబానికి చేర్చే దిశగా తప్పిపోయిన వ్యక్తుల ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మేడారం మహా జాతర సందర్భంగా పారిశుధ్య చర్యలు కట్టుదిట్టంగా నిర్వహించడం జరుగుతున్నది. జాతరలో పారిశుధ్య నిర్వహణకు అత్యంత ప్రాధాన్యతను ఇచ్చిన ప్రభుత్వం ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగిస్తుందని అన్నారు. మేడారం పరిసరాలతో పాటు భక్తుల దర్శనానికి వెళ్లే అన్ని సెక్టార్లలో పరిశుభ్రత పాటించడం జరుగుతున్నది, అమ్మవారి గద్దెల వద్ద శానిటేషన్ సిబ్బందితో ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది, అధికారుల నిరంతర పర్యవేక్షిస్తూ గద్దెల వద్ద బెల్లం, భక్తులు సమర్పించే మొక్కలు ఎప్పటికప్పుడు తొలగిస్తున్నారని పేర్కొన్నారు. ఈ పర్యటనలు మంత్రి వెంట జిల్లా కలెక్టర్ దివాకర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి లక్ష్యంగా నిర్ణయాలు

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టం చేశారు. ÷ూష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించిందని అన్నారు. ప్రపంచానికి భారత్ ఆశాకిరణమని చెప్పారు. ఇక ఈయూతో వాణిజ్య ఒప్పందంతో కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని ప్రధాని తెలిపారు. ఈ ఒప్పందం నుంచి భారత పారిశ్రామిక వర్గాలు లబ్దిపొందాలని సూచించారు. నాణ్యమైన ఉత్పత్తులను ఈయూ దేశాలకు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఐరోపా సమాఖ్యతో కుదిరిన స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం గురించి ప్రస్తావించారు. అది శుభసూచికమన్నారు. రీఫార్మ్–పెర్ఫామ్– ట్రాన్స్‌ఫామ్ అంటూ బ్జడెట్ టోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం భారత్ రీఫార్మ్ ఎక్స్‌ప్రెస్‌లో ముందుకెళ్తోందని, ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలకు పరిష్కారం లభిస్తోందని చెప్పారు. అలాగే సాంకేతికత మనుషులకు ప్రత్యామ్నాయం కాదని మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం ప్రజల ఆత్మవిశ్వాసాన్ని ప్రతిబింబించింది. ప్రపంచానికి భారత్ ఆశాకిరణం. అన్నిరంగాల్లో అభివృద్ధి దిశగా భారత్ దూసుకెళ్తోంది. వికసిత్ భారత్ కోసం ఎంపీలు కృషి చేయాలి. పెండింగ్ సమస్యలకు పరిష్కారాలు లభిస్తుండటంతో భారత్‌ను సుస్థిరదేశంగా ప్రపంచం చూస్తోంది. ట్రేడ్‌డీల్‌తో కొత్త మార్కెట్ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వాటినుంచి తయారీదారులు లబ్ది పొందాలని కోరుతున్నాను. ఈయూలోని 27 దేశాలకు నాణ్యమైన ఉత్పత్తులు అందించాలని పేర్కొన్నారు. మనం టెక్నాలజీతో పోటీపడతాం. దానిని అందిపుచ్చుకుంటాం. దాని సామర్థ్యాన్ని అంగీకరిస్తాం. అయితే అది మనుషులను భర్తీ చేయలేదని అన్నారు.

# అజిత్ పవార్‌కు కన్నీటి వీడ్కోలు.. ముగిసిన అంత్యక్రియలు

**మహారాష్ట్ర ,జనవరి 29 :** బారామతిలో విమాన ప్రమాదంలో మరణించిన మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ అంత్యక్రియలు పూర్తయ్యాయి. ఇవాళ ఉదయం బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. కేంద్ర మంత్రులు అమిత్ షా , నితిన్ గడ్కరీ , మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిండే, ఏపీ మంత్రి నారా లోకేశ్ తదితర రాజకీయ ప్రముఖులు ఈ అంతక్రియల్లో పాల్గొన్నారు.అజిత్ పవార్‌ను కడసారి చూసేందుకు ఆయన వర్గం ఎన్సీపీ కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున మైదానానికి వచ్చి అధినేతకు కన్నీటి వీడ్కోలు పలికారు. కాగా బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం పాలయ్యారు. విమానం రన్‌వేపై దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది.దాంతో అజిత్ పవార్‌తోపాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పవార్‌కు భార్య సునేత్ర పవార్, ఇద్దరు కుమారులు పార్థ్, జే ఉన్నారు.

# వనం వీడి.. జనంలోకి సమ్మక్క..

(మొదటి పేజీ తరువాయి)

మేడారం జాతరలో సమ్మక్క రాకతో భక్తజనం పులకించిపోయింది. నిన్న(బుధవారం) సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవింద రాజులు గద్దెలపై చేరుకున్నారు. సమ్మక్క రాక సందర్భంగా శివసత్తులు పూనకాలతో ఊగిపోయారు. భక్తులు ఎదురుకోళ్లతో స్వాగతం పలుకగా.. డోలు, వాయిద్యాల నడుమ కోలాహలంగా గద్దెనెక్కింది సమ్మక్క. సమ్మక్క తల్లి కూడా రావడంతో భక్తజనం ఆమెను దర్శించుకొని, ఆశీర్వాదాలు తీసుకునేందుకు పోటీపడుతున్నారు.

# ఖర్గే, రాహుల్‌తో థరూర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

దీంతో శశిథరూర్ కాంగ్రెస్‌కు గుడ్‌బై చెప్పారని ఊహాగానాలు వినిపించాయి. ఈ తరుణంలో ఖర్గేతో, రాహుల్‌తో శశిథరూర్ సమావేశం జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశం అనంతరం థరూర్ మీడియాతో మాట్లాడుతూ.. ' మా ఇద్దరి నాయకులతో మాట్లాడాను. మా చర్చలు సానుకూలంగా జరిగాయి. అంతా బాగానే ఉంది. మేము కలిసి నడుస్తాము. ఇంకేం చెప్పగలను. నేను ఎప్పుడూ పార్టీ కోసం ప్రచారం చేశాను. నేను వ్యక్తిగతంగా ఎక్కడా ప్రచారం చేయలేదు' అని అన్నారు. మీరు ఎన్నికల్లో పోటీ చేస్తారా? సిఎం పదవి గురించి ఈ సమావేశంలో చర్చించారా అని మీడియా అడిగిన ప్రశ్నకు.. 'ఈ విషయంపై మేము మాట్లాడుకోలేదు. కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థిగా పోటీ చేయడానికి నాకు ఇష్టం లేదు. ప్రస్తుతానికి నేను ఎంపిని. తిరువనంతపురం నుండి నా ఓటర్ల విశ్వాసం నాకు ఉంది. పార్లమెంటులో వారి ప్రయోజనాలను నేను చూసుకోవాలి. అది నా పని' అని ఆయన అన్నారు. ఈరోజు ఖర్గేతో, రాహుల్‌గాంధీతో చర్చలు సజావుగా సాగినందుకు వారికి శశిథరూర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నేటి విచారణకు రాలేను

(మొదటి పేజీ తరువాయి)

'మున్సిపల్ ఎన్నికల నామినేషన్ పక్రియలో బిజీగా ఉన్నాను. నామినేషన్ల దాఖలుకు రేపే ఆఖరి రోజు. పలువురు అభ్యర్థులకు బీఫాంలు ఇవ్వాల్సి ఉంది. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతా' అని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని సిట్ ఇచ్చిన నోటీసులకు కేసీఆర్ స్పందించారు. సిట్ నోటీసులకు కేసీఆర్ ప్రత్యుత్తరం పంపారు. శుక్రవారం విచారణ రాలేనని పోలీసులకు తెలిపారు. తనను ఎర్రవల్లిలో విచారణ చేయాలని కోరారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్లకు రేపే చివరి తేదీ అయినందున విచారణకు రాలేనని వివరించారు. మాజీ సీఎం, ప్రతిపక్ష నేతగా విచారణకు పూర్తిగా సహకరిస్తానని కేసీఆర్ వెల్లడించారు. 160 సీఆర్‌పీసీ కింద విచారణను ఒకే ప్రాంతంలో చేయాలన్న నిబంధనలు లేవని పేర్కొన్నారు. భవిష్యత్తులో నోటీసులన్నింటిని ఎర్రవల్లికే పంపాలని ప్రత్యుత్తరంలో కేసీఆర్ కోరారు.సిట్ అధికారులు గురువారం తనుకు నోటీసులు జారీ చేయడంపై కేసీఆర్ సానుకూలంగా స్పందించారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు నందినగర్‌లోని నివాసంలో అందుబాటులో ఉండాలని వారు కోరారు. అయితే.. మున్సిపల్ ఎన్నికల నామినేషన్లకు శుక్రవారమే ఆఖరు తేదీ కావడంతో.. అభ్యర్థులను ఖరారు చేయడంతో తాను బిజీగా ఉన్నానని విచారణను మరోరోజు జరపాల్సిందిగా కేసీఆర్ పోలీసులకు తెలిపారు. జూబ్లిహిల్స్ ఏసీపీ పి.వెంకటగిరికి శుక్రవారం తాను హాజరు కాలేకపోవడానికి గల కారణాలను వివరిస్తూ రెండు పేజీల లేఖ రాశారు. సెక్షన్ 160 సీఆర్పీసీ ప్రకారం మరో రోజున తనను ఎర్రవల్లిలోని నివాసంలో విచారించాలి. అంతేకాదు ఈ సెక్షన్‌లోని నిబంధనల మేరకు నాకు మీరు ముందస్తు నోటీసులు పంపించి ఆ తర్వాతే విచారించాలి. మరో విషయం 65 ఏళ్లు పైబడిన పురుషులను వారు విచారణ కోసం పోలీస్ స్టేషన్ వెళ్లనవసరం లేదు. పోలీసులే వారి ఇంటివద్దకు వెళ్లి విచారణ చేపట్టాలి. ఇకపై నాకు పంపాల్సిన నోటీసులను నేను నివసిస్తున్న ప్రాంతానికి అంటే.. ఎర్రవల్లికే పంపాలి. మాజీ ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నేతగా, బాధ్యతగల పౌరుడిగా సిట్ విచారణకు పూర్తిగా సహకరిస్తాను అని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.

# వాస్తవాలు తెలుసుకునే ప్రేయత్నంలో సిట్

(మొదటి పేజీ తరువాయి)

సిట్ నోటీసులపై ఆయన స్పందించారు. కేసీఆర్‌కు నోటీసులు ఇవ్వడంలో ఎలాంటి రాజకీయ దురుద్దేశం లేదని స్పష్టం చేశారు. ఆనాడు ముఖ్యమంత్రి, మంత్రుల ప్రమేయం లేకుండా ఫోన్ ట్యాపింగ్ జరగదని ఆయన చెప్పారు. ప్రభుత్వ పెద్దల ఆదేశాలు లేకుండా అధికారులు ఇలాంటి చర్యలకు పాల్పడరని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ఎవరు భాగస్వాములో తేలాల్సి ఉందని పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో పారదర్శక విచారణ జరగాలని కోరారు మహేశ్ కుమార్. 500కు పైగా ఫోన్ నంబర్లను ట్యాపింగ్ చేశారనే సమాచారం ఉందని చెప్పుకొచ్చారు.

# (ఎం ఆర్ వై) ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెహ్రూ నగర్ ఉర్దూ పాఠశాలకు వాటర్ ఫిల్టర్ మరమ్మతుకు ఆర్థిక సహాయం : మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి,జనవరి 29(మన సమగ్ర ప్రజావాణి):**-(ఎం ఆర్ వై)ఫౌండేషన్ తరఫున,ఫౌండేషన్ ఫౌండర్ మరియు ఛైర్మన్ మారబోయిన రవి యాదవ్ నెహ్రూ నగర్ ఉర్దూ పాఠశాలకు త్రాగునీటి వాటర్ ఫిల్టర్ మరమ్మతుకు ఆర్థిక సహాయం.ఈ సందర్భంగా పాఠశాల హెడ్‌మిస్ట్రెస్ మాట్లాడుతూ,పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు శుద్ధమైన త్రాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమయంలో,(ఎం ఆర్ వై) ఫౌండేషన్ ముందుకొచ్చి వాటర్ ఫిల్టర్ అందించడం ఎంతో ఉపశమనమని పేర్కొన్నారు.విద్యార్థుల ఆరోగ్యం,భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయానికి గాను (ఎం ఆర్ వై) ఫౌండేషన్ ఛైర్మన్ మారబోయిన రవి యాదవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ,పిల్లల భవిష్యత్తే దేశ భవిష్యత్తు.విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీరు,మౌలిక వసతులు కల్పించడం మనందరి సామాజిక బాధ్యత.పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధికి,విద్యార్థుల ఆరోగ్యం విద్యకు అవసరమైన సహాయాన్ని (ఎం ఆర్ వై)ఫౌండేషన్ ఎల్లప్పుడూ అందిస్తుంది అని తెలిపారు.విద్యా సంస్థలకు మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థుల ఆరోగ్యం,భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ,సమాజ సేవలో (ఎం ఆర్ వై)ఫౌండేషన్ తన బాధ్యతను నిర్వర్తిస్తుందని ఈ కార్యక్రమం మరోసారి స్పష్టం చేసింది.ఈ కార్యక్రమంలో కె.ఎన్. రాములు,రా గౌడ్,సురేష్,శ్రీకాంత్ యాదవ్, వెంకటాచారి, రాజు చారి,రఫీఖ్, దివ్య తదితర స్థానికులు పాల్గొన్నారు.

# అధికార పార్టీని గెలిపించండి అభివృద్ధికి పాటుపడండి



**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా** :9 వ వార్డ్ మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్పార్టీ అభ్యర్థిగా విభూది మహేశ్వరి ఎమ్మెల్యే తుడి మేగారెడ్డి ఆదేశానుసారం మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ కూతురు విభూది మహేశ్వరి బలపరిచిన 9వ వార్డు మర్రి కుంట కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చీర్ల ఆంజనేయులు మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట ఎనుముల రేవంత్ రెడ్డికి వనపర్తి ఎమ్మెల్యే తుడిమెగా రెడ్డికి స్పోర్ట్స్ ఛైర్మెన్ శివసేన రెడ్డికి ప్లానింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ చిన్నారెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు 9వ వార్డు ప్రజలు ఆలోచించి చదువుకున్న విద్యార్థిని యువ మహిళ అయినా విభూది మమతను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ 9వ వార్డు అభివృద్ధి చేయడానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ విభూది నారాయణ భార్య చిట్టమ్మ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# సంచలన వార్తలకు మారుపేరుగా నిలుస్తున్నా పత్రిక మన ప్రజావాణి

- మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్
- మన ప్రజావాణి దినపత్రిక 2026 క్యాలెండర్ ను ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్,వివిధ కాలనీ వాసులు



**మేడిపల్లి జనవరి 29:** సంచలన వార్తలకు మారుపేరుగా నిలుస్తూ తనకంటూ ఘనా పాటి చరిత్రను మూటగట్టుకున్న మన ప్రజావాణి దినపత్రికకు ప్రత్యేక స్థానం ఉందని బోడుప్పల్ మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ అన్నారు.గురువారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మాజీ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ యాదవ్ తన కార్యాలయంలో మన ప్రజావాణి దినపత్రిక క్యాలెండర్ ను అంబేద్కర్ నగర్ కాలనీ అధ్యక్షుడు ఉరటి మహేష్,మన ప్రజావాణి దినపత్రిక ప్రతినిధి మరాటి మత్స్యగిరి లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాసాల వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య పత్రిక అనుసంధానకర్తగా వ్యవహరించాలని,దమ్మున్న వార్తలతో, నిజాలను నీకు తెలుస్తూ,సత్యశోధన చేస్తూ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతున్న పత్రిక మన ప్రజావాణి అని కొనియాడారు .ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్న పత్రిక మన ప్రజావాణి అని అన్నారు.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పడతం లోకేష్,యం డి అఫ్జల్,ఆంజనేయులు, అంబేద్కర్ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి ఎస్ కె రహీం,కొవిడె వెంకటేష్,లక్ష్మణ్,మహేందర్,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు దేహ దారుఢ్యం.. మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయి.

- సీఎం కప్ మండల నోడల్ అధికారి మధురవాణి ఏంఈఓ







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జనవరి 29):** క్రీడలు దేహ దారుఢ్యం, మానసిక ఉల్లాసాన్ని పెంచుతాయని మండల విద్యాశాఖ అధికారి బూరుగు మధురవాణి అన్నారు. గురువారం రోజు సిఎం కప్పు - 2025 మండల స్థాయి క్రీడా పోటీలు స్థానిక ప్రగతి మైదానంలో ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతి, యువకులు మంచి దేహ దారుఢ్యం కలిగి ఉండాలని, దేశ భవిషత్ యువతపై ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం యువత త్వరగా నైతికమైన వ్యసనాలవైపు మొగ్గు చూపుతూ మద్యపానం, ధూమపానం, నార్కోటిక్స్ లాంటి మత్తు పదార్థాలతో భవిష్యతును కోల్పోతున్నారని అన్నారు. దేశాన్ని అభివృద్ధి వైపు నడిపించే శక్తి యువత పైన ఉందని, అందుకు క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం, వికాసం పొందాలని సూచించారు. రెండు రోజులు జరిగే ఈ క్రీడా కార్యక్రమంలో కొత్తగూడెం మండలంలోని సీనియర్స్, జూనియర్స్ కబ్బడి, ఖోఖో, వాలీబాల్, మరి ఇతర పోటీలలో పాల్గొంటారని తెలిపారు. క్రీడలలో గెలుపు ఓటములను సహజం కాబట్టి స్పోర్టివ్ గా తీసుకోని క్రీడాపోటీలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ స్థాయిలో విజయం సాధించిన క్రీడాకారులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఓటరు... కోటర్ విధానము మారాలి

- ఓటరు... కోటర్ విధానము మారాలి
- ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజం సాంబశివరావు



**గోదావరిఖని // ప్రజావాణి** :రాష్ట్రము లో మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నగారా మ్రోగింది అభ్యర్థులుఇంటింటి ప్రచారానికి వస్తారు ఓటర్లను వివిధ రకాల ప్రలోభాలకు గురి చేస్తారని ఓటరు ప్రలోబాలకు లొంగకుండా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఓటు హక్కును దుర్వినియోగం చేయకుండా వార్డు డివిజన్ సమస్యలపై అవగాహన ఉన్నవారినే ఎన్నుకోవాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఆర్గనై?జింగ్ సెక్రటరీ ఇంజం సాంబశివరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.కోటర్లు మద్య మాంసాలు డబ్బు పంచేవారిని నమ్మొద్దని గెలిచిన తరువాత వారు వడ్డీతో వసూలు చేస్తారని దాని ద్వారా వార్డులు డివిజన్ లు అభివృద్ధికి నోచుకోవని అన్నారు.మద్య మాంసం కు కు ఆశపడి ఓటు వేసే వారు వారికీ తెలియకుండా వారి భవిష్యత్ ను వారే కుదువ పెట్టుకొని బానిసత్వం లోకి వెళుతున్నారని గ్రహించాలని ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఇంజం సాంబశివరావు అన్నారు వార్డు డివిజన్ ల సమస్యలపై అవగాహన కలిగి సేవా గుణం కలిగిన వారిని మాత్రమే ఎన్నుకోవాలని చుట్టమనో పక్కమనో స్నేహితులనో చూడకుండా నిబద్ధత కలిగిన మంచి నాయకున్ని ఎన్నుకోవాలని అన్నారు. ఐదు సంవత్సరాల వార్డు డివిజన్ ల అభివృద్ధి ని వారిచ్చే మందు మాంసం డబ్బులకు కుదువ పెట్టి మీ గౌరవాన్ని మీ కుటుంబ ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టొద్దని వారిచ్చే కోటర్ మాంసం ఒక్కరోజు తో తీరిపోతుందని ప్రతి ఓటరు గమనించాలని అన్నారు.పోటీ చేసే నాయకులు కూడా ఓటర్లని డబ్బుతో కొనాలని చూడకుండా నిజాయితీగా గెలుపు కొరకు ప్రయత్నించాలని ఆ ప్రయత్నం చేయనివారు పశువుతో సమానమని అన్నారు.నాయకులకు చిత్తశుద్ధి ఉంటే మద్య మాంసాలు డబ్బులు పంచకుండా గెలవాలని అట్టి గెలుపు నాయకుల గౌరవాన్ని పెంచుతాయి అని అట్టి నాయకుడు ఓడినా గెలిచినట్లేనని అన్నారు.

# వైరా ఏసిపి సారంగపాణి ని మర్యాదపూర్వకంగా కలిసిన మధిర ప్రెస్ క్లబ్



**మధిర మన సమగ్ర ప్రజావాణి జనవరి 29** :వైరా ఏసిపి గా బాధ్యతలు చేపట్టి మొదటిసారిగా మధిర టౌన్ పోలీస్ స్టేషన్ కు విచ్చేసిన డైనమిక్ ఆఫీసర్ ఏసిపి సారంగపాణి ని మధిర సీనియర్ జర్నలిస్ట్ వార్త స్టాఫ్ రిపోర్టర్ శ్రీ రామోజు యోగేష్,మధిర ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జీవీ సెక్రెటరీ అరుణ్, ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ ఉప కోశాధికారి శ్రీధర్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వైరా ఏసిపి సారంగపాణి ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా లాన్ అండ్ ఆర్డర్ కు సంబంధించిన పలు అంశాలపై జర్నలిస్టులతో ఏసిపి సారంగపాణి చర్చించారు.

# విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ బకాయిల విడుదల, చేయాలి..

- సంక్షేమ హాస్టల్ లో మౌలిక వసతులు కల్పించాలి..
- సమస్యల పరిష్కారానికై విద్యాశాఖ మంత్రి స్పందించే వరకు ఉద్యమాలు సాగుతాయి





**పలాస ప్రజావాణి ప్రతినిధి** :విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలి.. ఇందు కోసం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా, మండల కేంద్రంలో నిరసన ర్యాలీలు ధర్మాలు చేపట్టాలని పిలుపు ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘము(పి డి యస్ యు విజృంభణ) పిలుపు.విద్యాలయాల్లో ఏళ్ల తరబడి నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పి డి యస్ యు విజృంభణ ఆధ్వర్యంలో గురువారం నాడు పిఠాపురం ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ సమీపంలో డిమాండ్లతో కూడిన కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి యస్ యు విజృంభణ రాష్ట్ర కార్యదర్శి కే. సతీష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత సుమారు 6800 కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లిస్తామని మాయమాటలు చెప్పి అధికారం చేపట్టారు.ఇప్పటికి అది పూర్తికాలేదని ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు.దీని ద్వారా యాజమాన్య వొత్తులకు విద్యార్థిని విద్యార్థులకు గురవుతున్నారు .ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితులు ఎదురవుతున్నాయి. విద్యార్థులు తల్లిదండ్రులకు కన్నీళ్లను మిగులుస్తున్నారని ఆయన తెలిపారు. విద్యా సంవత్సరం ముగుస్తున్న కానీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో అందక ఇబ్బందులు ఎదుర్కొన్నారు.సంక్షేమ హాస్టల్లో, పాఠశాల లో, కళాశాలలో పూర్తిస్థాయిలో నీరు,విద్యుత్, సానిటేషన్, బాత్రూం సౌకర్యలేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికే పాఠశాల విద్య నుంచి మొదలు స్నాతక విద్య వరకు అంచలంచెలుగా దెబ్బ కొడుతూ వస్తున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లకు పక్క భవనాలు లేవు. ఒకవేళ ఉన్న అవి శిథిలవస్థల్లో ఉన్నాయి. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం 16 వైద్య కళాశాలను పిపిపి విధానాన్ని తీసుకువచ్చి లీజ్ కి ఇవ్వడాని ఆయన తీవ్రంగా ఖండించారు. తక్షణమే ఈ పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.వైద్య కళాశాలలను ప్రభుత్వమే నడిపించాలి.పెరిగిన ధరలకు అను గుణంగా మెస్,కాస్మెటిక్ ఛార్జీలు పెంచాలి.ఫీజులు నియంత్రణ చట్టాని అమలుపరుస్తూ ,అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్కు పక్క భవనాలు నిర్మించాలి.ప్రభుత్వ భూములను కబ్జా చేయకుండా కాపాడాలి.విద్యార్థులకు ఉచిత బస్సు పాసులు సౌకర్యం కల్పించాలి. పై సమస్యలపై విద్యార్థిని విద్యార్థులు ,మేధావులు, ప్రజలు,ప్రజాస్వామిక వాదులు స్పందించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ ఎన్నికలలో..

- భట్టి విక్రమార్క ..మార్కు
- రాజకీయం అభివృద్ధి మంత్రం తో నిధుల వరద



**మధిర : మన సమగ్ర ప్రజా వాణి జనవరి 29** ఒక్కసారిగా చల్లబడిన మధిర రాజకీయం గ్రూపులను, వర్గాలను ఒక్కరోజులో కట్టడి చేసిన నేత అసంతృప్తి వాదులతో కూడా సమావేశాలు అభివృద్ధి కోరుకునే వారి సూచనలు స్వీకరణ అభివృద్ధికి సహకరించడానికి సిద్ధమైన ప్రజలు, రాజకీయ పార్టీలు , నాయకులు.కష్టపడే వారికి పార్టీకి వెన్నంటు ఉన్నవారికి తప్పక అవకాశాలు గెలుపు గుర్రాలకే సీట్లు సర్వేలు పూర్తి యుద్ధభూమిలో దిగిన వారికే ...చైర్మన్ పదవి ముందస్తు ఊహాగానాలకు తావు లేదు సీల్డ్ కవర్ లో ఛైర్మెన్ అధినాయకుని ఆదేశాలు .. ఆయన మాటే వేదంరిజర్వేషన్లు మేమే మార్చాము, కొంతమందికి సీట్లు రావు, రానివ్వము అని మాట్లాడే వారి నోటి కి తాళం అభ్యర్థుల కసరత్తులో నాయకత్వం 22 స్థానాలు గెలిపించే పూర్తి బాధ్యత అభివృద్ధి కమిటీ చైర్మన్ డాక్టర్ కంగారులో.... టిఆర్ఎస్

# బిఆర్ఎస్ నుండి నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులు.



**మధిర మన సమగ్ర ప్రజావాణి జనవరి 29** 6వార్డు -నీలం ఆమల 2 వార్డు -ధీరావత్ మాధవి 2 వార్డు -గుగులోత్ కృష్ణా నాయక్ 17 వార్డు నుండి అంగడాల పార్వతి

# గోవిందపురం ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ గా వెంకటమోహన్





**పలాస ప్రజావాణి ప్రతినిధి** :శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం లోని వజ్రపుకొత్తూరు మండలం పూండి గోవిందపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బి. వెంకటమోహన్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.ఇక్కడ ముందుగా ప్రిన్సిపాల్‌గా పనిచేసిన రమేష్ పట్నాయక్ రిటైర్ కావడంతో నూతంగా బాధ్యతలు ఈయన స్వీకరించా రు.ఈ సందర్భంగా వెంకట మోహన్ మాట్లాడుతూ 2019లో ఇక్కడ కళాశాల ప్రారంభం నుండి రమేష్ కళాశాల అభివృద్ధి చేసారని,మరింత గా అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు.పరిసర ప్రాంతాల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ లు మరియు అధ్యాపకులు హర్షం వక్తం చేస్తూ అభినందనలు తెలియజేసారు. కార్యక్రమంలో ఇచ్చాపురం ప్రిన్సిపాల్ శరత్ బాబు, మందస ప్రిన్సిపాల్ తెజేశ్వరావు, పలాస ప్రిన్సిపాల్ నరసింహ మూర్తి, నందిగం ప్రిన్సిపాల్ కృష్ణ మోహన్, రామ్మోహన్ దొర, కేశ్వరావు, ఝాన్సీ మరియు అన్ని కళాశాల అధ్యాపకులు పా లుగున్నారు.

## గొల్లగూడెం శివాలయాన్ని సందర్శించిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి:





**ప్రజావాణి ప్రతినిధి ఎటపాక మండలం జనవరి 29** :పోలవరం జిల్లా చింతూరు డివిజన్ ఎటపాక మండలం గొల్లగూడెం గ్రామం లో ఐటిడిఏ పిఓ పర్యటన 2027 వ సంవత్సరంలో జరగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా ఎటపాక మండలంలో పుష్కర ఘాట్ల పరిశీలనకై వచ్చిన చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శుభం నోక్వాల్ గారిని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వల్లభనేని చందు త్రిపుర పెంటవీడు పంచాయతీ పరిధిలోని గొల్లగూడెం గ్రామంలో గోదావరి ఒడ్డున ఉన్న ఎంతో ప్రాచీనమైన కాకతీయు రాజులు ప్రతిష్ఠించిన శివాలయాన్ని సందర్శించమని కోరగా వెంటనే స్పందించిన పిఓ గారు అధికారులతో కలిసి ఆలయాన్ని సందర్శించారు. ప్రాజెక్ట్ అధికారి గారికి స్థానిక నాయకులు బాచినేని మల్లేశ్వరరావు ,దుద్దుకూరి సతీష్ , బలుసు సునీల్ ,రావి విజయ్ ,స్థానిక మత్స్యకారులు ఆలయ ప్రాముఖ్యత గురించి మరియు గొల్లగూడెం ప్రధాన రహదారి నిర్మాణం నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేయమని కోరారు .ఇందుకు సానుకూలంగా స్పందించిన పిఓ గారు భక్తులు అధిక సంఖ్యలో వస్తున్న ఈ ఆలయం ను అభివృద్ధి చేస్తాం అని నూతన ఘాట్ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకోవాలి అని అధికారుల ను ఆదేశించారు. బ్రహ్మ సూత్రం కలిగిన శివలింగానికి పిఓ గారు ప్రత్యేక పూజలు చేశారు . ఈ కార్యక్రమంలో ఎటపాక మండల ఎమ్మార్వో గారు మరియు ఎంపీడీవో గారు స్థానిక నాయకులు నలజాల శ్రీనివాస్ పంచాయతీ కార్యదర్శి మరియు తదితరులు ఉన్నారు

## పురపాలక ఎన్నికల మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్

- జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి




**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :కలెక్టరేట్ మొదటి అంతస్తు, ఎఫ్-3లో గల జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా కేంద్రాన్ని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అనుదీప్ దురిశెట్టి గురువారం ప్రారంభించారు. పురపాలక ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో భాగంగా మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం పై మీడియా కేంద్రం ద్వారా నిఘా పెట్టనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సంబంధ సమాచారం మీడియా కు ఎప్పటికప్పుడు అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు. ప్రింట్ మీడియాలో ప్రచార ఖర్చుపై నిఘా, ఎలక్ట్రానిక్ మీడియా లో ప్రచార అనుమతులకు జిల్లా మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీని ఏర్పాటుచేసినట్లు కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా జిల్లా పౌరసంబంధాల అధికారి ఎం.ఏ. గౌస్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మీడియా మానిటరింగ్ కమిటీ సభ్యులు, కార్యాలయ టైపిస్ట్ కె. ప్రవల్లిక, కంప్యూటర్ ఆపరేటర్లు నవీన్, హరీష్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## నేడు శ్రీ ఆంజనేయస్వామి తృతీయ వార్షికోత్సవం



**టేక్మాల్ జనవరి 29 : (మన ప్రజావాణి)** టేక్మాల్ మండలం కుసంగి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి మూడవ వార్షికోత్సవం సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ. స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సర మాఘమాస శుద్ధ ద్వాదశి శుక్రవారం తేది : 30-01-2026 రోజున శ్రీ ఆంజనేయ స్వామివారి (3వ.) తృతీయ వార్షికోత్సవాలు అంగరంగ వైభవంగా మహోత్సవాలు కొనసాగుతాయని గ్రామీణ ప్రాంతంలో నిర్వహించే ఆధ్యాత్మిక భక్తి కార్యక్రమాలు మన హిందూ ధర్మానికి సూచికగా నిలుస్తాయని అన్ని వర్గాల ప్రజలు తమ ఇష్ట దైవాన్ని నిత్యం పూజిస్తే సకల సంతోషాలు కలుగుతాయని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి కృపకు పాత్రులు కాగలరని మనవి.కార్యక్రమ వివరములు ఉదయం 9 గం,లకు గణపతి పూజ, పుణ్యవచన ఉదయం,10 గంటలకు మన్యుసూక్త సహిత రుద్రాభిషేకం ఉదయం 11 గంటలకు రుద్రహోమం, మధ్యాహ్నం 1-30 నిలకు ఆశీర్వచనము, తీర్థప్రసాద వితరణ మధ్యాహ్నం 2 గంటల నుండి అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

## షాబాద్ మండలం లో సీఎం కప్ క్రీడా పోటీలు ప్రారంభం

- ప్రారంభించిన ఎంపిడిఓ అపర్ణ




**షాబాద్// జనవరి 29( ప్రజావాణి):**మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు 2026 పి ఆర్ ఆర్ స్టేడియం షాబాద్ నందు గ్రామాల నుండి ఏర్పాటు చేసిన కబడ్డీ , ఖో ఖో, వాలీబాల్, యోగ,అథ్లెటిక్ టీమ్ ల వారితో మండల స్థాయిలో అట్టహాసంగా ఎంపీడీవో అపర్ణ ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...ఈ పోటీలో అత్యంత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయిలో ఎంపిక చేస్తామని తెలిపారు.కాబట్టి ప్రతి ఒక్కరూ మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయిలోకి వెళ్లాలని ఆకాంక్షించారు.రేపు అనగా 30.1.2026 న విజేతలకు బహుమతులు అందజేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ లక్ష్మణ్ నాయక్,ఇన్చార్జి పి డి బాబయ్య,పి ఈ టీ సత్యనారాయణ,ఇతర పి ఈ టీ లు,విద్యార్థులు యువకులు, పాల్గొన్నారు.

## నవజ్యోతి సేవాసమితి ఆధ్వర్యంలో చీరలు,దుప్పట్లు పంపిణీ..

**పలాస ప్రజావాణి ప్రతినిధి** :భోగాబందలో మహిళలకు చీరలు ,పురుషులకు దుప్పట్లు ,42 మందికి సేవా సమితి అధ్యక్షులు కుమార్ నాయక్ అధ్యక్షతన పంపిణీ జరిగింది..నవజ్యోతి సేవా సమితి ఆధ్వర్యంలో దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు.. పలాస మండలము రంగోయి గ్రామానికి చెందిన మచ్చ జోగారావు దాసుడు చీరలు దుప్పట్లు ఉచితంగా అందించారు.సభకు అధ్యక్షత వహించిన నవజ్యోతి సేవాసమితి అధ్యక్షులు కుమార్ నాయక్ మాట్లాడుతూ పల్లె ప్రజల్లో ఉన్న ఆప్యాయత ,సేవా తత్పరత , స్నేహశీలత,మర్చిపోలేనిదని ,నిరుపేద నిరాశ్రయ వృద్ధులకు ,విభిన్న ప్రతిభావంతులకు ,వస్త్ర పంపిణీ చేయడం నాకు ఆనందంగా ఉందని అన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి ఒబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు లక్కోజు ధర్మారావు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు నవ జ్యోతి సంస్థ చేపట్టడం హర్షదాయకమైన అన్నారు.సోషల్ వర్కర్ మురళీమోహన్ దొర మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో భీష్మ ఏకాదశి రోజున అన్నసంతర్పణ జరపడం ఆనందదాయకం అన్నారు.ఒడియా



కళాకార్ మహా సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నల్ల తిరుపతి, ఆశ్రమ పీఠాధిపతి మాతాజీ లక్ష్మీబాయి,నవ జ్యోతి సేవాసమితి



ప్రధాన కార్యదర్శి భాష్యం రవికుమార్ , కోశాధికారి పక్కల్లా రాజేంద్ర ,సభ్యులు కొండల ప్రకాష్ ,శిల విజయ్ కుమార్ ,శంభో ప్రసాద్ సాహూ , షేక్ రాజా పశువైద్యాధికారి డాక్టర్ వెంకట్రావు ,డోలా తిరుపతి నాయుడు, బిజెపి నాయుకులు రమేష్ బెహరా, సర్పంచ్ ప్రతినిధి రౌతు దుర్యోధన పాల్గొన్నారు..

## వికారాబాద్ జిల్లా మున్సిపల్ ఎన్నికలపై పోలీసుల ప్రత్యేక దృష్టి..

- ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు
- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ.పి.ఎస్

**ప్రజా వాణి,వికారాబాద్ జిల్లా,జనవరి29,:**వికారాబాద్ జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా ప్రజలు అందరూ ఎన్నికల ప్రవర్తనా నియమావళి(మోడల్ కోడ్ అఫ్ కండక్ట్--ఎంసీసీ)ను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐ.పి.ఎస్ సూచించారు.ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేందుకు ప్రతి పౌరుడు చట్టానికి లోబడి వ్యవహరించాలని,ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.డబ్బు,మద్యం,బహుమతుల ద్వారా ఓటర్లను ప్రభావితం చేసే ప్రయత్నాలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు.అక్రమంగా మద్యం విక్రయం మరియు పంపిణీని కి అనుమతి లేదు అని ఎస్పీ స్పష్టం చేశారు.ఎన్నికల సమయంలో అధికారుల లిఖితపూర్వక



అనుమతి లేకుండా ర్యాలీలు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని, మైక్ సెట్లు లేదా శబ్ద కాలుష్యం కలిగించే పరికరాలు వినియోగించరాదని ఎస్పీ స్పష్టం చేశారు. రూ.50,000/- కంటే ఎక్కువ నగదు తరలించాలంటే తప్పనిసరిగా సరైన ఆధారాలు చూపించాలని,సోషల్ మీడియా వేదికగా తప్పుడు వార్తలు,రెచ్చగొట్టే సందేశాలు, ద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రచారం చేస్తే సైబర్ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అధికారులకు ఆదేశించారు.మున్సిపాలిటీ పరిధిలోని అన్ని పోలింగ్ కేంద్రాలు,గతంలో గొడవలు చోటుచేసుకున్న సమస్యాత్మక (సెన్సిటివ్)పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో సందర్శించి,అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు.ఎన్నికల సమయంలో అల్లర్లు సృష్టించే అవకాశం ఉన్నవారు,గతంలో నేర చరిత్ర కలిగిన వ్యక్తులు,రౌడీ షీటర్లను ముందుగానే గుర్తించి,తహసీల్దార్ల ఎదుట బైండోవర్,చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు

## పకడ్బందీ ఏర్పాట్లతో మున్సిపాలిటీల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- జిల్లాలో ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ల ఘటం
- ఎన్నికల విధుల పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** :ఎన్నికల నియమ, నిబంధనల ప్రకారం అప్రమత్తంగా ఉంటూ విధులు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో గురువారం ఖమ్మం రూరల్ మండల ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏదులా పురం మున్సిపాలిటీ వార్డుల నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తనిఖీ చేశారు. అభ్యర్థులు సమర్పించిన నామినేషన్ పత్రాలను పరిశీలించారు. నామినేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని, హెల్ప్ డెస్క్ లో అన్నిరకాల ఫామ్స్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికల నియమ, నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియ సజావుగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు కీలక ఘట్టమని, నామినేషన్ పత్రాలలో ప్రతి అంశాలు సరిగా ఉన్నాయో, లేవో



జాగ్రత్తగా నిబంధనల ప్రకారం చూడాలని తెలిపారు. జిల్లాలోని ఏదులాపురం,వైరా, కల్లూరు, మధిర, సత్తుపల్లి ఐదు మున్సిపాలిటీ లలో నామినేషన్లు దాఖలు ప్రక్రియ సజావుగా నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు విధిగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రపోజర్ గా ఉండాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటీ చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కరపత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే సంబంధిత అధికారులను సంప్రదించాలని తెలిపారు. వార్డు సభ్యుల నామినేషన్ దాఖలును



రోజు వారిగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల యొక్క అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో నమోదు చేసేందుకు అవగాహనకు హెల్ప్ డెస్క్ లో నివృత్తి చేసుకోవచ్చని, ప్రతి చిన్న అంశాన్ని, అనుమానాలకు తావులేకుండా పూర్తి స్థాయిలో తెలుసుకోవాలని వివరించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి లోబడి మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు.కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు రాంప్రసాద్, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఎంపిడీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి శ్రీ తుంబురేశ్వర స్వామి ఉత్సవలు

- మొదటి రోజు బండ్లు బోనాలు

**టేక్మాల్ జనవరి 29: (మన ప్రజావాణి)** మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండలం వేల్పుగొండ గ్రామంలోని కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి శ్రీ తుంబురీశ్వర స్వామి ఉత్సవాలు ఈనెల 30వ తేది నుండి ఫిబ్రవరి1వతేదీ వరకు స్వామివారి ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందన్నీ ఆలయ పూజారి వైద్య రవి కోటి రామశర్మ తెలిపారు. ఈ ఉత్సవాలను శ్రీ మదనానంద స్వామి దివ్య ఆశీస్సులతో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. శ్రీ తుంబురీశ్వర స్వామి దేవాలయము కాకతీయుల కాలం నుంచే నిర్మితమైనదని ఇచ్చటగల శిలాశాసనాలు తెలియజేస్తున్నాయి. క్రీస్తుశకం 11 వ శతాబ్దానికి చెందినవి అని ఆలయ శిలా శాసనాలు తెలుపుతున్నాయి దేవ స్థలము బహి ప్రాంగణము పై సంస్కృతిని కనువిందు




చేస్తున్నట్టుగా చుట్టు శిల్ప స్తంభాలు మరోవైపు లక్ష్మి మరోవైపు మహంకాళి సరస్వతి దేవి అద్దం చూస్తూ అలంకరించుకున్నట్లు మరో వైపు స్త్రీ పిల్లలకు పాలిస్తున్నతల్లి విగ్రహాలు భక్తులను ఆకట్టుకుంటాయి. 30వ తేదీన మాఘ శుద్ధ ద్వాదశి శుక్రవారం ఉదయం రుద్రా అభిషేకం, వ్యూహ వచనము కలశ స్థాపన శకట ఉత్సవం సాయంత్రం బండ్లు బోనాలు నిర్వహిస్తారు 31 తేదీన గురు వారం స్వామివారికి రుద్రాభిషేకము పుష్పార్చన శకట ఉత్సవం పాచీ బండ్లు. రాత్రి. పల్లకి సేవ. రథోత్సవం. నిర్వహిస్తారు.1వ తేదీన మాఘశుద్ధ పౌర్ణమి రోజున పార్వతి పరమేశ్వరులకు కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. మధ్యాహ్నం కుస్తీ పోటీలు నిర్వహిస్తారు.నిత్య అన్నదానం నిత్య భజన సంకీర్తనలు నిర్వహించడం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమాలకు శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి శ్రీ శ్రీ శ్రీ వూ"పా" రాజయోగి వెంకటస్వామి ఆత్మనంద ఆశ్రమం రుస్తుం పేట పీఠాధిపతులు ఈ కార్యక్రమానికి విచ్చేయుచున్నారు. అని ఆలయ పూజారి శ్రీ రవి కోటి వైద్య రామ శర్మ ఆలయ కమిటీ భక్త బృందం గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ పాలక వర్గ సభ్యులు గ్రామ పెద్దలు తెలియజేశారు.

## సిపిఎం పార్టీ నుండి రెండు నామినేషన్లు దాఖలు

**మధిర మన సమగ్ర ప్రజావాణి జనవరి 29** :ఈరోజు మధ్యాహ్నం మున్సిపాలిటీ ఎన్నికలలో , టిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సిపిఎం పార్టీ అభ్యర్థి లు 9వ వార్డు నుండి డాక్టర్ రవి కిషోర్ మిస్సెస్ కస్తూరిబాయ్( విద్యావంతురాలు రిటైర్డ్ టీచర్) అదే విధంగా 18వ వార్డు నుండి పంతంగి నాగయ్య ( సీనియర్ నాయకులు) నామి నేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్యాణ వెంకటేశ్వరరావు డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు. పడకంటి మురళి,మందా సైదులు,పాపినేని రామ నరసయ్య అనుముల భాస్కర రావు, దిరిశాల జగన్మోహన్రావు, టిఆర్ఎస్ సిపిఎం పార్టీ నాయకులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్‌కు హుజురాబాద్‌లో మరో భారీ దెబ్బ

- యూత్ కాంగ్రెస్ నాయకుడు, సీనియర్ నేతలు బీఆర్ఎస్‌లో చేరిక
- కండువాకప్పిపార్టీలోకిఆహ్వానించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట జనవరి 29 (ప్రజావాణి):**హుజురాబాద్ నియోజకవర్గం లోని హుజురాబాద్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ బుర్గల సంపత్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరి కాంగ్రెస్ పార్టీకి రాజకీయంగా మరో పెద్ద షాక్ ఇచ్చారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో వారికి పార్టీ కండువాలు కప్పి అధికారికంగా పార్టీ లోకి ఆహ్వానించారుఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని తీవ్రంగా విమర్శించారు.రైతులకు కనీసం యూరియా కూడా అందించలేని దుస్థితికి కాంగ్రెస్ పాలన నిదర్శ నమని మండిపడ్డారు. ప్రజల సమస్యలను పక్కన పెట్టి అధికార ఆర్భాటాల్లో మునిగిపోయిన ఈ ప్రభుత్వానికి రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే గట్టి గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. హుజురాబాద్ జమ్మికుంట తో పాటు రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తం చేశారుపార్టీ లో చేరిన నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించిన పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని, ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతున్న నాయకుడు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని కొనియాడారు. నియోజకవర్గ అభివృద్ధి ఆయన నాయకత్వంతోనే సాధ్యమని విశ్వసించి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం లో హుజురాబాద్ పట్టణ ఎన్నికల ఇంచార్జ్ పన్యాల భూపతి రెడ్డి గారు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డ్ కౌన్సిలర్ పోటీ చేస్తున్నఅభ్యర్థిగా కొలుగూరి సురేష్



**జమ్మికుంట జనవరి 29 (ప్రజావాణి):**జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని అంబేద్కర్ కాలనీ మొదలుకొని బాలంజనేయ హనుమాన్ గుడి గల్లీ మారుతి నగర్ వరకు విస్తరించి ఉన్న ఎనిమిదో వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా కోలుగూరి సురేష్ పోటి చేస్తున్నారు ఈ సందర్భంగా వార్డులో ప్రజలందరూ పూర్తి మద్దతుగా తనని దీవిస్తూ అన్ని వర్గాల ప్రజల అండ దండలు కూడగట్టుకొని విజయం బాటలో ముందుకెళు న్నారు అదేవిధంగా విద్యార్థి దశ నుండి విద్యార్థి సంఘంలో పని చేస్తూ ఆనాడు విద్యార్థుల సమస్యలపై పోరాటం చేసిన అనుభవంతో నేటి వరకు దళిత బంధు రెండో విడతలో భాగంగా ప్రస్తుత ప్రభుత్వం ఇవ్వకుండా మభ్యపెట్టిన సందర్భంలో దళిత బందు సాధన సమితి ని స్థాపించి నియోజకవర్గ స్థాయిలో అనేక కార్యక్రమాలు చేసి దాదాపు 50 కి పైగా ముందస్తు అరెస్టులు అలాగే అనేక పోలీస్ ఎఫ్ ఐ ఆర్ కెలుసులు అయినట్టు నియోజకవర్గం ప్రజలకు తెలుసు ఇదే స్ఫూర్తితో ఎనిమిదవ వార్డును అభివృద్ధి చేయడంలో ఏమాత్రం వెనక అడుగు వేయకుండా నిరంతరం ప్రజా సమస్యలపైనే తన పూర్తి సమయాన్ని కేటాయించే వ్యక్తి కాబట్టి సంబందా వర్గాల మద్దతుతో గెలుపు బాటలో ఉన్నాడని వార్డు ప్రజలందరూ తెలుపుతున్నారుఈ సందర్భంగా కోలుగూరి సురేష్ మాట్లాడుతూ 8వ వార్డ్ లో ాజ జనరల్ రావడం తో వార్డ్ ప్రజల అందరి మద్దతుతో మీ ముందుకు వస్తున్నా నన్ను అందరు ఆశీర్వధించాలని ఏ సమస్య ఉన్న కుతవేటు దూరంలో ఉండి పరిష్కారం చేస్తానని వార్డ్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి భారీ మెజారిటీతో గెలిపించాలని వార్డ్ ప్రజలను కోరుతున్నాను సదా మీ సేవలో మీ కోలుగూరి సురేష్

# పలాస డివిజన్ బిసి హాస్టల్ వార్డెన్లు ఆర్థిక అవినీతి లో కూరుకు పోయారు..

- పాటించని మెను.. విద్యార్థులు వద్ద మంత్లీ ఆర్థిక వసూళ్లు
- ఏసీబీకు చిక్కిన ఐదుగురు వార్డెన్లు టెక్కలి పెద్ద అధికారి
- ఉన్నత అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో అవినీతి
- కంచిలి లో వెలుగు చూసిన హాస్టళ్ల బండారం







**పలాస ప్రజావాణి ప్రతినిధి :**ప్రభుత్వం వెనుక బడిన తరగతులకు సంబంధించిన విద్యార్థులకు కోసము ఏర్పాటు చేసిన బిసి హాస్టల్ వార్డెన్లు ఆర్థిక అవినీతి లో కూరుకు పోయారు.. గత కొంత కాలం గా బిసి హాస్టల్ వార్డెన్లు పై ఎన్నో అవినీతి ఆరోపణలు వస్తున్నా.. ఉన్నత అధికారులు జోక్యం చేసుకోవడం లేదు.. దీంతో వార్డెన్లు అవినీతికి అడ్డు అదుపు లేకుండా పోయింది.. సర్కార్ ఇచ్చిన మేను పాటించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.. ఏమంటే మాకు బిల్లులు రాలేదని తప్పుడు ప్రచారం చేస్తూ వార్డెన్లు పై ఆదాయము ముందుగానే జేబులో వేసుకుంటారు. మెను పాటించడం లేదు. అక్కడితో ఆగకుండా ప్రతి విద్యార్థి వద్ద నెల మామూళ్ళు వసూళు చేస్తున్నారూ. లక్షల్లో అక్రం వసూళ్లు చేస్తున్నారని పలువురూ ఆరోపణలు ఉన్నాయి...దీంతో ఏసీబీ అధికారులు జోక్యం చేసుకొని ఇచ్చాపురం వద్ద ఉన్న కంచిలి బీసీ సంక్షేమ హాస్టల్ లో వార్డెన్లు అలగే టెక్కలికి చెందిన అధికారి కి ఇచ్చే అక్రమ వసూళు విషయము తెలుసుకొని ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళిక ప్రకారం వారికి పట్టుకున్నారు.హాస్టల్ విద్యార్థులు వద్ద అక్రమంగా అర్థిక వసూళ్లు చేసిన వారిని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు..

# రోడ్డు భద్రతా మాసోత్సవాలు గవర్నమెంట్ డిగ్రీ కళాశాల





**కొమ్మురం బీం ఆసిఫాబాద్ జిల్లా** కాగజ్ నగర్ లొ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల లొ కాగ జ్ నగర్ లో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ తూడూరు దత్తాత్రేయ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లొ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమీషనర్ శ్రీ పి. రవీందర్ గౌడ్ పాలుగోన్నారు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కళాశాల సిబ్బందితో రోడ్డు భద్రతా ప్రమాణాలు పాటిస్తామని ప్రమాణం చేయించారు, వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ రోడ్డు భద్రతా చర్యల గురించి, ట్రాఫిక్ పై అవగాహన ట్రాన్స్ పోర్ట్ చట్టాల గురించి డ్రైవింగ్ రూల్స్ ఇతర ట్రాఫిక్ విషయాల పై చాలా కూలంకషంగా విద్యార్థులు సిబ్బందికి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ మిస్ కె శ్రీదేవి మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రమాదాలు జరిగితే జరిగే నష్టం గురించి చాలా క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ టీ ఓ శంకర్ నాయక్ ఏం వి ఐ లు చంద్ర శేఖర్, విక్రమ్, రాజశేఖర్ కె.రామచంద్ర నాయక్ తమ సందేశం ఇచ్చారు. అలాగే కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డి ఆర్ లక్ష్మీ నరసింహం ట్రాఫిక్ విషయాల పై విద్యార్థులకు అవగాహన కల్పించి దానిపైన ఒక కవిత కూడా చెప్పారు. అలాగే కళాశాల కోఆర్డినేటర్ శ్రీ దుర్గం జనార్ధన్ టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత





**కొమ్మురం బీం ఆసిఫాబాద్ జిల్లా** కాగజ్ నగర్ పట్టణంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ స్వీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కె.హరిత అన్నారు. గురువారం రోజు జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ పత్రాల స్వీకరణ కేంద్రాన్ని సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా తో కలిసి సందర్శించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలిం చారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ మాట్లాడు తూ కాగజ్ నగర్ మున్సిపాలిటీలోని 30 వార్డులకు ఎన్నికలు నిర్వహించేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. 30 వార్డులకు గాను 15 కౌంటర్లలో నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, నామినేషన్ కేంద్రం వద్ద బందోబస్తు చర్యలు తీసుకుంటున్నామని, నామినేషన్ కేంద్రం పరిసర ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని, ఈనెల 28 నుండి 30వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. అనంతరం పట్టణంలోని డి. ఎ. వి. లక్ష్మీ పత్ సింఘానియా పబ్లిక్ స్కూల్లో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రం, స్ట్రాంగ్ రూమ్, ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. స్ట్రాంగ్ రూమ్ లో, కౌంటింగ్ కేంద్రం లో సి సి కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కాగజ్ నగర్ పట్టణంలోని జవహర్ నవోదయ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను పరిశీలించారు. పాఠశాలలో నీట్ ప్రవేశ పరీక్షలు ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. అంతకు ముందు పట్టణంలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును సందర్శించి విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి వాహనాన్ని తనిఖీ నిర్వహించాలని, ఓటర్లను ప్రభావితం చేసే ఎలాంటి అంశాలు రవాణా కాకుండా బందోబస్తు చేపట్టాలని, నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.ఎన్నికల సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై ఫిర్యాదుల కొరకు జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం.8500844365 ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తిరుపతి, మండల తహసిల్దార్ మధుకర్, నవోదయ పాఠశాల ప్రిన్సిపల్ రేపాల కృష్ణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలలో అధికారంలోకి బిఆర్ఎస్ పార్టీ

- బిజెపి నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరికలు
- మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి





**రాజేంద్రనగర్, జనవరి 29 (మన ప్రజావాణి ):** శంషాబాద్ మండల పార్టీ అధ్యక్షుడు మంచర్ల మ్మోహన్ రావు, ముచ్చింతల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు శివశంకర్, ముచ్చింతల్ గ్రామ కాంటెస్ట్ సర్పంచ్ అభ్యర్థి జొన్నాడ రాఘవేందర్ ఆధ్వర్యంలో ముచ్చంతల్ గ్రామంలో బిజెపి పార్టీకి చెందిన సుమారు 50 మంది కార్యకర్తలు రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మరియు రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సబితా రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఊరు వాడవాడలా ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తేవాలని ఆకాంక్షిస్తున్నారు, గతంలో కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై మళ్లీ సారే రావాలి కారే రావాలి అని ముందుకు రావడం జరిగింది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ ఎంపీపీ దిద్యాల శ్రీనివాస్, డిసిసిబి డైరెక్టర్ బుర్కుంట సతీష్ ,యువ నాయకులు వీర చారి, ఎం కృష్ణ , ఎం ఎస్ రెడ్డి,చాకలి వెంకటేష్, కడలశేఖర్, వడ్ల రాజుచారి, అల్లంరవిగౌడ్, రాయుడు, పార్టీలో చేరిన వారు బిర్లా క్రాంతి, భానురి రాజకుమారి, కత్తుల ప్రవీణ్, బి నరసింహ, ప్రవీణ్ గౌడ్, సుధాకర్ చారి, చిన్న, చంద్రశేఖర్, జె శ్రీను, మహేందర్, బి.మనోహర్ ,బి.శేఖర్, పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ నిర్వహించాలి



**పుంగనూరుమన ప్రజావాణి జనవరి 29:**అన్నమయ్య జిల్లా పుంగనూరు నియోజకవర్గ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ప్రతి నెల ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ నిర్వహించాలనిఎస్సీ ఎస్టీ కుల సంఘ నాయకులు ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి వెంటనే నశించాలి అంటూ కమిటీ సభ్యులు నినాదాలు చేశారు, విషయం తెలుసుకున్న తహసిల్దారు కార్యాలయం బయట వచ్చి కొత్త జిల్లా ఏర్పడిన తరుణంలో కొంతమంది అధికారులు అందుబాటులో లేకపోయినందువలన ఈ సమస్య జరిగిందని ఇకమీదట ప్రతినెల మానిటరింగ్ కమిటీ నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు ఎవరైతే హాజరు కాలేదు వారి పైన కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరుగుతుందని ఆయన వివరించారు. మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఆర్ అశోక్ మాట్లాడుతూ ప్రతినెలా జరిగే ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశానికి 27 శాఖలకు సంబంధించిన అధికారులు హాజరు కావలసి ఉండగా ప్రతి శాఖకు సర్కులర్ జారీ చేయడం జరుగుతుంది, రెండు రోజుల ముందుగానే అయినా కూడా అధికారులు పట్టించుకోకుండా వారి వారి పీఏ లను అటెండర్లను పంపడం జరుగుతున్నది. అధికారులకు ఎస్సీ ఎస్టీల పట్ల ఇంత నిర్లక్ష్య వైఖరి పనికిరాదని ఆయన అన్నారు. గతము లో జరిగిన సమావేశాలలో కూడా మేము తెలియజేసే సమస్యలు కలెక్టరేట్ అధికారికి తెలియజేయాల్సి ఉండగా వారు తెలియజేయలేదు ఇలా ఉంటే ఎస్సీ ఎస్టీల వారి సమస్యలను ఏ విధంగా పరిష్కరిం చాలనుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సంఘ అధ్యక్షులు యం. శంకరప్ప, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం కృష్ణప్ప, బిజెపి ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు నరసింహులు, జిల్లా ఎమ్మార్పీఎస్ కార్యదర్శి బి నరసింహులు, ఎస్సీ, ఎస్టీ మంటరింగ్ కమిటీ సభ్యులు ఇటుక నెల్లూరు శ్రీనివాసులు, కురవల్లి వెంకటరామయ్య, వనములదిన్నె వెంకటరమణ, పలు కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

# మహనీయులూ.. మన్నించండయ్యా..!

- రెండేళ్లుగా స్టోర్ రూమ్ లో నే చిత్ర పటాలు
- జాతీయ నేతల చిత్రపటాలకు అవమాన

**మన ప్రజావాణి ప్రతినిధి(చిగురుమామిడి):** మహనీయులారా.. మన్నించండయ్యా.. అనేలా పరిస్థితి మారింది.. గత రెండేళ్లుగా గ్రామపంచాయతీ స్టోర్ రూమ్ లో నే మహనీయుల చిత్ర పటాలు మూలుగుతున్నాయి. చిగురుమామిడి మండలం గునుకులపల్లె నూతన గ్రామపంచాయతీ ప్రారంభం రోజున మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా లక్ష్మీ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో 30 మహనీయుల చిత్ర పటాలను చైర్మెన్, సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథ్ రెడ్డి గ్రామపంచాయతీకి అందజేశారు. అయితే రెండేళ్లుగా ఆ చిత్రపటాలను గ్రామ పంచాయతీ గోడలపై అమర్చకుండా నాటి నుంచి నేటి వరకు స్టోర్ రూమ్లోనే నిర్లక్ష్యంగా ఓ మూలన ఉంచడం గమనార్హం. ఇది మహనీయులను అవమానపరచడమే అవుతుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇటీవల గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగర వేసే సమయంలో కూడా మహనీయుల చిత్రపటాలను బయటకు



తీయక పోవడం కొసమెరుపు.. ఇదిలా ఉండగా.. మహనీయుల చిత్రపటాలను మంత్రిచే అందించిన లక్ష్మీ చారిటబుల్ ట్రస్టు చైర్మెన్ గాదె రఘు నాథ్ రెడ్డి ఆధ్వర్యంలోగతము లో కుర్చీలు, టేబుల్లో కూడిన ఫర్నీచర్ను సైతం పంపిణీ చేయగా, వాటిని మాత్రం ఉపయోగిస్తున్నారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన జాతీయ నాయకుల చిత్రపటాలను విస్మరించడంపై గ్రామ ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు. ఇది యాధృచ్ఛికంగా



జరుగుతుందా.. లేదా పనిగట్టుకొని కావాలనే చేస్తున్నారా.. అనే అనుమానాలను ట్రస్టు ప్రతినిధులు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మహనీయులను గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# మాకు దారి ఇప్పించండీ సార్

- ఎమ్మార్వో, సీఐ లకు ఫిర్యాదు
- మీ పూర్వీకులా బ్రతకండీ
- బీసీలు చెప్పినట్టు ఎస్సీలు వినాలని హుకూం
- నాగర్‌గూడలో రగులుతున్న కుల వివక్ష

**చేవెళ్ల//జనవరి29 (ప్రజావాణి)::** ఎస్సీ, ఎస్టీ చట్టాలు ఎన్ని తెచ్చినా.. కొత్త చట్టాలు ఎన్ని తెచ్చిన దళితులను నేటి సమాజంలో కుల వివక్ష రగులుతూనే ఉంటుంది, అందరం అన్నాదముళం, నీ వంట్లో పారేదే రక్తమే.. నా వంట్లో పారేదీ రక్తమే అన్న మాటలు దళితులను పొంగించడానికే అన్న మాటలు రంగారెడ్డి జిల్లా షాబాద్ మండంలోని నాగర్‌గూడ గ్రామంలో రుజువైంది. పూజలు చేసుకుంటాం అంటామన్న, గుడిలోకి వెళ్లనివ్వకుండా కులంహారంతో గొడవకు దిగుతున్నారు. అసలు కథా ప్రతీ ఏటా బోనాల పండక్కు అందరం కలిసి, అమ్మవారికి బోనాలు



అర్పించుకుందామంటే బీసీలు మాత్రం మీ బోనాలు మా బోనాలు కలవ కూడదని, మీరు వేరు మేము వేరు అని గతంలో మీ పెద్దలు ఎలా బ్రతికే వారని, మాతో ఎంత దూరంగా ఉండే వారు మీరు ఆ తెలివి లేకుండా పోయిందా అని కులం అహంకారం చూపిస్తున్నారు. మీ కల పిచ్చి మీకు.. మా దేవ దేవతల భక్తి మాకు అని ప్రత్యేంగా దారి వేసుకుంటే బీసీలు అడ్డగిస్తున్నారని



నాగర్‌గూడ దళిత యువకులు సబందింత అధికారులకు ఫిర్యాదులు చేస్తున్నారు.మాకు దారి కావాలి బోనాలు చేసుకుని అమ్మవారికి అర్పించుకోవాడానికి వారి దారిలో కాకుండా ప్రత్యేకంగా, అనుకూలంగా నూతనంగా దారి వేసుకోవాడానికి దారి కావాలని షాబాద్ ఎమ్మార్వో, షాబాద్ సీఐలకు ఫిర్యాదు చేసినట్లు ఆ గ్రామ దళిత యువకులు అంటున్నారు.

# క్రీడా పోటీలలో యువతను ప్రోత్సహించాలి

- చీఫ్ మినిస్టర్ కప్ క్రీడా పోటీలు
- రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జనవరి 29 (మన ప్రజావాణి ):** యువతకు క్రీడా పోటీలలో ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు గురువారం శంషాబాద్ మున్సిపల్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా చీఫ్ మినిస్టర్ కప్ - 2025-26 క్రీడల నిర్వహించారు. శంషాబాద్ మండలం ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో క్రీడా ఉత్తేజిత కార్యక్రమాలు ఉత్సాహంగా జరిగాయి.క్రీడా స్ఫూర్తితో ముందుకు తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ మరియు రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న చీఫ్ మినిస్టర్ కప్ - 2025-26 లో భాగంగా శంషాబాద్ మున్సిపల్ ఇన్ఫాంట్ జీసస్ ఇంటర్నేషనల్ స్కూల్ లో క్రీడాపోటీలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు ప్రారంభించారు. 'గ్రామీణ స్థాయి నుండి ప్రపంచ స్థాయి విజేతల వరకు అనే నినాదంతో జరుగుతున్న క్రీడాలలో భాగంగా స్థానిక నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి



రాష్ట్రానికి, దేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల ఎంపీడీవో మున్ని స్కూల్ ప్రిన్సిపాల్ మరియు స్థానిక నాయకులు కే చంద్ర రెడ్డి, దూడల వెంకటేష్ గౌడ్, పారేపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎన్ఎంసి డైరెక్టర్ అనేగోని శ్రీకాంత్ గౌడ్, క్రీడాకారులు, మరియు ప్రజలు





విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో బిఆర్ఎస్ పార్టీ మరింత బలపేతం

- రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్

**రాజేంద్రనగర్, జనవరి 29 (మన ప్రజావాణి):** బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో రోజు రోజుకీ పెరుగుతున్న ఆదరణను తట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ ఆరోపించారు.గురువారం శంషాబాద్ మున్సిపల్ పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బి.ఆర్.ఎస్ పార్టీ ప్రజల్లో మరింత బలపడుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జీర్ణించుకోవడం లేదన్నారు. అందుకే కేసీఆర్ ని, ఆయన కుటుంబ సభ్యులను సిట్ విచారణ పేరుతో రాజకీయంగా వేధించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో రాజకీయ నాయకులకు ఎలాంటి సంబంధం ఉండదని, పార్లమెంట్ సాక్షిగా దేశ మాజీ ప్రధాని దివంగత డా.



మన్మోహన్ సింగ్ స్పష్టంగా చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. అయినప్పటికీ, కాంగ్రెస్ ప్రభుత్వం సిట్‌ను పూర్తిగా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తోందని ఆరోపించారు.ఫోన్ ట్యాపింగ్‌పై ఎటువంటి ఫిర్యాదు లేకుండా, ఆధారాలు లేకుండా నోటీసులు జారీ చేయడం రాజకీయ వేధింపులకే నిదర్శనం అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్పష్టం చేశారు.రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ పార్టీ అన్ని స్థానాలు కైవసం చేసుకుంటుందనే భయంతోనే, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్ కి నోటీసులు ఇవ్వడం దుర్మార్గమైన చర్య అని తీవ్రంగా ఖండించారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అవినీతి, కుంభకోణాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ సిట్ విచారణ అనే డ్రామా ఆడుతున్నారని అన్నారు. ప్రజలు ఈ రాజకీయ నాటకాలను గమనిస్తున్నారని, తగిన సమయంలో సరైన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నియంత్రణకు సమగ్ర కార్యచరణ అమలు చేయాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**మన ప్రజావాణిమదనపల్లి జనవరి 29:** మదనపల్లె పట్టణంలోని ముఖ్యమైన రహదారుల్లో ఎన్క్రోచ్‌మెంట్లను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో తొలగింపు చర్యలు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. మదనపల్లి లో పెరుగుతున్న వాహన రద్దీని నియంత్రించి ప్రజలకు సులభమైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు ట్రాఫిక్ అడ్వైజరీ కమిటీ సమీక్ష సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తో కలిసి పోలీస్ మరియు ఇతర అధికారులతో నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యామ్నాయ మార్గాల ప్రతిపాదన, బస్ స్టాండ్ల మార్పు, ట్రాఫిక్ ఎక్కువగా ఉన్న ప్రదేశాలు,ఇప్పటికే ఉన్న ట్రాఫిక్ పరిస్థితులు, ప్రతిపాదిత ప్రత్యామ్నాయ మార్గాలు (మళ్లింపులు), బస్ రూట్లు, పార్కింగ్ సమస్యలు, ఎన్క్రోచ్‌మెంట్లు, వన్-వే విధానం తదితర అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, అడిషనల్ ఎస్పీ వెంకటాద్రి, మదనపల్లె మున్సిపల్ కమిషనర్ ప్రమీల, ఆర్ అండ్ బి అధికారులు, ఆర్టీసీ డిఎం, ట్రాఫిక్ సిఐ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరించిన

- ఎస్సై ఆవుల తిరుపతి
- కవి,గాయకులు,అమ్మఫౌండేషన్.వ్యవస్థాపకఅధ్యక్షులు





**జమ్మికుంట జనవరి 29 (ప్రజావాణి)** తెలుగు రెండు రాష్ట్రాలలో మరో గ్రంథాలయ ఉద్యమం బస్సు యాత్ర పోస్టర్ ఆవిష్కరిస్తున్న వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నేటి యువతరం లుక్ రీడింగ్ వీడి బుక్ రీడింగ్ బాట పట్టాలని సామాజిక మాధ్యమాలలో తమ భవిష్యత్తును పాడు చేసుకోవద్దని గంజాయి, డ్రగ్స్ లాంటి వివిధ రకాల మత్తు పానీయాలకు అలవాటు పడకుండా పుస్తకాల వైపు దృష్టి మళ్లించి తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుసుకోవాలని కోరినారు వచ్చే నెల ఫిబ్రవరి ఒకటో తారీఖున హైదరాబాదులో ప్రారంభమై అమరావతి లో ముగియనున్న బస్సుయాత్రలో యువతరం,పుస్తకప్రియులు,పాఠకులుపెద్దఎత్తున పాల్గొని ఈ బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరినారు ఈ కార్యక్రమంలో కవి, గాయకులు, అమ్మఫౌండేషన్.వ్యవస్థాపకఅధ్యక్షులు,గ్రంథాలయం ఉద్యమం కమిటి కరీంనగర్ సభ్యులు తోడేటి చందుదరిపెల్లి మురళి,ముద్దసాని శ్రీనివాస్,రాయణవేణి సతీష్ తదితరులు పాల్గొన్నారు

# బి సి ల అభివృద్ధికి మద్దతు ఇవ్వండి

- తీన్మార్ మల్లన్నను కలిసిన జాతీయ బి సి సేన అధ్యక్షుడు బర్క క్రిష్ణ



**షాబాద్, జనవరి 29 (ప్రజవాణి):** బి సి సేన అభివృద్ధికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను జాతీయ బి సి సేన అధ్యక్షుడు బర్క క్రిష్ణ మర్యాద పూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో బి సి ల అభివృద్ధికి, వారికి సామాజిక, ఆర్థిక,రాజకీయ పరంగా సమాన అవకాశాలను కల్పించే విధంగా కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన వెంట చందు,సందీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా పార్టీ అధ్యర్యంలో ఈరోజు మధిర మున్సిపాలిటీలో ఏడు 7 వార్డులకు నామినేషన్ లు వేసిన బీజేపీ కార్యకర్తలు,



1వార్డ్,పగిడిపల్లి విజయమ్మ, 4వార్డ్, కుంచం మల్లేశ్వరి,6వార్డ్, పగడాల యామిని,7వార్డ్, దుగ్గిదేవర మణికంఠ,10వార్డ్, పాపట్ల రమేష్,15వార్డ్, బొడ్డు సరిత,18వార్డ్, చక్రవర్తుల వరదరాజన్ ఈరోజు నామినేషన్ లు వేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు రాష్ట్ర కిసాన్ మోర్చా మాజీ అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి రాష్ట్ర నాయకులు గెల్ల సత్యనారాయణ , మధిర మున్సిపల్ ఎన్నికల రాష్ట్ర కన్వీనర్ కపిలవాయి రవీంద్ర , జిల్లా నాయకులు, మరియు మండల నాయకులు పాల్గొన్నారు.

# పిట్లం లో అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన పుష్కర మహోత్సవ కార్యక్రమంలో జుక్కల్ శాసనసభ్యులు తోట..





**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి29** కామారెడ్డి జిల్లా పిట్ల మండల కేంద్రంలో గల అయ్యప్ప ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు, అభిషేక కార్యక్రమాల్లో పాల్గొన్న జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ముఖ్యఅతిథిగా పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పుష్కర మహోత్సవాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సమాజంలో శాంతి, సామరస్యాలను మరింత బలపరుస్తాయని తెలిపారు.. ఈ కార్యక్రమంలో పిట్లం మండల సీనియర్ నాయకులు రాంరెడ్డి స్వామి, సర్పంచ్ శేఖర్, మోహన్ రెడ్డి, నజీర్, నవీన్, ఆలయ కమిటీ సభ్యులు మరియు నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

# ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి యువకుడి మృతి



**మన ప్రజావాణి చౌడేపల్లి జనవరి 29:** ఆర్థిక ఇబ్బందులతో గడ్డి మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన చౌడేపల్లి మండలంలో చోటు చేసుకుంది. నాగేశ్వరరావు కథనం మేరకు... చౌడేపల్లి పరిధిలోని చిట్టి రెడ్డిపల్లి చెందిన సతీష్ 25 పుంగనూరులో ఉంటూ ఓ ప్రైవేటు పాల కంపెనీలో సాంకేతిక నిపుణుడిగా పనిచేసేవాడు సొంత గ్రామమైన చిట్టీరెడ్డి పల్లిలో గృహాన్ని నిర్మిస్తున్నాడు ఈ క్రమంలో రుణాలు అధికంగా చేయడంతో ఆర్థిక భారం అధికమైంది దీంతో సతీష్ తానా ఇండ్లు సమీపంలోని సచివాలయం వెనుక భాగంలో గడ్డి ముందు సేవించాడు మందు తాగిన తర్వాత అతని స్నేహితునికి తాను ఎక్కడున్నానో తెలిపి గడ్డి మందు తాగానని రక్షించాలని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు, వెంటనే అతని స్నేహితుడు కుటుంబ సభ్యులతో వెళ్లి అపస్మారక స్థితిలో ఉన్న అతన్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, అక్కడ సతీష్ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో బెంగళూరుకు తరలించారు మార్గమధ్యంలో మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఈ మేరకు మృతుని తండ్రి రెడ్డి శేఖర్ ఫిర్యాదు పై కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై వివరించారు.

# మిథున్ రెడ్డి చొరవతో క్యాన్సర్ వ్యాధిగ్రస్తురాలు గాత్రికరెడ్డికి రూ.3 లక్షలు

- మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్



**మన ప్రజావాణిమదనపల్లి జనవరి 29:** అన్నమయ్య జిల్లా మదనపల్లిలో చిన్నారి బోన్ మ్యారో క్యాన్సర్ తో బాధపడుతున్న గాత్రికరెడ్డి వైద్య ఖర్చుల కోసం రాజంపేట పార్లమెంటు సభ్యులు మిథున్ రెడ్డి ప్రధానమంత్రి నేషనల్ రిలీఫ్ ఫండ్ నుంచి రూ.3 లక్షల రూపాయలు మంజూరు చేయించడం జరిగిందని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు. గురువారం అవెన్యూ రోడ్డులోని వైసిపి కార్యాలయంలో సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ చేతులమీదుగా రూ.3 లక్షల శాంక్షన్ లెటర్ చిన్నారి కుటుంబ సభ్యులకు అందజేసినారు. ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్ మాట్లాడుతూ కుల,మతాలు రాజకీయ పార్టీలకు అతీతంగా సహాయం చేయడానికి పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపి మిథున్ రెడ్డి ఎల్లప్పుడూ సిద్ధంగా వుంటారని కొనియాడారు. చిన్నారి గాత్రికరెడ్డి క్యాన్సర్ తో బాధపడుతు వెలూరు సిఎంసి హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. కుటుంబ సభ్యులు వైద్య ఖర్చుల కోసం ఎంపి మిథున్ రెడ్డి ని కోరగా పిఎంఎన్ఆర్ఎఫ్ కింద రూ.3 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని వివరించారు. ఈ మొత్తం డైరెక్ట్ గా ఆసుపత్రికి బదిలీ చేస్తారని, పిఎంవో నుంచి నిధులు మంజూరు అయినట్లు వచ్చిన శాంక్షన్ లెటర్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగిందని వివరించారు. ఈ సందర్భంగా చిన్నారి కుటుంబ సభ్యులు ఎంపి మిథున్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారీ ర్యాలీతో 26వ వార్డుకు నామినేషన్ వేసిన చీర్ల జనార్ధన్ సాగర్





**మన సమగ్ర ప్రజావాణి వనపర్తి జిల్లా :** కాంగ్రెస్ పార్టీ నుండి, 26వ వార్డుకు,నామినేషన్ దాఖలు చేసిన చీర్ల జనార్ధన్ సాగర్ ఈరోజు మధ్యాహ్నం వనపర్తి జిల్లా కేంద్రంలో,26వ వార్డ్ టీచర్స్ కాలనీ పార్కు, నుండి మహిళలు, యువకులు,కాలనీ పెద్దల ఆధ్వర్యంలో,మొదట కాలనీ లో ఉండే నాగులు విగ్రహానికి పూజ చేసి,ర్యాలీగా బయలుదేరి, రామాలయం వద్ద,ప్రత్యేక పూజలు చేసి,అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి,మున్సిపల్ కార్యాలయంలో వనపర్తి మున్సిపాలిటిలో,నామినేషన్ పత్రాలను అందజేయడం జరిగింది ఈ సందర్భంగా చీర్ల జనార్ధన్ సాగర్ మాట్లాడుతూ,గత 23 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త స్థాయి నుండి పనిచేస్తూ,వనపర్తి మండల యూత్ కాంగ్రెస్ సెక్రటరీ గా,శ్రీనివాసపూర్ ఉప సర్పంచ్ గా,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి గా,అంచెలంచలుగా,కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం, నా గ్రామ,వార్డ్ అభివృద్ధి కోసం, నిస్వార్థంగా కృషి చేస్తూ, నేడు పెద్దలు,తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ,వనపర్తి ఎమ్మెల్యే,శ్రీ తూడి మేఘారెడ్డి అన్న , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ కొత్తకాపు శివసేనా రెడ్డి మరియు నాగర్ కర్నూల్ ఎంపీ శ్రీ మల్లు రవి వీళ్ళందరి సహకారంతో, 26వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థిగా,నేడు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది అని తెలిపారు

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించడమే సిపిఎం పార్టీ లక్ష్యం

- దేశభక్తి పేరుతో, దేశాన్ని మొత్తం కార్పొరేట్ పెట్టుబడుదారులకు చౌకగా అమ్మివేస్తున్న, మతోన్మాద బిజెపిని స్థానిక మున్సిపల్ ఎన్నికలలో ఓడించాలి
- సిపి ఎం హుజురాబాద్ మండల కార్యదర్శి కొప్పుల శంకర్



**జమ్మికుంట జనవరి 29 (ప్రజావాణి):** హుజురాబాద్ మునిసిపాలిటీ ఎన్నికలలో బిజెపి పార్టీని ఓడించాలని, కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి ప్రజా, రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, రైతులను నష్టపరిచే విధంగా నాలుగు నల్ల చట్టాలు తీసుకొచ్చిందని, 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తు,నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని, మరోపక్క వీ బీ జీ రాంజీ ఉపాధి హామీ చట్టం 25 రోజుల పని దినాలు పెంచిన పేరుతో, కొట్టచటం తెచ్చి, 100 రోజుల గ్రామీణ మహాత్మా గాంధీ పేరు తొలగిస్తూ, రాష్ట్రాలపై 40 శాతం నిధులు భరించాలనే భారం మోపుతూ, గ్రామీణ ప్రాంతంలో పేదలైన వ్యవసాయ కూలీలకు ఉపాధి లేకుండా చేస్తుందని, ఏ ఒక్క ప్రజానీకం బిజెపి పార్టీ పరిపాలనలో సంతృప్తిగా లేరని, గత 11 ఏళ్లలో స్థానికంగా ఎలాంటి ఉపాధి అవకాశాలు మెరుగుపరచక, హుజురాబాద్ మండల పరిధిలో ఉన్నటువంటి రైస్,పారాబైల్డ్, సీడ్స్, లాంటి స్థానిక వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు కేంద్ర ప్రభుత్వ విధానాలతో మొత్తం కూడా కాయలపడ్డాయని, పేరుకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పిన మోడీ ప్రభుత్వం, కొత్తగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడ కపోగా, స్థానికంగా ఉన్న పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి, మరోపక్క ప్రజల కొనుగోలు శక్తి పడిపోయి, ఆర్థిక అంతరాలు పెరిగిపోయాయని, ఏదైతే కొద్ది మంది బడా,కార్పొరేట్ పెట్టుబడి దారులు మాత్రమే బిజెపి పాలనలో సంతృప్తిగాఉన్నారనితెలిపారుఅసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో బిజెపి పార్టీకి అనుకున్నంత స్థాయిలో ఎమ్మెల్యేలను ఎంపిలను గెలిపించినప్పటికీ, కేంద్రం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు తేవడంలో విఫలమయ్యారని, కులం, మతం, దేవుళ్ల పేరుతో ప్రజల మధ్య వైశ్యామ్యాలు సృష్టించడం తప్ప ప్రజలకు ఒరిగింది ఏం లేదా అని,అందుకే స్థానికంగా, జరిగే ఎన్నికలలో బిజెపి అభ్యర్థులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని హుజరాబాద్ మున్సిపల్ పరిధిలోని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# సీఎం కప్ క్రీడాలను సద్వినియోగం చేసుకోవాలి

- నస్రుల్లాబాద్ ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్.



**నస్రుల్లాబాద్ జనవరి 29 (ప్రజావాణి)** నసురుల్లాబాద్ మండల కేంద్రంలో గురువారం రోజున గిరిజన గురుకుల పాఠశాలలో సీఎం కప్ పోటీలను గ్రామీణ ప్రాంత క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని చందర్ అన్నారు. గిరిజన గురుకుల పాఠశాలలో ఎమ్మార్వో, ఎంపీడీవో ఎంఈఓ ఎస్సై కలిసి సీఎం కప్ క్రీడ పోటీను ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి యువకుల నైపుణ్యాలను వెలికి తీయడం కోసమే క్రీడాలను ప్రారంభించినట్టు తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు యువత క్రీడాలో రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విస్లావత్ మాధవరావు, ఎంపీడీవో రవిశ్వర్ గౌడ్, ఎమ్మార్వో సువర్ణ, ఎంఈఓ చందర్, ఎస్సై రాఘవేంద్రరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట శివారు వాగులో గుర్తు తెలియని ఒకమృతదేహం

- మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్





**జమ్మికుంట జనవరి 29 (ప్రజావాణి):** జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాది పర్ల మహేష్ తండ్రి తాపాలు వయసు 35 సంవత్సరాలు గ్రామం జమ్మికుంట అను అతడు జమ్మికుంట మున్సిపాలిటీలో సానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ ఉండగా తేదీ 29 1 2026 రోజున మధ్యాహ్నం ఎండి సల్మాన్ తండ్రి అహ్మద్ గ్రామం కటికవాడ జమ్మికుంట అను అతడు తనకి ఫోన్ చేసి తాను మేకలను మేపుకుంటూ ఆబాది జమ్మికుంట శివారులో ఉన్న కాకతీయ డిజి స్కూల్ వెనకాల వైపు వెళ్లగా వాగులో ఒక గుర్తుతెలియని మగమనిషి 35 నుండి 40 సంవత్సరాలు వయసు కలిగిన వ్యక్తి వాగులో బోర్లబొక్కల పడి ఉండి చనిపోయి ఉన్నాడని అట్టి శవం ను పరిశీలించగా చనిపోయి దాదాపు 5 నుండి 6 రోజులు అవుతుందని శవం కుళ్ళిన స్థితిలో ఉందని తెలుపగా కేసు నమోదు చేయడమైనది

# సామ సుజాత యాదవ రెడ్డి కౌన్సిలర్ గా నామినేషన్ దాఖలు

- ఫోటో రైట్ అప్... చండూరు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ గా నామినేషన్ వేస్తున్న సామ సుజాత యాదవ రెడ్డి



**నల్లగొండ బ్యూరో జనవరి 29:** నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం చండూరు మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డు నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ మూడో వార్డు అభ్యర్థిగా నా మీద నమ్మకంతో నన్ను ఎంపిక చేసి నందుకు మునుగోడు మాజీ శాసనసభ్యులు కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ డబ్బులు పెట్టి కొనుకుంటున్నారు.



**మధిర మన సమగ్ర ప్రజావాణి జనవరి 29:** మీరు అభివృద్ధి చేస్తే మీకు ఈ పరిస్థితి ఎందుకు? పోటీలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ఇంటికి రాత్రి వేళలో కొందర్ని పంపించి బెదిరింపులకు పాల్పడటం మంచి పద్ధతి కాదు..మీ అదిరింపులకు బెదిరింపులకు భయపడే వారిక్కడ ఎవరూ లేరు..మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తాత మధుసూదన్ రావు...

# గోపన్ పల్లీ 2వ వార్డు బీజేపీ అభ్యర్థిగా విష్ణు నామినేషన్ దాఖలు..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్సి ప్రతినిధి జనవరి 29:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల్లో గోపన్పల్లి 2వ వార్డు నుంచి బీజేపీ అభ్యర్థిగా శెట్పల్లి విష్ణు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆయన మాట్లాడూతూ...గోపన్ పల్లీ వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని ఆయన తెలిపారు. వార్డు సభ్యుల ఆశీర్వాదంతో తనను గెలిపిస్తే వార్డు అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షురాలు అరుణ తార, పార్టీ కార్యకర్తలు, గోపన్ పల్లి 2వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# 3వ వార్డు బి ఆర్ స్ అభ్యర్థిగా నల్చర్ శైలజ బాలు నామినేషన్ దాఖలు..



**మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి జనవరి29:** కామారెడ్డి జిల్లా బిచ్కుంద మున్సిపాలిటీ ఎన్నికల్లో మూడవ వార్డు నుంచి బీ ఆర్ స్ అభ్యర్థిగా నల్చర్ శైలజ (బాలు) గురువారం నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ దాఖలుతో మున్సిపల్ ఎన్ని కల వేడి మరింత పెరిగింది.బి ఆర్ స్ పార్టీ నుంచి పోటీలో ఉన్న అభ్యర్థి మాట్లాడుతూ.. స్థానిక మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే ఆశీస్సులతో వార్డు సభ్యుల ఆశీర్వాదంతో విజయం సాధిస్తానని ధీమా వ్యక్తం చేశారు. వార్డులో మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు ప్రజలు బి ఆర్ స్ నాయకులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా 17వ వార్డ్ జనసేన పార్టీ నామినేషన్



**మధిర మన సమగ్ర ప్రజావాణి జనవరి 29 :** మధిర మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్ అనంత శివరామకృష్ణలి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో మధిర మున్సిపల్ ఎన్నికల కో ఆర్డినేటర్ శ్రీమతి మోదుగు రమ్య, పార్టీ నాయకులు మండడపు రామకృష్ణ, బడుగుల వీరబాబు, మోదుగు ఉద్దండు పాల్గొన్నారు..

# పుంగనూరు రూరల్ సిఐగా సాయి ప్రసాద్



**మన ప్రజావాణి చౌడేపల్లి జనవరి 29:** పుంగనూరు రూరల్( చౌడేపల్లి) సర్కిల్ ఇన్స్పెక్టర్ గా సాయి ప్రసాద్ నియమితులయ్యారు. గురువారం ఈ మేరకు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్లో తన ఛాంబర్ నందు బాధ్యతలు చేపట్టారు, గతంలో ఇక్కడ పనిచేస్తున్న రాంభూపాల్ అనంతపురం వి ఆర్ కు బదిలీ కాగా అదే జిల్లా తాడిపత్రిలో పనిచేస్తున్న సాయి ప్రసాద్ ఇక్కడికి నియమితులయ్యారు. న్యాయం కోసం వచ్చే బాధితులకు ప్రాధాన్యత ఇస్తానని చట్టపరంగా వారికి రక్షణ కల్పిస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు, ఫ్రెండ్లీ పోలీసింగ్ ను ప్రోత్సహిస్తానని అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కు పాదం మోపుతానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు,ఎస్సై నాగేశ్వరరావు సోమల మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీనివాసులు నాయుడులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయి ప్రసాద్ ను సన్మానించారు.

# షాబాద్ మండల ఎంఆర్ఓ ఏం డి అన్వర్ కు శుభాకాంక్షల వెల్లువ

- శాలువాతో సత్కరించిన మాజీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ముక్కు విశ్వశీ మాదిగ
- ధన్యవాదాలు తెలిపిన ఎంఆర్ఓ



**షాబాద్, జనవరి 29( ప్రజావాణి):** షాబాద్ మండల ఎంఆర్ఓకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవ పురస్కారం లభించిన సంగతి తెలిసిందే.ఈ సందర్భంగా మండలంలోని వివిధ రాజకీయ నాయకులు, కుల సంఘాలు నేతలు,ఇతర ప్రజానీకం సైతం అభినందనలు తెలుపుతున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం నరేడ్ల గూడ గ్రామానికి చెందిన ఏం ఆర్ పి ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ముక్కు విశ్వనాథం ఎంఆర్ఓ కు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు జగన్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వేణుగోపాలస్వామి ఆలయంలో భీష్మ ఏకాదశి పూజలు



మన ప్రజావాణిచౌడేపల్లి జనవరి 29:స్థానిక రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం విశేష పూజలు నిర్వహించారు. భీష్మ ఏకాదశిని పురస్కరించుకొని ఆలయంలో ఉదయాన్నే ప్రధానార్చకుడు వశిష్టాచార్యులచే స్వామి అమ్మవార్లకు విశేష అభిషేకము అలంకరణ నిర్వహించారు, ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి ఉదయం నుంచి సాయంత్రం వరకు వేణుగోపాలస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు పవిత్ర తీర్థప్రసాదాలు అందించారు.

# మూడుచింతలపల్లి మున్సిపాలిటీ 24వ డివిజన్ ఇన్చార్జిగా తుప్పత్ ఆనంద్

- డైవర్షన్ పాలిటిక్స్ కు కేరాఫ్ అడ్రస్ రేవంత్ సర్కార్
- ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం
- బోడుప్పల్ ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్



మేడిపల్లి జనవరి 29(మన ప్రజావాణి)తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిహెచ్ఎంసి పరిధిలోని బోడుప్పల్ సర్కిల్ బోడుప్పల్ ఈస్ట్ జోన్ బిజెపి ప్రధాన కార్యదర్శి తుప్పత్ ఆనంద్ కు మూడు చింతలపల్లి మున్సిపాలిటీ 24వ డివిజన్ ఇన్చార్జిగా పార్టీ అధిష్టానం బాధ్యతలు అప్పగించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండేళ్లుగా కాంగ్రెస్ సర్కార్ ప్రజలకు చేసింది ఏమీ లేదని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు నీళ్ల మూటలేనని,ఆరు గ్యారెంటీలతో అధికారం చేపట్టి ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, డైవర్షన్ పాలిటిక్స్ కేరాఫ్ అడ్రస్ గా సిఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని మండిపడ్డారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వాన్ని దేశ ప్రజలందరూ కోరుకుంటున్నారు.మహారాష్ట్ర బీహార్ ఎన్నికల దానికి నిదర్శనం అని,కాబోయే అన్ని ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలోనూ కాషాయం జెండా ఎగురుతుందని, మున్సిపల్ ఎన్నికలలో బిజెపి విజయ దంకా మోగించేందుకు సిద్ధమవుతుందని ఆయన అన్నారు.మున్సిపల్ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులందరికీ తుప్పత్ ఆనంద్ శుభాకాంక్షలు తెలిపారు.

# మైసూరు వర్క్ షాప్‌కు ఇందుర్తి ఉపాధ్యాయుడు ఓదెల కుమార్ ఎంపిక



మన ప్రజావాణి ప్రతినిధి (చిగురుమామిడి): చిగురుమామిడి మండలం ఇందుర్తి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడు భాషబత్తిని ఓదెల కుమార్ మైసూర్ వర్క్ షాప్ కు ఎంపియ్యాడు.ఫిబ్రవరి 2 నుండి 4వ తేదీ వరకు రీజనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మైసూరు లో నేషనల్ కరికులం ఫ్రేమ్ వర్క్ 2023 ఆధ్వర్యంలో టీచింగ్ లర్నింగ్ మెటీరియల్స్ ను ఒకటో తరగతి నుండి ఎనిమిదో తరగతి వరకు వివిధ పాఠ్యాంశాలలో ఉన్నటువంటి భావనలకు అనుగుణంగా మెటీరియల్స్ ను ఎలా తయారు చేయాలో నూతన విద్యా విధానం(ఎన్ ఈ పి)లో ఎలా అమలు చేయాలో, అనే అంశాల పైన వర్క్ షాపు నిర్వహిస్తుంది. ఈ వర్క్ షాప్ కు ఎస్ సి ఆర్ టి హైదరాబాద్ నుండి రాష్ట్రంలోని ఆరుగురు ఉపాధ్యాయులు ఎంపికయ్యారు. కాగా అందులో మన కరీంనగర్ జిల్లా నుండి చిగురుమామిడి మండలం రేకొండ గ్రామానికి చెందిన ఓదెలు కుమార్ ఇందుర్తి పాఠశాల నుండి భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడుగా విధులు నిర్వహిస్తున్నాడు. ఇతను తయారు చేసిన లో కాస్ట్ నో కాస్ట్ తో తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శించడం జరుగుతుంది. ఈ ఎంపిక పట్ల జిల్లా విద్యాధికారి డాక్టర్ అశ్విని తానాజీ వాకిడే, అశోక్ రెడ్డి, భగవంతయ్య, జయపాల్ రెడ్డి, శ్రీనివాసులు, సర్పంచ్ నరేందర్ ,విద్యాధికారి పావని, జిల్లా భౌతిక శాస్త్రం ఫోరం ఓదెల్ కుమార్ ను అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదుల కోసం 9381082501 నంబర్‌ను సంప్రదించాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జనవరి 29): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు--2026ను పారదర్శకంగాగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు జిల్లా కేంద్రంలోని ఐడిఓసి కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన మీడియా సెల్ సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు, ఎంసిఎంసి అంశాలు, ఇతర ఎన్నికల ఫిర్యాదులపై ప్రజలు కంట్రోల్ రూమ్ నంబర్ 9381082501ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటల పాటు సిబ్బంది అందుబాటులో ఉండి, అందిన ప్రతి ఫిర్యాదును రిజిస్టర్‌లో నమోదు చేసి, సంబంధిత అధికారుల ద్వారా తక్షణమే తగిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, నిబంధనల మేరకు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అవసరమైన చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో రౌడీ షీటర్లకు హెచ్చరిక: నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి

నల్లగొండ బ్యూరో జనవరి 29 (ప్రజావాణి):నల్లగొండ పట్టణ పరిధిలోని రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లకు ఈ రోజు నల్లగొండ డి.ఎస్.పి కార్యాలయంలో ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి.ఎస్.పి శివరాం రెడ్డి గారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి: రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని, రౌడీ షీటర్లు ఎటువంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సహకరించాలి.బైండోవర్ (Bind-over) కేసులు: నేర చరిత్ర కలిగిన ప్రతి ఒక్కరిని తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి, వారి నుండి మంచి ప్రవర్తన కలిగి



ఉంటామని బాండ్ (Bond) రాయించుకోవడం జరుగుతుంది. బాండ్ నిబంధనలు ఉల్లంఘిస్తే, బాండ్ మొత్తాన్ని జప్తు చేయడంతో పాటు జైలు శిక్ష విధించబడుతుంది.నిఘా: రౌడీ షీటర్ల కదలికలపై పోలీసు శాఖ ప్రత్యేక నిఘా ఉంచింది. వీరు ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాయకూడదు, ఓటర్లను భయభ్రాంతులకు గురిచేయకూడదు.కఠిన చర్యలు: ఎవరైనా శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే వారిపై పీడీ యాక్ట్ (PD Act) ప్రయోగించడంతో పాటు, అవసరమైతే జిల్లా బహిష్కరణ (Externmeñ) వేటు వేయబడుతుందని డి.ఎస్.పి స్పష్టం చేశారు.కుటుంబాల భవిష్యత్తు: మీ పాత పద్ధతులు మార్చుకొని, సత్ప్రవర్తనతో జీవించాలని, లేదంటే మీ కుటుంబాలు ఇబ్బందుల పాలవుతాయని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ సీఐలు, రాఘవ రావు, రాజ శేఖర్ రెడ్డి ఎస్సైలు సైదులు, సతీష్, గోపాల్ రావు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# డిస్ట్రిక్ట్ డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో 1592 కేజీల నిషేధిత గంజాయి దహనం

- 7 కోట్ల 96 లక్షల రూపాయల విలువ చేసే నిషేధిత గంజాయిన దహనం

భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జనవరి 29): జిల్లాలోని 08 పోలీస్ స్టేషన్లలో నమోదైన 13 కేసుల్లో వివిధ సందర్భాల్లో నిందితుల వద్ద నుండి సీజ్ చేసిన 1592 కేజీల నిషేధిత గంజాయిని బుధవారం, గురువారం రెండు రోజుల పాటు తల్లాడ మండలం గోపాలపేట లోని బయో డిస్పోజల్ ప్లాంట్ పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో దహనం చేయడం జరిగింది. దహనం చేసిన నిషేధిత గంజాయి విలువ సుమారుగా 7 కోట్ల 96 లక్షల రూపాయలు ఉంటుంది. జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనలతో, సభ్యులైన పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో కోర్టు వారి అనుమతి తీసుకుని, ఈ నిషేధిత గంజాయిని గురువారం రోజు ఉదయం నుండి సాయంత్రం వరకు దశల వారీగా విభజించి దహనం చేయడం జరిగింది. ఎన్డిపిఎస్ యాక్ట్ లోని నియమ



నిబంధనల ప్రకారం, జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న గంజాయిని దహనం చేయడం జరిగిందని ఎస్పీ తెలియజేసారు. కొందరు అక్రమార్జనలో భాగంగా గంజాయిని విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ



మత్తులోకి దించుతున్నారని, ఈ విధంగా ఆసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిని అరికట్టడం కోసం, జిల్లా వ్యాప్తంగా రహస్య బృందాల్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మత్తుకు బానిసలై గంజాయి లాంటి మత్తు పదార్థాలను సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి జైలుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్, డీసిఆర్బీ సీఐ శ్రీనివాస్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలందించాలి: జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

మన ప్రజావాణి మదనపల్లి జనవరి 29:ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని, జన గణనకు గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు.గురువారం సాయంత్రం అమరావతి నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్...జనగణన, ఎన్ఎస్ఎంఈ పార్కులు, ద్వారా అందించే సేవలు, అక్షర ఆంధ్ర, దేవాలయాలలో అందించే సేవలు, రెవెన్యూ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు, అగ్నిమాపక శాఖ అందించే ఎన్ఓసీలు, రవాణా శాఖలో అందించే సేవలు తదితర అంశాలపై ప్రజల నుంచి సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి మదనపల్లె కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.... జనగణన పై జిల్లా కలెక్టర్ అన్ని జిల్లాల కలెక్టర్లు సిద్ధంగా ఉండాలని జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బంది జనగణ లో పాల్గొంటారని



తెలిపారు. ప్రజలు తమ వివరాలను జనగణన వెబ్సైట్ లేదా మొబైల్ యాప్ లో నమోదు చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. వాట్సాప్ ద్వారా ప్రభుత్వ అందించే సేవలపై ప్రజల్లో అవగాహన పెంచి వాట్సాప్ ద్వారా సేవలు తీసుకునేలా చర్యలు చేపట్టలన్నారు అక్షర ఆంధ్ర కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. దేవాలయాలలో అందించే సేవలు, రెవెన్యూ సేవలు, ప్రభుత్వ ఆసుపత్రులలో సేవలు, అగ్నిమాపక శాఖ అందించే ఎన్ఓసీలు, తదితర అంశాలలో ప్రజలకు సంతృప్తికర స్థాయిలో సేవలు అందించాలని సూచించారు. యూరియా అందుబాటులో ఎటువంటి ఇబ్బందులు తలెత్త రాదన్నారు. భూముల రీ సర్వే ఫ్రీ పథకం నీటి సరఫరా మరియు వీధి దీపాలు తదితరాంశాలలో ప్రజల నుండి స్వీకరించిన అభిప్రాయాలపై సమీక్షించుకొని, అన్ని జిల్లాల కలెక్టర్లు ప్రజల సంతృప్తికర స్థాయిని పెంచాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ వివిధ శాఖల జిల్లా అధికారులకు ఆయా శాఖల అంశాలకు సంబంధించి తగు సూచనలు జారీ చేశారు. జన గణన పై గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని వాట్సాప్ ద్వారా అందుకునే సేవలను పెంచాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా సేవలందించాలని, తగినంత సిబ్బంది ఉండేలా చూసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ శివ నారాయణ శర్మ, డిఆర్ఓ మధుసూదనరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కామర్స్ అండ్ ఆర్ట్స్ ఫెస్ట్--2026 ఘన విజయం

- TGMRJC బాలాపూర్ బాయ్స్--1లో విద్యార్థి ప్రతిభకు ఘన వేదిక

నల్లగొండ బ్యూరో/గుర్రంగూడ జనవరి 29 (మన ప్రజావాణి):తెలంగాణ గవర్నమెంట్ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజ్, బాలాపూర్ బాయ్స్--1 (TGMRJC) ఆధ్వర్యంలో నిర్వహించిన "కామర్స్ అండ్ ఆర్ట్స్ ఫెస్ట్ -- 2026" కార్యక్రమం అత్యంత ఘనంగా, విజయవంతంగా ముగిసింది. విద్యార్థులలో దాగి ఉన్న అకాడెమిక్ ప్రతిభ, సృజనాత్మకత, విశ్లేషణాత్మక ఆలోచనలను వెలికి తీసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థులకు ఒక విలువైన విద్యానుభవంగా నిలిచింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా డా. చారకొండ వెంకటేష్ గారు, తెలంగాణ విద్యా కమిషన్ సభ్యులు హాజరయ్యారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, మైనారిటీ విద్యార్థుల సమగ్ర అభివృద్ధిలో ఇటువంటి అకాడెమిక్ ఫెస్టివల్స్ కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. విద్యా సంస్థలు కేవలం పరీక్షల ఫలితాలకే పరిమితం కాకుండా, విద్యార్థుల సృజనాత్మకత, ఆలోచనా శక్తి, సామాజిక అవగాహనను పెంపొందించే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి భవిష్యత్ నాయకులను తయారు చేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు.అదేవిధంగా డా. కొండ నాగేశ్వర్ రావు గారు, డైరెక్టర్, సివిల్ సర్వీసెస్ అకాడమీ, ఉస్మానియా విశ్వవిద్యాలయం విశిష్ట అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు చిన్న వయసులోనే ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొని, క్రమశిక్షణతో కూడిన నిరంతర అధ్యయనం ద్వారా జీవిత



లక్ష్యాలను సాధించవచ్చని తెలిపారు. ముఖ్యంగా పోటీ పరీక్షలు, సివిల్ సర్వీసెస్ వంటి రంగాల పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో TGMRJC ప్రధాన కార్యాలయం అకడమిక్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీ బి. శ్రీనివాస్ రావు గారు, అలాగే ప్రధాన కార్యాలయం విషయ నిపుణుల బృందం (SRPs) ప్రత్యేకంగా పాల్గొన్నారు. వారు కార్యక్రమ నిర్వహణ తీరు, విద్యార్థులు ప్రదర్శించిన ప్రతిభను అభినందిస్తూ, ఇలాంటి అకాడెమిక్--కల్చరల్ ఫెస్టివల్స్‌ను భవిష్యత్‌లో మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అలాగే కళాశాల ఉ పాఠశాల ప్రిన్సిపాల్స్ శ్రీ హెమ్మిడి శ్రీనివాసులు గారు, శ్రీ పోలోజు బాలరాజు గారు కార్యక్రమానికి హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు. కళాశాల స్థాయిలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థుల సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని వారు పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్‌లో అధ్యాపకులు ఉప్పు అశోక్, డా. సిద్దునూరి వెంకటేశ్వర్లు, శేఖర్, నాగేశ్వర్ రావు, తన్వీర్ ఆలం, దినేష్, నగేశ్ అధ్యాపకేతర బృందం సురేష్, సలీం, అంజుమ్ బేగం, నర్సింహ తదితరులు చురుకుగా పాల్గొని వివిధ సెషన్లు, ప్రదర్శనలు, పోటీలు, ప్రాజెక్ట్ ప్రెజెంటేషన్లను పర్యవేక్షించారు. వారి మార్గదర్శకత్వంలో విద్యార్థులు తమ ప్రతిభను ఆత్మవిశ్వాసంతో ప్రదర్శించారు. కామర్స్ మరియు ఆర్ట్స్ విభాగాలకు సంబంధించిన విద్యార్థి ప్రాజెక్టులు, మోడల్స్, అకాడెమిక్ ప్రదర్శనలు, చర్చా వేదికలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సమకాలీన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక అంశాలపై విద్యార్థులు ప్రదర్శించిన అవగాహన, విశ్లేషణాత్మక దృష్టికోణం, సృజనాత్మకతకు ముఖ్య అతిథులు మరియు అధ్యాపకులు ప్రశంసలు కురిపించారు. మొత్తంగా కామర్స్ అండ్ ఆర్ట్స్ ఫెస్ట్ -- 2026 విద్యార్థులకు ఒక సమగ్ర విద్యానుభవంగా నిలిచి, TGMRJC బాలాపూర్ బాయ్స్--1 కళాశాల అకాడెమిక్ ప్రతిష్ఠను మరింత పెంచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమం విజయానికి సహకరించిన ముఖ్య అతిథులు, గౌరవ అతిథులు, అధికారులు, ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులందరికీ కళాశాల అధ్యాపక బృందం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది.


Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/26/A0019. Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# సమ్మక్క సారలమ్మ ను దర్శించుకోవడానికి వెళుతుండగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నీ అడ్డుకున్న పోలీసులు

- సామాన్యుడిలా జాతరకు వెళ్తే అడ్డుకున్నారు ఒక ఆడబిడ్డను నడిరోడ్డుపై నిలబెట్టిన పాపం ఊరికే పోదు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి







**జమ్మికుంట జనవరి 29 (ప్రజావాణి):**సమ్మక్కసారలమ్మ జాతర సందర్భంగా కుటుంబ సభ్యులతో కలిసి జాతరకు వెళ్తున్న హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కుటుంబాన్ని పోలీసులు అడ్డుకున్నారు. ఎలాంటి కారణం చెప్పకుండా జాతరకు వెళ్లనివ్వకపోవడంపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారుతనను ఎందుకు అనుమతించడం లేదని పోలీసులను ప్రశ్నించినప్పటికీ, వారుససేమిరావెళ్లనివ్వకపోవడంతో కుటుంబ సభ్యులతోకలిసిఎమ్మెల్యేరోడ్డుపైనేబైఠాయించారుఈసందర్భంగాఆయనమాట్లాడుతూరాష్ట్రంలో ఒక ప్రజాప్రతినిధికే ఇలాంటి పరిస్థితి ఎదురైతే, సామాన్య ప్రజల పరిస్థితి ఏంటీ అని ప్రశ్నించారుపవిత్రమైన జాతరకు వెళ్లే తనను అడ్డుకోవాల్సిన అవసరం ఏముందని నిలదీశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్షపూరిత చర్యేనని, రాష్ట్రంలో రౌడీ పాలన కొనసాగుతోందని ఆయన ధ్వజమెత్తారుహుజురాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను తట్టుకోలేకనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతోందని మండిపడ్డారు. నడిరోడ్డుపై ఒక ఆడబిడ్డను నిలబెట్టిన పాపం ఊరికే పోదని హెచ్చరించారుఎన్ని నిర్బంధాలు విధించినా ప్రజల పక్షాన తన పోరాటం ఆగదనిఈ దమనకాండకు తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వం కు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు.

# మినీ మేడారంలో డప్పుల మోతతో సమ్మక్క గద్ద ప్రతిష్ఠ కార్యక్రమం



**మన ప్రజావాణి ప్రతినిధి పినపాక నియోజకవర్గం జనవరి 29** :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గూడెం సమ్మక్క--సారలమ్మ మినీ మేడారంలో గురువారం సాయంత్రం 7 గంటలకు సమ్మక్క గద్దె ప్రతిష్ట ఘనంగా జరిగింది. రథం గుట్ట వనం నుంచి డప్పు వాయిద్యాలు, సంప్రదాయ పూజలు, పోలీసు లాంచనాల మధ్య ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గద్దెలపై సమ్మక్కను ప్రతిష్టించారు. ఈ కార్యక్రమానికి మణుగూరు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. జాతర వాతా వరణం భక్తిశ్రద్ధలతో ఉత్సాహంగా మారింది.

# హ్యాపీ బర్త్ డే బాస్ అంటూ అభిమానుల ప్రేమలో తడిసిన శ్రీకాంత్ రెడ్డి, జన్మదిన వేడుకలు




**శేరిలింగంపల్లి,జనవరి 29( మన సమగ్ర ప్రజావాణి):-**హ్యాపీ బర్త్ డే బాస్ అంటూ అభిమానులు, మిత్రులు,శ్రేయోభిలాషుల నినాదాల తో శ్రీకాంత్ రెడ్డి,జన్మదిన వేడుకలు ఆత్మీయంగా,ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ కార్యక్రమానికి వివిధ రాజకీయ నాయకులు, ప్రజాప్రతి నిధులు, సన్నిహితులు, అభిమాను లు పెద్ద సంఖ్యలో హాజరై తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ హృదయపూర్వక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.స్నేహంతో మమేకమై, కష్టసుఖాల్లో భాగస్వామి గా నిలిచే మిత్రుడిగా శ్రీకాంత్ రెడ్డి,సంపాదించుకున్న ఆదరణ ఈ వేడుకల్లో స్పష్టంగా కనిపించింది.అభిమానుల ప్రేమ,మిత్రుల ఆత్మీయత,శ్రేయోభిలాషుల ఆశీస్సులు ఆయనకు మరింత బలంగా నిలిచాయి.ఈ సందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ,స్నేహితుల పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధత,సహృదయత భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.కేక్ కట్ చేసి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలుపుతూ కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది.

# శాంతిభద్రతల రక్షణలో అలసట వద్దు, ఆరోగ్యంపై నిర్లక్ష్యం వద్దు: జిల్లా యస్. పి ధీరజ్ కునుబిల్లి



**మన ప్రజావాణిరాయచోటి, జనవరి 29:** అన్నమయ్య జిల్లా పోలీస్ యంత్రాంగం సిబ్బంది సంక్షేమం దిశగా మరో ముందడుగు వేసింది. అహోరాత్రులు ప్రజల రక్షణ కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం శ్రమిస్తున్న పోలీసుల ఆరోగ్యంపై జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు, ఏఆర్ మొబిలైజేషన్ సందర్భంగా ఈరోజు రాయచోటి ఏరియా ఆసుపత్రిలో ఏఆర్ పోలీసులకు సమగ్ర ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందికి భరోసానిస్తూ కీలక సూచనలు చేశారు. "పోలీసు వృత్తి ఎంతో ఒత్తిడితో కూడుకున్నది. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ విధి నిర్వహణలో నిమగ్నమయ్యే సిబ్బందికి శారీరక దృఢత్వం చాలా ముఖ్యం. ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా మెడికల్ చెకప్ చేయించుకోవాలి. మీ ఆరోగ్యం బాగున్నప్పుడే మీరు మీ కుటుంబానికి, సమాజానికి మెరుగైన సేవలు అందించగలరు. చిన్నపాటి అనారోగ్య సమస్యలను ప్రారంభంలోనే గుర్తిస్తేనే పెను ముప్పుల నుండి తప్పించుకోవచ్చు" అని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ వైద్య శిబిరాన్ని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి. లక్ష్మీప్రసాద్ తో కలిసి ఏఆర్ డీఎస్పీ శ్రీ డి. ఏడుకొండల రెడ్డి గారు దగ్గరుండి పర్యవేక్షించారు. ఎస్పీ సంకల్పం మేరకు ప్రతి పోలీస్ అధికారి 'హెల్త్ ప్రొఫైల్'ను ట్రాక్ చేస్తున్నామని, విధి నిర్వహణలో అలసత్వానికి తావులేకుండా సిబ్బందిని మానసికంగా, శారీరకముగా సిద్ధం చేస్తున్నామని డీఎస్పీ తెలిపారు.ఈ శిబిరంలో నిపుణులైన వైద్యులు పోలీసులకు, ఎక్స్-రే, ఈసీజీ, రక్త మరియు మూత్ర పరీక్షలు, సాధారణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పరీక్షలు పూర్తయిన తర్వాత ప్రతి సిబ్బందికి వారి ఆరోగ్య స్థితిగతులపై పూర్తి స్థాయి నివేదికను అందజేసి, తగిన జాగ్రత్తలు సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీ రామరాజు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ వి.జె. రామకృష్ణ, ఆర్ఎస్ఐ జి.రవి, వైద్య సిబ్బంది మరియు రాయచోటి హెడ్ క్వార్టర్స్‌కు చెందిన ఏఆర్ పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విశ్వర్షి వాసిలి వాఙ్మయం : దృక్పథాల ఆవిష్కరణ






**నల్లగొండ బ్యూరో జనవరి 29 (ప్రజావాణి):**తెలుగు సాహిత్య పరిణామ క్రమంలో కొందరు రచయితలు తమ రచనల ద్వారానే కాక, వారు ప్రతిపాదించే జీవన దృక్పథం, తాత్విక ఆలోచనలు, సామాజిక స్పందనల ద్వారా కూడా ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుంటారు. అటువంటి విశిష్ట రచయితల సరసన డా. విశ్వర్షి వాసిలి వసంతకుమార్ గారు నిలుస్తారు. ఆయన కవిత్వం వ్యక్తిగత అనుభూతి పరిమితులను దాటి మానవత, సమాజం, ఆధ్యాత్మిక అన్వేషణ, యోగ తత్వం వంటి విస్తృత భావ ప్రపంచాన్ని స్పృశిస్తూ ముందుకు సాగుతుంది. ఈ నేపథ్యంలోని వాసిలి వాఙ్మయాన్ని సమగ్రంగా, విమర్శాత్మకంగా అధ్యయనం చేయాలనే అవసరం చాలాకాలంగా తెలుగు సాహిత్య వర్గాల్లో వ్యక్తమవుతూనే ఉంది.ఈ అవసరానికి ప్రతిస్పందనగా వెలువడిన ముఖ్యమైన అకాడమిక్ ప్రయత్నమే 'విశ్వర్షి' వాసిలి వాఙ్మయం -- దృక్పథాల ఆవిష్కరణ అనే వ్యాస సంకలనం. మదురై కామరాజు విశ్వవిద్యాలయం, తెలుగు శాఖ ఆధ్వర్యంలో 2025 అక్టోబరు 9,10,11 తేదీలలో నిర్వహింపబడిన అంతర్జాతీయ సాహితీ సదస్సు లో సమర్పించబడిన 138 పరిశోధనా పత్రాలను సమగ్రంగా క్రోడీకరించి, 720 పుటలతో 'మూసీ' ప్రత్యేక సంచికగా ఈ వ్యాస సంకలనం వెలువడటం విశేషం. ఇది కేవలం ఒక రచయితపై వచ్చిన వ్యాసాల సమాహారం మాత్రమే కాదు; వాసిలి వాఙ్మయాన్ని వివిధ విమర్శా కోణాల్లో పునఃపఠనం చేసే మేధో ప్రయత్నం.విశ్వర్షి వాసిలి వాఙ్మయానికి ముఖ్యమైన లక్షణం అందులో వ్యక్తమయ్యే సమగ్ర జీవన దృష్టి. ఆయన కవిత్వంలో వ్యక్తిగత అనుభూతి సామాజిక స్పృహతో కలిసిపోతుంది. ఆధ్యాత్మికత అనేది భౌతిక ప్రపంచానికి విరుద్ధంగా కాకుండా, మానవ జీవన విలువలను లోతుగా అర్థం చేసుకునే ఒక మార్గంగా అవతరిస్తుంది. యోగ తత్వం, మానవ శరీర మనస్సుల సంబంధం, ప్రకృతి పట్ల అనుబంధం ఇవన్నీ ఆయన రచనల్లో సాహిత్యరూపంలో వ్యక్తమవుతాయి. ఈ విస్తృత భావ ప్రపంచాన్ని విమర్శాత్మకంగా అర్థం చేసుకోవడం అంత సులభమైన పని కాదు.అందుకే ఈ వ్యాస సంకలనం ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకుంటుంది. ఇందులోని వ్యాసాలు వాసిలి వాఙ్మయాన్ని ఒకే దృష్టికోణంలో కాకుండా, అనేక దృక్పథాల్లో పరిశీలిస్తాయి. కవిత్వ సౌందర్యం, తాత్విక భావన, సామాజిక బాధ్యత, ఆధ్యాత్మిక అన్వేషణ ఈ అంశాలు పరస్పరం ఎలా మిళితమై ఒక సమగ్ర సాహిత్య రూపాన్ని సృష్టించాయో ఈ వ్యాసాలు స్పష్టంగా విశ్లేషిస్తాయి. అందువల్ల ఈ సంకలనం పాఠకుడికి వాసిలి రచనలను కొత్త కోణంలో చదవాలనే ఆసక్తిని కలిగిస్తుంది.ఈ వ్యాస సంకలనానికి సంపాదకత్వం వహించిన డా. జొన్నలగడ్డ వెంకటరమణ (మదురై కామరాజు విశ్వవిద్యాలయం) పాత్రను ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిన అవసరం ఉంది. అకాడమిక్ క్రమశిక్షణ, విమర్శాత్మక లోతు, విషయ వైవిధ్యం ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ ఆయన ఈ సంకలనాన్ని రూపుదిద్దారు. వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన ఆచార్యులు, అధ్యాపకులు,పరిశోధకులు, ఉపాధ్యాయులు, సాహిత్యాభిమానులు, విమర్శకుల వ్యాసాలను సమన్వయపరిచి, ఒక స్పష్టమైన భావదిశను అందించడంలో సంపాదకుడి మేధస్సు స్పష్టంగా కనిపిస్తుంది.సాహిత్య పరిశోధనలో తరచూ ఎదురయ్యే సమస్య రచయితలను అతిశయంగా ప్రశంసించడం లేదా ఒకే సిద్ధాంతానికి పరిమితం చేయడం. ఈ వ్యాస సంకలనం ఆ లోపాన్ని అధిగమించే ప్రయత్నం చేసింది. ఇక్కడ విమర్శ ప్రశంసతో మాత్రమే ఆగిపోదు; అవసరమైన చోట ప్రశ్నిస్తుంది, విశ్లేషిస్తుంది, పునర్మూల్యాంకనం చేస్తుంది. అందువల్ల ఇది నిజమైన అర్థంలో అకాడమిక్ విమర్శా సంకలనంగా నిలుస్తుంది.ఇంకో ముఖ్యమైన అంశం ఈ సంకలనం సమకాలీన తెలుగు సాహిత్య విమర్శలో దృక్పథ మార్పుకు సంకేతంగా నిలవడం. రచయిత వాఙ్మయాన్ని సామాజిక--సాంస్కృతిక నేపథ్యంతో పాటు ఆధ్యాత్మిక, తాత్విక కోణాల్లో అధ్యయనం చేయడం ఇప్పటికీ తక్కువగా జరుగుతోంది. వాసిలి వాఙ్మయంపై వచ్చిన ఈ వ్యాసాలు ఆ లోటును పూరించడమే కాకుండా, భవిష్యత్ పరిశోధనలకు మార్గదర్శకంగా నిలుస్తాయి.ఈ వ్యాస సంకలనం పుస్తకావిష్కరణ సభ ఫిబ్రవరి 1, 2026 (ఆదివారం ) న నిర్వహించబడటం కూడా ఒక విశేష సాహిత్య సంఘటనగా భావించవచ్చు. ఇది ఒక రచయితకు మాత్రమే కాదు, సమకాలీన తెలుగు సాహిత్య విమర్శకు సంబంధించిన వేడుక. సాహిత్యం, పరిశోధన, విమర్శ ఈ మూడు కలిసి ముందుకు సాగాల్సిన అవసరాన్ని ఈ కార్యక్రమం గుర్తుచేస్తుంది. మొత్తానికి 'విశ్వర్షి' వాసిలి వాఙ్మయం -- దృక్పథాల ఆవిష్కరణ అనే ఈ వ్యాస సంకలనం, తెలుగు సాహిత్య పరిశోధనా రంగంలో ఒక ముఖ్యమైన అడుగు. ఇది వాసిలి వాఙ్మయాన్ని మాత్రమే కాదు, తెలుగు సాహిత్య విమర్శ స్వరూపాన్ని కూడా పునఃపరిశీలించడానికి అవకాశం ఇస్తుంది. సాహిత్యాభిమానులకు, అధ్యాపకులకు, పరిశోధకులకు ఇది ఒక విలువైన అధ్యయన గ్రంథంగా నిలుస్తుందనే నమ్మకం నిస్సందేహంగా వ్యక్తమవుతోంది. డాక్టర్ ఇడికోజు శ్రీనివాసచారి తెలుగు అధ్యాపకులు హైదరాబాద్

# సింగరేణి సీఎస్ఆర్ పనులకు గుర్తింపుగా బీకన్ ఆఫ్ హోప్ అవార్డు

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేసినందుకు గుర్తింపు
- జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అవార్డు బహూకరణ
- ఐదేళ్లలో 15 కోట్ల రూపాయలకు పైగా సిఎస్ఆర్ నిధులతో గ్రామాభివృద్ధి కార్యక్రమాలకు చేయూత







**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జనవరి 29):** సింగరేణి సామాజిక భాధ్యత కార్యక్రమాలకు మరో గుర్తింపు లభించింది. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పట్టణాలు, గిరిజన గ్రామాల్లో చేపట్టిన సీఎస్ఆర్ పనులకు ప్రశంసగా బీకన్ ఆఫ్ హోప్ అనే అవార్డును పొందింది. ఇటీవల భద్రాచలం ట్రైబల్ భవన్ లో జరిగిన సీఎస్ఆర్ సమిట్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఈ అవార్డును సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ వెల్ఫేర్ అండ్ సీఎస్ఆర్ జి.వెంకట కిరణ్ కుమార్ కు, సీఎస్ఆర్ అధికారి గట్టు స్వామికి అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ సేవలను ప్రశంసించారు. సింగరేణి సంస్థ గత ఐదేళ్ల కాలంలో 15 కోట్ల రూపాయల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి పాఠశాలల భవనాలు, రోడ్లు, డ్రైనేజీలు వంటి ప్రజోపయోగమైన అనేక పనులను చేపట్టిందని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అత్యధిక సీఎస్ఆర్ పనులు చేపట్టినందుకు గుర్తింపుగా ఈ అవార్డును సింగరేణి సంస్థకు బహూకరిస్తున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఇదే విధంగా సింగరేణి సంస్థ అన్ని జిల్లాల్లోనూ కోట్లాదిరూపాయలు వెచ్చించి కనీస మౌలిక సదుపాయాల కల్పనకు, విద్యా, వైద్యాభివృద్ధికి సీఎస్ఆర్ నిధులతో సేవలందిస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# "సమ్మక్క- సారక్క మేడారం" జాతరలో సింగరేణి రెస్క్యూ బృందం అంకితభావ సేవలు



**భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (జనవరి 29):** ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా గుర్తింపు పొందిన "సమ్మక్క-సారక్క మేడారం జాతర" అనేది తెలంగాణ గిరిజన సంస్కృతి, ఆధ్యాత్మిక విశ్వాసాలు, త్యాగపోరాటాల ప్రతీకగా నిలిచిన మహా ఉత్సవం. లక్షలాది భక్తులు అడవుల మధ్యకు తరలివచ్చే ఈ జాతరలో భక్తుల భద్రత, సౌకర్యాలు అత్యంత కీలకమైన అంశాలుగా నిలుస్తాయి. ఈ మహా జాతర నిరంతరంగా, సురక్షితంగా సాగడంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రెస్క్యూ బృందం అందిస్తున్న సేవలు అమూల్యమైనవిగా నిలుస్తున్నాయి. గనుల్లో ప్రాణాపాయ పరిస్థితులను ఎదుర్కొనే శిక్షణ పొందిన ఈ రెస్క్యూ సిబ్బంది, మేడారం అడవీ ప్రాంతంలో ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా తక్షణమే స్పందించేలా పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహిస్తున్నారు. అగ్నిప్రమాదాల నివారణ నుంచి ప్రమాదాల సమయంలో తక్షణ సహాయం వరకు, జనసాంద్రత మధ్య భక్తులకు భరోసా కలిగించేలా సింగరేణి రెస్క్యూ బృందం తన సేవా నైపుణ్యాన్ని చాటుతోంది. అలసటను లెక్కచేయకుండా, ప్రచారాన్ని ఆశించకుండా, మానవత్వమే మతంగా భావిస్తూ వారు అందిస్తున్న సేవలు నిజంగా ప్రశంసనీయం. "సమ్మక్క-సారక్కల" ఆశీస్సులతో లక్షలాది మంది భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తూ, ప్రజల ప్రాణ రక్షణనే పరమ లక్ష్యంగా సింగరేణి రెస్క్యూ బృందం నిలుస్తోంది. ఈ మహా జాతరలో వారి సేవలు కేవలం విధి నిర్వహణకే పరిమితం కాకుండా, సమాజానికి ఒక ఆదర్శంగా మారాయి.సేవా దృక్పథంతో, కర్తవ్య నిబద్ధతతో, నిరంతర అప్రమత్తతతో పనిచేస్తున్న సింగరేణి రెస్క్యూ బృందానికి హృదయపూర్వక అభినందనలు. వారి అంకితభావ సేవలు ఎప్పటికీ ప్రజల మన్ననలు పొందుతూనే ఉంటాయి.

# అధికారుల నిర్లక్ష్యానికి నిరసనగా విద్యార్థులతో కలిసి ధర్నా -- ఏ ఐ ఎస్ ఎఫ్, బీసీ సంఘం




**నల్లగొండ బ్యూరో జనవరి 29(ప్రజావాణి)** నల్లగొండ జిల్లా మునుగోడు మండలంపలివెల గ్రామంలోప్రభుత్వ హై స్కూల్‌లో గత మూడు నెలలుగా తెలుగు ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్రంగా విద్యాపరంగా నష్టపోతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (AISF) మండల అధ్యక్షులు గోపగోని ఉదయ్ విమర్శించారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగాAISF , బీసీ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పలివెల చౌరస్తాలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి సంబంధిత అధికారులను నిర్బంధించడం జరిగిందన్నారు.. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నప్పటికీ ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్న ఈ పరిస్థితిని వెంటనే మార్చి, పలివెల హై స్కూల్‌కు అర్హత కలిగిన తెలుగు ఉపాధ్యాయులను తక్షణమే నియమించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అలాగే బీసీ సంఘం నాయకులు ఆనగంటి కృష్ణ పాల్గొని విద్యార్థుల హక్కుల కోసం ఐక్య పోరాటం అవసరమని ధర్నాకు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ ఉపాధ్యక్షులు గోసుకొండ మల్లేష్, చేనేత కార్మిక సంఘం మండల అధ్యక్షులు చెరుకు సైదులు, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఆనగంటి నరసింహ , వరికుప్పల రాజు ,కొండూరు మల్లికార్జున్, దాడి జితేందర్ రెడ్డి, మాధగోని మల్లయ్య గోసుకొండ రవి ,నాతి రమేష్ ,గజ్జల నాగరాజు, శివర్ల నాగరాజు,వరికుప్పల శంకర్, పంతంగి గోపాలు, యాదయ్య, నరసింహ, జెట్టి మల్లయ్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అజిత్ పవార్ విమానం బ్లాక్ బాక్స్ దొరికింది - వేగంగా దర్యాప్తు పూర్తి చేస్తాం : కేంద్రం

**మహారాష్ట్ర:** డిప్యూటీ సీఎం అజిత్ పవార్ విమాన ప్రమాదంపై కేంద్ర పౌర విమానయాన శాఖ కీలక ప్రకటన చేసింది. బుధవారం ఉదయం బారామతిలో కూలిపోయిన లీయర్ జెట్45 మోడల్ విమానంలోని బ్లాక్ బాక్స్‌ను రికవర్ చేశామని వెల్లడించింది. ఈ దుర్ఘటనపై వేగంగా దర్యాప్తును ముందుకు తీసుకెళ్తున్నట్లు తెలిపింది. ఈమేరకు ఎక్స్ వేదికగా పౌర విమానయాన శాఖ గురువారం ఒక ట్వీట్ చేసింది. సమగ్రంగా, పారదర్శకంగా, వేగంగా దర్యాప్తును పూర్తి చేసేందుకు టాప్ ప్రయారిటీని ఇస్తామని స్పష్టం చేసింది. ఢిల్లీలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ)కు చెందిన ముగ్గురు అధికారుల టీమ్, పౌర విమానయాన డైరెక్టరేట్ జనరల్ (డీజీసీఏ) ముంబయి ప్రాంతీయ కార్యాలయానికి చెందిన మరో ముగ్గురు ఆఫీసర్ల టీమ్ జనవరి 28నే సంఘటనా స్థలాన్ని సందర్శించిందని వెల్లడించింది. లీయర్ జెట్45 విమానం బ్లాక్ బాక్స్‌ను ఆ నిపుణుల టీమ్ రికవర్ చేసిందని పేర్కొంది. 2025 ఏఏఐబీ మార్గదర్శకాల్లోని 5, 11 నిబంధనల ప్రకారం దర్యాప్తు చేస్తామని పౌర విమానయాన శాఖ తెలిపింది. విమాన ప్రమాదం వివరాలతో నిర్ణీత గడువులోగా సమగ్ర వివరాలతో దర్యాప్తు నివేదికను విడుదల చేస్తామని చెప్పింది.బ్లాక్ బాక్స్ నుంచి లభించే వివరాలివీ ఏఏఐబీ, డీజీసీఏ విభాగాల దర్యాప్తు అధికారులు విమానం బ్లాక్ బాక్స్‌లోని సమాచారం, వాయిస్ రికార్డింగ్స్ ఆధారంగా దర్యాప్తు జరపనున్నారు. కాక్‌పిట్ వాయిస్ రికార్డర్ (సీవీఆర్), ఫ్లైట్ డాటా రికార్డర్ (ఎఫ్‌డీఆర్) అనే రెండు



వేర్వేరు రికార్డింగ్ పరికరాలను కలిపి బ్లాక్ బాక్స్ అంటారు. ఇవి రెండూ విభిన్న రకాల పనులు చేస్తాయి. సీవీఆర్ అనేది విమానంలోని వారి మాటలను రికార్డు చేస్తుంది. పైలట్లు జరిపే సంభాషణలన్నీ ఇందులో నిక్షిప్తం అవుతాయి. ఇక ఎఫ్‌డీఆర్‌లో విమానం సాంకేతిక సమాచారం నిక్షిప్తం అవుతుంది. భౌతికంగా దాని పనితీరు ఎలా ఉంది? ఎంత వేగంతో ఎగిరింది? ఎంత ఎత్తులో ఎగిరింది? ఏ వైపుగా కదలికలు సాగించింది? ఇంజిన్ ఎలా పనిచేసింది? ఆటోపైలట్ సెట్టింగ్స్ ఎలా ఉన్నాయి? అనే వివరాలన్నీ దీని ద్వారా తెలిసిపోతాయి. ఇక పలు ఆధునిక విమానాల్లో కాక్‌పిట్ వాయిస్ అండ్ డాటా రికార్డర్ (సీవీడీఆర్) ఉంటుంది. ఈ ఒక్క పరికరమే సీవీఆర్, ఎఫ్‌డీఆర్‌ల పనులను ఏకకాలంలో చేయగలదు. విమానంలోని ఒక ఫైర్ ప్రూఫ్, షాక్ ప్రూఫ్ బాక్స్‌లో భద్రంగా సీవీడీఆర్ ఉంటుంది. చాలా రకాల సమాచారం ఉంటుంది కాబట్టే, బ్లాక్ బాక్స్ విశ్లేషణ అజిత్ పవార్ విమాన ప్రమాద ఘటనలో కీలకంగా మారనుంది. ఏడీఆర్ నమోదు చేసిన పోలీసులుత్వరలో మహారాష్ట్రలో జిల్లా పరిషత్ ఎన్నికలు జరగనున్నాయి. ఈనేపథ్యంలో బారామతి పరిధిలో ఎన్నికల ప్రచారం చేసేందుకు బుధవారం ఉదయం ముంబయి నుంచి బారామతికి లీయర్ జెట్45 విమానంలో 66 ఏళ్ల అజిత్ పవార్ బయలుదేరారు. కానీ బారామతి ఎయిర్‌పోర్టులోని రన్‌వేపై ల్యాండింగ్ కావడానికి కొన్ని సెకన్ల ముందు విమానం పేలిపోయింది. దీంతో విమానంలో ఉన్న అజిత్ పవార్, మరో నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. దీనిపై బారామతి తాలూకా పోలీసులు యాక్సిడెంటల్ డెత్ రిపోర్ట్ (ఏడీఆర్)ను నమోదు చేశారు.అధికార లాంఛనాలతో అజిత్ పవార్ అంత్యక్రియలుఅజిత్ పవార్ అంత్యక్రియలు బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో గురువారం ఉదయం అధికార లాంఛనాలతో జరిగాయి. ఈ కార్యక్రమంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవిస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మరణించిన సందర్భంగా ఒకరోజు సెలవు దినాన్ని, మూడు రోజుల సంతాప దినాలను సీఎం దేవేంద్ర ఫడణవిస్ ప్రకటించారు. కాగా, అజిత్ పవార్‌కు భార్య సునేత్రా పవార్, కుమారులు జై పవార్, పార్థ పవార్ ఉన్నారు. వీరంతా రాజకీయాల్లో యాక్టివ్‌గా ఉన్నారు

# అశ్రునయనాల మధ్య అజిత్ పవార్ అంత్యక్రియలు

**మహారాష్ట్ర:** విమాన ప్రమాదంలో దుర్మరణం చెందిన మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ అంత్యక్రియలు అశ్రునయనాల మధ్య జరిగాయి. గురువారం బారామతిలోని విద్యా ప్రతిష్ఠాన్ మైదానంలో ప్రభుత్వ లాంఛనాలతో అజిత్‌కు అంతిమ సంస్కారాలు నిర్వహించారు కుటుంబసభ్యులు కేంద్ర మంత్రులు అమిత్ షా, నితిన్ గడ్కరీ, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్, డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే, ఆంధ్రప్రదేశ్ మంత్రి నారా లోకేశ్, తదితర రాజకీయ ప్రముఖులు అంతక్రియల్లో పాల్గొన్నారు.గురువారం ఉదయం అజిత్ పవార్ పార్థివదేహాన్ని బారామతిలోని అహల్యాదేవి ఆసుపత్రి నుంచి ఆయన స్వగ్రామం కాటేవాడికి తరలించారు. ఆ తర్వాత అంబులెన్స్‌లో జేడీ మాడ్గుల్కర్ ఆడిటోరియానికి అజిత్‌పవార్ భౌతికకాయాన్ని తరలించారు. అక్కడి నుంచి విద్యా ప్రతిష్ఠాన్ మైదానం వరకు అజిత్ పవార్ అంతిమయాత్ర సాగింది. తమ అభిమాన నేత దాదాకు తుది వీడ్కోలు పలికేందుకు వేలాది మంది అంత్యక్రియలు జరిగే ప్రాంతానికి తరలివచ్చారు. మరత్వాడా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలతో విద్యా ప్రతిష్టాన్ పరిసరాలు కిక్కిరిసిపోయాయి.ప్రమాదం ఎలా జరిగిందంటే బుధవారం ఉదయం బారామతి విమానాశ్రయం సమీపంలో జరిగిన ప్రమాదంలో అజిత్ పవార్ దుర్మరణం చెందారు. విమానం రన్‌వేపై దిగేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో కుప్పకూలి మంటల్లో చిక్కుకుంది. బుధవారం ఉదయం వీఎస్ఆర్ వెంచర్స్ ప్రైవేటు లిమిటెడ్‌కు చెందిన లీర్‌జెట్ 45 విమానం అజిత్ పవార్‌ను తీసుకుని ముంబయి నుంచి బయలుదేరింది. అది బారామతికి చేరుకున్నాక ల్యాండింగ్‌కు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్




(ఏటీసీ) నుంచి అనుమతి లభించింది.అయితే దృశ్య స్పష్టత లేని కారణంగా రన్‌వే దగ్గరకు వచ్చిన విమానాన్ని పైలట్ మళ్లీ గాల్లోకి లేపారు. విమానాశ్రయం చుట్టూ కొంతసేపు తిరిగాక మరోసారి దిగేందుకు ఏటీసీ అనుమతించింది. దీనికి పైలట్ నుంచి ఎటువంటి తిరుగు సమాధానం (రీడ్ బ్యాక్) రాలేదు. ఆ వెంటనే రన్‌వే చివరన కూలిన విమానం మంటల్లో చిక్కుకుంది. దీంతో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. జిల్లా పరిషత్ ఎన్నికల ప్రచారం నిమిత్తం బారామతికి వస్తుండగా ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. పవార్‌కు భార్య సునేత్ర పవార్ (రాజ్యసభ సభ్యురాలు), ఇద్దరు కుమారులు పార్థ్, జే ఉన్నారు.శరద్ పవార్‌కు సరైన రాజకీయ వారసుడు అజితే1959, జులై 22న ఆశా, అనంత్‌రావ్ పవార్ దంపతులకు అజిత్ పవార్ జన్మించారు. మరాఠ్వాడా రాజకీయ దిగ్గజం శరద్‌పవార్ ఆయనకు స్వయానా చిన్నాన్న. బాబాయి అడుగుజాడల్లో నడుస్తూ అజిత్ రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1982లో ఒక చక్కెర కర్మాగారం పరిపాలనా బోర్డు సభ్యునిగా ఎన్నికయ్యారు. 1991లో బారామతి నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైనప్పటికీ తదనంతరం ఆ స్థానాన్ని తన బాబాయి కోసం త్యజించారు. నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) వ్యవస్థాపకుడైన శరద్ పవార్‌కు సరైన రాజకీయ వారసుడు అజితే అని భావించేంతగా పార్టీ క్షేత్రస్థాయి కార్యకర్తలతో గట్టి అనుబంధాన్ని ఏర్పరచుకున్నారు.కాలక్రమంలో సొంత బలం కలిగిన నేతగా, వ్యూహకర్తగా ఎదిగారు. నిర్విరామంగా శ్రమించే వ్యక్తిగా గుర్తింపుపొందారు. ఎన్ని వివాదాలు చుట్టుముట్టినా ప్రతి సంక్షోభం నుంచి విజేతగా బయటికి వచ్చారు. రూ.70 వేల కోట్ల నీటిపారుదల కుంభకోణం కానీ, తన కుమారుడు పార్థ్‌తో సంబంధం ఉన్న పుణె భూ వివాదం కానీ అజిత్‌ను ఏమీ చేయలేకపోయాయి. కాంగ్రెస్, శివసేన, బీజేపీ ప్రభుత్వాల్లో ఆయన ఉపముఖ్యమంత్రిగా పనిచేయడం విశేషం.పోటీ చేయనని మళ్లీ చేసి విజయంపవార్ కుటుంబానికి కంచుకోటగా ఉన్న బారామతిలో కొన్నేళ్లుగా అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. గత లోక్‌సభ ఎన్నికల్లో అజిత్ పవార్ తన సతీమణి సునేత్రను అభ్యర్థిగా నిలబెట్టగా, శరద్ పవార్ కుమార్తె సుప్రియా సూలే పోటీకి దిగి విజయం సాధించారు. దీంతో బారామతి ప్రజలపై అలక వహించిన అజిత్, ఇంకోసారి ఇక్కడి నుంచి పోటీ చేయనని ప్రకటించారు. ఆ తర్వాత మనసు 2024 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు.

# యూజీసీ నిబంధనలలో స్పష్టత లేదు స్టే విధించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ, జవనరి 29:**సుప్రీంకోర్టు కొత్త నిబంధనలను నిలిపివేసింది. ప్రాథమికంగా చూస్తే, నిబంధనల భాషలో స్పష్టత లేదని అనిపిస్తోందని భారత అత్యున్నత న్యాయస్థానం పేర్కొంది. దుర్వినియోగాన్ని నిరోధిం చడానికి భాషను మెరుగుపరచడానికి దర్యాప్తు అవసరమని తెలిపింది. యూజీసీ నిబంధనలను తిరిగి రూపొందించాలని సుప్రీంకోర్టు కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. అప్పటి వరకు, పాత 2012 నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపింది. ఈ కేసులో తదుపరి విచారణ మార్చి 19న జరుగుతుంది.యూజీసీ కొత్త నియమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే గురువారం (జనవరి 29), భారత ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం విద్యార్థుల మధ్య వివక్షతను ఆరోపిస్తూ కొత్త ఈక్విటీ నియమాలను సవాలు చేస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని విచారించింది. ఇరు వాదనలు విన్న తర్వాత, యూజీసీ ప్రమోషన్ ఆఫ్ ఈక్విటీ రెగ్యులేషన్స్ 2026పై సుప్రీంకోర్టు స్టే విధించింది. సుప్రీంకోర్టులో చర్చ సందర్భంగా ఏమి జరిగిందో పరిశీలిద్దాం..కొత్త యూజీసీ నిబంధనలను సవా ు చేస్తూ



దాఖలైన పిటిషన్లను విచారణ జరిగింది. పిటిషనర్ల తరపు న్యాయవాది, కొత్త నియమం సమాజంలో వివక్షను సృష్టిస్తుందని వాదించారు. "రాజ్యాంగం అందరికీ రక్షణ కల్పిస్తుంది. పౌరులందరికీ రక్షణ కల్పించాలి. అయితే, కొత్త నిబంధనలు గందరగోళంగా ఉన్నాయి. సమాజంలో వివక్షను సృష్టిస్తున్నాయి. అవి వర్గాలకు మాత్రమే అనుకూలమని సూచిస్తున్నాయి అని పేర్కొన్నారు.వివక్షను నిబంధన 3(వ) ఇప్పటికే నిర్వచిస్తుందని పిటిషనర్ల తరపు న్యాయవాది వాదిం చారు. అలా నిర్వచిస్తున్నప్పుడు 3(ఎ) అవసరం ఏమిటి? ఇది సమాజంలో విభజనలను సృష్టిస్తుంది. "ఇతర సామాజికవర్గాలపై వివక్షకు ఉదాహరణలు ఉన్నాయి, కానీ నేను అలా చేయడం లేదు" అని న్యాయవాది అన్నారు. దీనికి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. "అంత అవసరం లేదు. కొత్త నియమాలు ఆర్టికల్ 14 (సమానత్వ హక్కు)కి అనుగుణంగా ఉన్నాయా లేదా అని మాత్రమే మేము పరిశీలిస్తున్నాము" అని అన్నారు. ప్రాథమికంగా ఈ నియంత్రణ భాష అస్పష్టంగా ఉందని, నిపుణులు దానిని పరిశీలించి, దుర్వినియోగం కాకుండా దానిని సవరించాలని జజీ× జస్టిస్ సూర్యకాంత్‌తో అన్నారు. ఇది కొన్ని వర్గాలపై మాత్రమే వివక్షను కలిగిస్తుందన్నారు. దీంతో జజీ× సూర్యకాంత్, "ఒక దక్షిణ భారత విద్యార్థి ఉత్తర భారతదేశంలోని కళాశాలకు వచ్చి అనుచిత వ్యాఖ్యలు పడాల్సి వచ్చిందనుకుందాం. సెక్షన్ 3(ఇ) దానిని ప్రస్తావిస్తుందా?" అని సీజేఐ ప్రశ్నించారు. దానికి బదులిచ్చారు, "అవును. మేము చెప్పేది అదే, కొన్ని కులాల ప్రత్యేక విభాగాన్ని సృష్టించాల్సిన అవసరం లేదు." అన్నారు.

# ప్రపంచ స్థాయిలో ఉండేలా అమరావతి నిర్మాణం

**న్యూఢిల్లీ, జవనరి 29:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై టీడీపీ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు తీవ్ర విమర్శలు గుప్పించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో అన్ని రంగాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. ఈ మేరకు ఢిల్లీలో ఎంపీ మీడియాతో మాట్లాడుతూ.. జగన్ బెంగళూరులో ఉంటూ.. అప్పుడప్పుడు తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చి రాష్ట్ర సంబంధిత అంశాలను కలుషితం చేస్తున్నారని మండిపడ్డారు. కనీసం 19 నెలల్లో 10 రోజులైనా ఆంధ్రప్రదేశ్‌లో నివాసమున్నారా? అని జగన్‌ను ప్రశ్నించారు ఎంపీ. కనీసం ఈ రాష్ట్రం గురించి వైసీపీ అధినేతకు తెలుసా అని నిలదీశారు. రాష్ట్రంలో జగన్ పాలనను ప్రజలు తిరస్కరించి బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తున్నారని ఎంపీ తెలిపారు.ఆ విషయం సీఎంకు తెలుసు.జగన్ పాలనలో చేసిన అప్పులను తీర్చేందుకు.. చంద్రబాబు అనుభవం, వ్యూహాలతో రాష్ట్రాన్ని గాడినపెట్టారని అప్పలనాయుడు పేర్కొన్నారు. రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి జరగొద్దని, పారిశ్రామికవేత్తలు రావొద్దని జగన్ కోరుకుంటున్నారని వ్యాఖ్యానించారు. పెట్టుబడుల కోసం దావోస్‌కు ఎక్కువసార్లు వెళ్లిన సీఎంలు ఎవరైనా ఉన్నారంటే అది చంద్రబాబు మాత్రమేనని.. పారిశ్రామిక అభివృద్ధి జరిగితే రాష్ట్ర



పురోగతి సాధ్యమవుతుందని ఆయనకు తెలుసన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు చేసిన అభివృద్ధికి నాంది పలుకుతున్న పరిస్థితి ఉందని చెప్పారు.భక్తులకు సమాధానం చెప్పండి..జగన్ ముఠా సభ్యులు మాట్లాడుతున్న తీరుపై ఎంపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. కల్తీ నెయ్యి జరిగిందని ఆరోపణలు చేసి దొరికిపోయిన సందర్భాలు చూశామని, ఏదీ జరగలేదని వారు మీడియా, సోషల్ మీడియాల ద్వారా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కల్తీ నెయ్యి విషయంలో సిట్ ఆధారాలతో సహా నిరూపించిందన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీశారని.. వారికి వైసీపీ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ఐదేళ్లలో తిరుమలను ఆదాయంగా మార్చి.. రాష్ట్ర ప్రతిష్ఠను దెబ్బతీశారని ఆరోపించారు. జగన్ ఆత్మపరిశీలన చేసుకోవాలని, ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఎంపీ డిమాండ్ చేశారు.టీడీపీది కీలక పాత్ర.దేశం, రాష్ట్ర అభివృద్ధిలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోందని అప్పలనాయుడు తెలిపారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌లు.. నాలుగు పిల్లర్లుగా రాష్ట్రాన్ని దేశంలో ఉన్నతస్థానానికి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారన్నారు. అమరావతిలో బ్రహ్మాండంగా, ప్రపంచ స్థాయిలో ఉండే విధంగా నిర్మాణం జరుగుతోందన్నారు. పోలవరం, భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, రాయలసీమ అభివృద్ధి చూసి ఓర్వలేక జగన్ లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# తెలుగు రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఏటా తగ్గుతూవస్తోంది - ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్




**న్యూఢిల్లీ, జవనరి 29:**2026-27 ఆర్థిక సంవత్సరంలో జీడీపీ వృద్ధి 6.8 నుంచి 7.2 శాతం మధ్య ఉంటుందని కేంద్రం అంచనా వేసింది. ఇది ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన 7.4 శాతం కంటే కాస్త తక్కువ. ప్రపంచ అనిశ్చితుల మధ్య స్థిరమైన వృద్ధి అంచనా, జాగ్రత్తపరమైన అవసరమే, కానీ నిరాశావాదం కాదని సర్వే వెల్లడించింది. బడ్జెట్ సమావేశాల్లో భాగంగా 2025-26 ఆర్థికసర్వేను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ క్రమంలోనే కేంద్ర ఆర్థిక సర్వేలో తెలుగు రాష్ట్రాల అభివృద్ధి ప్రస్తావించారు. తెలుగు రాష్ట్రాల్లో ద్రవ్యోల్బణం ఏటా తగ్గుతూవస్తోందని పేర్కొంది. తెలంగాణలో ద్రవ్యోల్బణం 8.61 నుంచి 0.20 శాతానికి తగ్గగా, ఏపీలో ద్రవ్యోల్బణం 7.57 నుంచి 1.39 శాతానికి దిగివచ్చిందని వెల్లడించింది.సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరు, రానున్న సంవత్సరంలో ఎదురయ్యే సవాళ్లను అంచనా వేస్తూ ఎకనామిక్ అఫైర్స్ విభాగంలోని ఎకనామిక్ డివిజన్ ఈ సర్వేను రూపొందించింది. ఇటీవలి సంవత్సరాల్లో తీసుకున్న విధానపరమైన సంస్కరణల ప్రభావాన్ని వృద్ధి అంచనా పరిగణనలోకి తీసుకున్నట్లు వివరించింది. లోక్‌సభలో ఆర్థికసర్వే ప్రవేశపెట్టిన అనంతరం సభను ఫిబ్రవరి 1వ తేదీకి వాయిదా వేశారు.

# పంజాబ్ సరిహద్దుల్లో భారీ కుట్ర భగ్నం హెరాయిన్, ఆయుధాలు స్వాధీనం

**పంజాబ్ :** పంజాబ్ సరిహద్దు ప్రాంతంలో పోలీసులు గురువారం భారీ ఉగ్రకుట్రను భగ్నం చేశారు. అక్కడి పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్, అక్రమ ఆయుధాలను రవాణా చేస్తున్న ముఠా గుట్టును రట్టు చేశారు అమృత్‌సర్ పోలీసులు. విలేజ్ డిఫెన్స్ కమిటీ అందించిన సమాచారం మేరకు అమృత్‌సర్ రూరల్ పోలీసులు మెరుపుదాడులు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీ మొత్తంలో హెరాయిన్, మందుగుండు సామగ్రి సహా ఓ గన్‌ను స్వాధీనం చేసుకున్నారు.ఈ ఆపరేషన్‌కు



సంబంధించిన వివరాలను పంజాబ్ డీజీపీ గౌరవ్ యాదవ్ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. దాడుల్లో సుమారు 43 కిలోల హెరాయిన్, 4 హ్యాండ్ గ్రెనేడ్లు, ఒక స్టార్ మార్క్ పిస్టల్, 46 బులెట్లు సహా ఓ బైక్‌నూ స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. విలేజ్ డిఫెన్స్ కమిటీ సభ్యుల అప్రమత్తత వల్లే ఈ స్మగ్లింగ్‌ను ఛేదించామని డీజీపీ తెలిపారు.ఈ కేసులో అమృత్‌సర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ కాగా.. పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. అక్కడకు ఆ ఆయుధాలు, హెరాయిన్ ఎలా వచ్చాయి? దాని వెనకున్న పరిస్థితులు ఏమిటనే కోణంలో పూర్తి స్థాయిలో విచారణ చేపట్టినట్టు డీజీపీ వెల్లడించారు.

# మాపై చేసిన ఆరోపణలపై కోర్టును ఆశ్రయిస్తాం

**ఢిల్లీ, జనవరి 29 :** టీటీడీ దేవస్థానానికి సంబంధించి కల్తీ నెయ్యి అంశంపై సుప్రీంకోర్టు నియమించిన సిట్.. నెల్లూరు ఏసీబీ కోర్టులో ఛార్జ్ షీట్ సమర్పించిందని వైసీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఫైనల్ చార్జ్‌షీట్‌లో నెయ్యిలో కల్తీ జరిగిందని, కానీ జంతు కొవ్వు లేదని సిట్ చెప్పిందని ప్రస్తావించారు. వైసీపీ హయాంలో స్వామివారికి సమర్పించే ప్రసాదంలో కూడా నెయ్యికి బదులు యానిమల్ ఫ్యాట్ వాడారని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారని



గుర్తుచేశారు.భక్తులు ఆందోళనకు లోనయ్యారు..ప్రపంచ వ్యాప్తంగా ఉండే శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినే పరిస్థితి వచ్చిందని వైవీ సుబ్బారెడ్డి అన్నారు. దేశంలో ఎంతోమంది భక్తులు ఆందోళనకు లోనయ్యారని చెప్పుకొచ్చారు. స్వామి వారి ప్రసాదంలో జంతువు కొవ్వు కలిపారని వస్తున్న వార్తలపై తాను సుప్రీంకోర్టును ఆశ్రయించానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేసే సిట్ విచారణపై తమకు నమ్మకం లేదని.. సుప్రీం కోర్టులో స్వతంత్ర దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ జరిపించాలని పిటిషన్ వేశానని ప్రస్తావించారు.లడ్డూలో జంతు కొవ్వు కలవలేదని సిట్ చెప్పింది..'విచారణ రిపోర్టు రాకుండానే రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్నవారు మాట్లాడటం సరికాదని సుప్రీంకోర్టు కూడా చెప్పింది. తిరుపతి లడ్డూ విషయం ఎంతోమంది భక్తుల మనోభావాలకు సంబంధించింది. 2024 జూలైలో సప్లై చేసిన నెయ్యిలో కల్తీ జరిగిందా లేదా అనే విషయం నిర్ధారణ చేయాలని సిట్ వేశారు. ఆ నెయ్యిని స్వామివారి ప్రసాదంలో వాడారో లేదో తేల్చాలని సిట్ వేశారు. నెయ్యిలో కల్తీ జరిగింది, కానీ జంతువు కొవ్వు కలవలేదని స్పష్టంగా సిట్ చెప్పింది. వైసీపీ హయాంలో జూలైలో నాలుగు ట్యాంకర్లు వస్తే వాటిలో కూడా జంతువుల కొవ్వు కలవలేదని తేల్చి చెప్పారు. ఆ నాలుగు ట్యాంకర్ల నెయ్యిని సైతం వేరే రూపంలో టీటీడీకి సప్లై చేసి లడ్డూ తయారీలో వాడారు. నాపై, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అవినీతి ఆరోపణలు చేశారు. మాపై చేసిన ఆరోపణలపై కోర్టును ఆశ్రయిస్తాం' అని వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు.

# యూజీసీ కొత్త రూల్స్‌పై సుప్రీం కోర్టు స్టే తిరోగమనం వైపు వెళ్తున్నామా అని ప్రశ్న

**న్యూఢిల్లీ, జవనరి 29:**యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ఇటీవల విడుదల చేసిన కొత్త రూల్స్‌పై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. 'ఈక్విటీ రెగ్యులేషన్స్' పేరుతో యూజీసీ ఈ నెల 13న విడుదల చేసిన కొత్త నిబంధనలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. ఈ సందర్భంగా రూల్స్ అమలుపై స్టే విధిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యా యమూర్తి జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని బెంచ్ కేంద్ర ప్రభుత్వంతో పాటు యూజీసీకి నోటీసు లు జారీ చేసింది.తాజా రూల్స్ స్పష్టంగా లేవని, ఇవి సమాజాన్ని విడదీసేలా లేదా సమాజంలో అలజడి సృష్టించే ప్రమాదం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. "75 ఏళ్ల స్వతంత్ర భారతంలో మనం వర్గాలులేని సమాజాన్ని నిర్మించామా.. లేక సమాజాన్ని మళ్లీ తిరోగమనం వైపు తీసుకెళ్తున్నామా..? తమ సంస్కృతిని పాటిస్తున్న దక్షిణాది వారిపై, ఈశాన్య రాష్ట్రాల విద్యార్థులపై ఇంకా ర్యాగింగ్ చేస్తున్నాం. వారిపై కామెంట్ చేస్తున్నాం. ఇంకా మీరు ప్రత్యేక హాస్టళ్ల గురించి అడుతున్నారు. అదృష్టవశాత్తు మన దేశంలో కులాంతర వివాహాలు జరుగుతున్నాయి. హాస్టళ్లలో అందరూ కలిసే ఉంటున్నారు. అమెరికాలోలాగా నల్లజాతీయులకు, శ్వేత జాతీయులకు వేర్వేరు పాఠశాలలున్నట్లు.. మనం విభజన కలిగిన పాఠశాలలవైపు వెళ్లడం లేదు" అని కోర్టు వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో కొత్త రూల్స్ అమలు నిలిపివేసింది. తదుపరి ఆదేశాలిచ్చే వరకు 2012 నాటి పాత మార్గదర్శకాలే కొనసాగుతాయని స్పష్టం చేసింది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా యూజీసీ న్యూ రూల్స్‌కు వ్యతిరేకంగా జనరల్ కేటగిరి విద్యార్థులు, పౌరులు ఉద్యమం చేస్తున్న సంగతి తెలిసిందే.



## కావాలనే ఇలా చేశాము మంచి గుణపాఠం అయింది

వైజాగ్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన నాలుగో టి20 మ్యాచ్‌లో భారత జట్టు 50 పరుగుల తేడాతో ఓటమిని చవిచూసింది. సొంత గడ్డపై భారత్‌కు ఇది రెండో అతిపెద్ద ఓటమిగా నమోదైంది. గతంలో దక్షిణాఫ్రికా చేతిలో 51 పరుగుల తేడాతో ఓడిపోయింది. సిరీస్‌ను ఇప్పటికే కైవసం చేసుకున్న భారత జట్టు, ఈ మ్యాచ్‌లో పలు ప్రయోగాలకు దిగింది. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పోస్ట్-మ్యాచ్ ఇంటర్వ్యూలో పేర్కొన్న ప్రకారం, జట్టు ఒక బ్యాట్స్‌మెన్‌ను తగ్గించుకుని, ప్రారంభంలో రెండు వికెట్లు కోల్పోయిన తర్వాత 180-200 లక్ష్యాన్ని ఛేదించాలనే ఇలా చేశామని చెప్పాడు. మొదట బ్యాటింగ్‌లో అద్భుతాలు చేశాం. ఒకవేళ 180 లేదా 200 చేజ్ చేయాలనుకున్నప్పుడు రెండు లేదా మూడు వికెట్లు కోల్పోతే మిగిలిన బ్యాటర్లు ఎలా ముందుకు తీసుకెళ్తారన్నది ఆలోచించాం. ప్రపంచకప్ స్క్వాడ్‌లో ఉన్న ఆటగాళ్ల అందరికి ఛాన్స్ ఇవ్వాలనుకున్నాం. ఇట్స్ ఏ గుడ్ చాలెంజ్. మళ్లీ అవకాశం వస్తే ఈసారి చేజ్ చేస్తాం. గుణపాఠం నేర్చుకున్నాం' అని సూర్య అన్నాడు.న్యూజిలాండ్ 215 పరుగులు చేయగా, భారత్ ఛేదనలో 165 పరుగులకే ఆలౌట్ అయింది. శివమ్ దూబే 23 బంతుల్లో 65 పరుగులు చేసి అద్భుతమైన పోరాటం కనబరిచాడు. భారత బౌలర్లలో అర్షదీప్ సింగ్ రెండు వికెట్లు, కుల్దీప్ యాదవ్ రెండు వికెట్లు తీశారు. న్యూజిలాండ్ తరపున టిమ్ సైఫర్ట్, డెవాన్ కాన్వే బలమైన భాగస్వామ్యంగా, మిచెల్ సాంట్నర్ అద్భుతమైన బౌలింగ్ (3/26)తో రాణించాడు. ఈ ఓటమి టీ20 ప్రపంచ కప్ ముందు జట్టుకు కొన్ని పాఠాలను నేర్పింది.

# ప్రపంచ కప్ -2026 నుంచి తప్పుకుంటే పాక్‌కు భారీ నష్టం!



టీ20 ప్రపంచకప్-2026 మెగా టోర్నీ కోసం అన్ని జట్లు ముమ్మరంగా సాధన చేస్తున్నాయి. టీ20 సిరీసులు ఆడుతూ ఫుల్ బిజీగా ఉన్నాయి. ఇదే సమయంలో ఈ మెగా టోర్నీలో పాకిస్థాన్ పాల్గొనడంపై సందిగ్ధత కొనసాగుతోంది. టీ20 ప్రపంచ కప్ కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తమ జట్టును ప్రకటించినప్పటికీ.. శ్రీలంకకు వెళ్లేందుకు ఇంకా ప్రభుత్వ నుంచి అనుమతి కోసం ఎదురు చూస్తోంది. ఈ విషయాన్ని పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీని తెలిపారు. అయితే పాక్ తమకు సంబంధం లేని బంగ్లాదేశ్ విషయంలో జోక్యం చేసుకుని అనవసర రచ్చ చేస్తుంది.టోర్నీ నుంచి పాక్ తప్పుకుంటే.ఒకవేళ పాకిస్థాన్ ఈ మెగా టోర్నీని బహిష్కరిస్తే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని క్రీడా నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. ఐసీసీ టోర్నీలో ఇండియా, పాక్ మ్యాచ్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ క్రమంలో టీ20 వరల్డ్ కప్‌లో పాక్-భారత్ మ్యాచ్ రద్దైతే బ్రాడ్‌కాస్టర్లు.. స్పాన్సర్ల నుంచి వచ్చే ప్రకటనల ఆదాయాన్ని కోల్పోవాల్సి ఉంటుంది. ఒకవేళ అదే జరిగితే ఆ నష్టానికి పీసీబీ నుంచే వసూలు చేస్తామని ఐసీసీ ఇప్పటికే హెచ్చరించింది. అలానే టోర్నీలో పాల్గొన్నందుకు ఇచ్చే 250,000 డాలర్లు (భారత కరెన్సీలో రూ. 2 కోట్లు పైమాటే)ను పాక్ కోల్పోవాల్సి ఉంటుంది. పాకిస్థాన్ సెమీఫైనల్ కు చేరితే 790,000 డాలర్లు(సుమారు రూ. 7 కోట్లు),అలానే ఫైనల్ కు చేరి.. రన్నరప్ అయితే 1.6 మిలియన్ డాలర్లు(దాదాపు రూ.15 కోట్లు) కోల్పోతుంది.ఒక వేళ పాకిస్థాన్ విజేతగా నిలిస్తే 3 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 25 కోట్లు) కోల్పోతారు. ఇదే సమయంలో ఏటా ఐసీసీ తమ సభ్య దేశాలకు రవెన్యూ వాటా ఇస్తుంది. ఈ టోర్నీలో పాకిస్థాన్ ఆడకుంటే.. ఆ రెవెన్యూ వాటాను ఐసీసీ నిలిపివేసే అవకాశం ఉంది. దీని విలువ సుమారు 34.5 మిలియన్ డాలర్లు (రూ.317 కోట్లు). ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పీసీబీ ఈ నష్టాన్ని భరించలేదు. ఫైనల్‌గా పాకిస్తాన్ తమ ప్రదర్శన బట్టి 250,000 డాలర్లు(సుమారు రూ.2.29 కోట్లు) నుంచి 4.42 మిలియన్ల డాలర్లు(దాదాపు రూ. 38 కోట్లు) వరకు కోల్పోయే ప్రమాదం ఉందని క్రీడా నిపుణులు చెబుతున్నారు. మొత్తంగా పాకిస్థాన్ టీ20 ప్రపంచ కప్ నుంచి వైదొలిగితే.. కోట్లలో నష్టపోడం ఖాయంగా కనిపిస్తుంది.

## నాకు గౌరవం లభించలేదు అందుకే గుడ్ బై చెప్పేశా



భారత అత్యుత్తమ క్రికెటర్లలో మాజీ ప్లేయర్ యువరాజ్ సింగ్ ఒకడు. టీమ్‌ఇండియా 2011 వన్డే వరల్డ్?కప్? నెగ్గడంలో యువీ కీలక పాత్ర పోషించాడు. ఇదొక్కడే కాకుండా కెరీర్?లో యువీ అనేక ఘనతలు అందుకొని లెజెండరీ బ్యాటర్‌గా పేరు సంపాదించాడు. అలాంటి యువీ 2019 వన్డే వరల్డ్‌కప్‌లో స్థానం దక్కకపోవడంతో క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఆ తర్వాత ఎప్పుడూ కూడా తన రిటైర్మెంట్ గురించి యువీ మాట్లాడలేదు.అయితే ఏడేళ్ల తర్వాత తొలిసారి యువీ తన రిటైర్మెంట్ కారణాలు వెల్లడించాడు. రెండు ప్రధాన కారణాల వల్లే తాను ఆటకు గుడ్ బై చెప్పినట్లు యువీ తెలిపాడు. ఈ మేరకు తాజాగా మాజీ టెన్నిస్ స్టార్ సానియా మీర్జాతో కలిసి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న యువీ కీలక వ్యాఖ్యలు చేశాడు. మరి ఆ కారణాలు ఏంటి యువీ ఏం చెప్పాడంటే“రిటైర్మెంట్‌కు ముందు, నా ఆటను నేను ఆస్వాదించలేకపోయాను. జట్టులో నాకు తగిన మద్దతు, గౌరవం లభించడం లేదని నాకు అనిపించడం మొదలైంది. అప్పుడు నేను క్రికెట్ ఆడటం ఎందుకు కొనసాగించాలి? అని ఆలోచించడం మొదలుపెట్టా? నేను కోరుకున్నది నాకు లభించనప్పుడు, నేను ఇంకా ఏం నిరూపించుకోవాలి అని అనిపించింది. అలాగే, నేను మానసికంగా కానీ, శారీరకంగా కానీ ఇంతకన్నా ఏం చేయలేనని అనిపించింది. అందుకే రిటైర్ కావాలని నిర్ణయించుకున్నాను. నేను క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత తర్వాత నేను సాధారణ స్థితికి వచ్చాను” అని యువరాజ్ సింగ్ పేర్కొన్నాడు.యువరాజ్ కెరీర్2000 సంవత్సరంలో యువరాజ్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేశాడు. కెన్యాతో తొలి వన్డే మ్యాచ్ ఆడాడు. ఇక 2017లో చివరి వన్డే ఆడాడు.అలాగే, నేను మానసికంగా కానీ, శారీరకంగా కానీ ఇంతకన్నా ఏం చేయలేనని అనిపించింది. అందుకే రిటైర్ కావాలని నిర్ణయించుకున్నాను. నేను క్రికెట్‌కు గుడ్ బై చెప్పిన తర్వాత తర్వాత నేను సాధారణ స్థితికి వచ్చాను” అని యువరాజ్ సింగ్ పేర్కొన్నాడు.యువరాజ్ కెరీర్2000 సంవత్సరంలో యువరాజ్ సింగ్ అంతర్జాతీయ క్రికెట్?లో అరంగేట్రం చేశాడు. కెన్యాతో తొలి వన్డే మ్యాచ్ ఆడాడు. ఇక 2017లో చివరి వన్డే ఆడాడు. మొత్తం 304 వన్డేల్లో 8,701 పరుగులు చేశాడు. ఇందులో 14 సెంచరీలు, 52 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అలాగే కెరీర్‌లో 40 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు. అందులో 1,900 పరుగులు చేశాడు. టెస్టుల్లో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలు చేశాడు.టీ20ల్లో తనదైన ముద్ర వేశాడు. 58 మ్యాచ్?ల్లో 1,177 పరుగులు చేశాడు. ఈ ఫార్మాట్‌లో 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఓవరాల్‌గా యువీ అంతర్జాతీయ కెరీర్?లో 11,778 పరుగులు, 148 వికెట్లు తీసుకున్నాడు. ఇక ఐపీఎల్?లో 132 మ్యాచ్‌ల్లో 2,750 పరుగులు చేశాడు. ఇందులో 13 హాఫ్ సెంచరీలు చేశాడు.

# భారీగా కుదేలవ్వనున్న బంగారం ధరలు గోల్డ్ ప్రియులకు ఇదొక డేంజర్ బెల్



పట్టపగ్గాలు లేకుండా పెరిగిపోతోంది బంగారం రేటు. ఏ రోజుకారోజు..సరికొత్త రికార్డులను క్రియేట్ చేస్తోంది. బంగారం ధర పెరుగుతోందంటే.. అదికొన్నవాళ్లలో ఆనందం ఉండాలి. కానీ ప్రస్తుతం బంగారం కొంటున్న వాళ్లలో ఒకరకమైన భయం మొదలయింది. ఎందుకంటే.. బంగారం ధర నిజంగా పెరుగుతోందా..? లేక ఎవరైనా కావాలని పెంచుతున్నారా..? అనే సందేహం వారిని వెంటాడుతోంది. గతంలో జరిగిన పరిణామాలు కూడా అందుకు కారణం. 2025లోనే బంగారం ధర 60 శాతం పెరిగింది. ఇది మామూలు పెరుగుదల కాదు.. అసాధారణమైన పెరుగుదల. ఇది ఒకరకంగా 'బబుల్' అంటున్నారు ఎక్స్‌పర్ట్స్. ఈ బబుల్ ఎప్పుడైనా పగిలిపోవచ్చని.. సామాన్యులు ఆ ట్రాప్‌లో పడవద్దని హెచ్చరిస్తున్నారు. బంగారం ధర ఈ స్థాయిలో పెరుగుదలకు విదేశీ సంస్థల 'రిపోర్ట్' మాయాజాలం కూడా కారణం కావచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. మార్కెట్ గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు.. గోల్డ్‌మ్యాన్ సాక్స్, జేపీ మోర్గాన్ వంటి పెద్ద పెద్ద విదేశీ రీసెర్చ్ సంస్థలు “బంగారం ఇంకా పెరుగుతుంది” అంటూ పాజిటివ్ రిపోర్ట్స్ ఇస్తాయి. సామాన్యులు ఆ రిపోర్ట్స్ నమ్మి ఎగబడి కొంటారు. అదే సమయంలో.. ఆ సంస్థలు, పెద్ద ఇన్వెస్టర్లు తమ దగ్గర ఉన్న బంగారాన్ని మెల్లగా అమ్ముకుని లాభాలు తీసుకుంటారు. చివరికి రేట్లు పడిపోయాక..వాళ్లు లాభాల్లో ఉంటారు. గరిష్ట రేటుకు కొన్న సామాన్యులు మాత్రం నష్టాల్లో చిక్కుకుంటారు.ఏదైనా వస్తువు ధర సప్లై-డిమాండ్ మీద ఆధారపడి ఉంటుంది. కానీ బంగారం ధర మాత్రం లండన్, న్యూయార్క్‌లో ఉండే కొన్ని పెద్ద బ్యాంకులు కూడబలుక్కొని ధరను ఫిక్స్ చేస్తాయన్న ఆరోపణలు ఉన్నాయి. ఎందుకంటే గతంలో జే.పీ మోర్గాన్ బ్యాంక్ “స్పూఫింగ్” అనే టెక్నిక్ వాడి గోల్డ్ రేట్‌ను అమాంతం పెంచేసింది. కొనాలని లేకపోయినా లక్షల కొద్దీ “ఫేక్ ఆర్డర్స్” పెట్టి, రేటు పెరిగాక ఆ ఆర్డర్స్ క్యాన్సిల్ చేయడమే “స్పూఫింగ్” టెక్నిక్. ఈ నేరం బయటపడ్డంతో ఆ బ్యాంకు ఏకంగా 920 మిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో సుమారు 7 వేల 600 కోట్ల రూపాయల జరిమానా కట్టింది. దీన్ని బట్టి మార్కెట్ మ్యానిపులేషన్ నిజమేనని తెలుస్తోంది.నా పాటతో ఆ ఇన్సూరెన్స్ కంపెనీకి రూ. 150 కోట్ల బిజినెస్.ఈ బంగారం ధర 'బుడగలా' పేలిపోయే అవకాశం ఉందన్న వాదనకు గతంలో జరిగిన ఘటనలు కూడా ఆధారంగా నిలుస్తున్నాయి. 1980లో బంగారం రేటు పీక్స్‌కి వెళ్లింది. దీంతో అందరూ ఎగబడి కొన్నారు. తర్వాత 57% పడిపోయింది. మళ్ళీ ఆ రేటు రావడానికి 25 ఏళ్లు పట్టింది. లేటెస్ట్‌గా 2011లో కూడా మళ్ళీ అలాగే పెరిగింది. తర్వాత 45% క్రాష్ అయ్యింది. అది కోలుకోవడానికి 4 ఏళ్లు పట్టింది. ఇప్పుడు 2026లో కూడా సేమ్ సీన్ రిపీట్ అయ్యే ఛాన్స్ ఉందని హెచ్చరిస్తున్నారు అనలిస్ట్‌లు. స్టాక్ మార్కెట్ కుప్పకూలితే ఇన్వెస్టర్లు నగదు కోసం బంగారం, వెండి ఈటీఎఫ్‌లను విక్రయించడం ప్రారంభిస్తారు. తక్కువ ధరలో దొరుకుతున్న షేర్లను కొనడానికి వీటిలో లాభాలను స్వీకరించడం సహజం. దీనివల్ల బంగారం, వెండి ధరల్లో పెద్ద ఎత్తున దిద్దుబాటు వచ్చే అవకాశం ఉంటుంది.సామాన్యుల్లో కొనాలనే ఆసక్తి ఉంటేనే ఏ వస్తువుకైనా డిమాండ్ ఉంటుంది. ఒక్కసారి వారికి ఆ సెంటిమెంట్ పోతే.. దాని ధర ఎంత పెరిగినా, తగ్గినా పట్టించుకునే వాళ్లు ఉండరు. ఇప్పటికే పేదలకు దూరమైన బంగారం..మధ్య తరగతి ప్రజలకు కూడా త్వరలోనే అందని సరుకుగా మారిపోనుంది. ప్రస్తుతం మన దగ్గర పెళ్లిళ్ల సీజన్ ఉన్నా కూడా..కొనడం తగ్గించేశారు. రిటైల్ మార్కెట్లో కొనుగోళ్లు భారీగా పడిపోయాయి. ఇది ఒక డేంజర్ సిగ్నల్. ఎప్పుడైతే సామాన్యులు కొనలేరో.. అప్పుడు రేట్లు పడటం ఖాయం. మార్కెట్ విశ్లేషకులు కూడా అదే చెబుతున్నారు. సో..బంగారం కొనాలనుకునే వాళ్లు..బీ కేర్ ఫుల్..

# మ్యూచువల్ ఫండ్ బడ్జెట్ సిఫార్సులు ఇవే! ఇక అంతా నిర్మలమ్మ చేతుల్లోనే!




గత కొన్ని సంవత్సరాలుగా మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ బలమైన వృద్ధిని సాధించింది. డిసెంబర్ 2025లో పరిశ్రమ నిర్వహణలో ఉన్న ఆస్తులు రూ.80 లక్షల కోట్లు దాటాయి. ప్రభుత్వం ఆదాయపు పన్ను సంస్కరణలను కొనసాగిస్తే, దీర్ఘకాలిక పెట్టుబడులను ప్రోత్సహిస్తే, అది రిటైల్ పెట్టుబడిదారుల విశ్వాసాన్ని పెంచుతుందని పరిశ్రమ విశ్వసిస్తుంది. డెట్ ఫండ్లలో పెట్టుబడిదారుల భాగస్వామ్యాన్ని పెంచడానికి కూడా చర్యలు అవసరం. బడ్జెట్ పై తమ అంచనాలన ప్రభుత్వానికి తెలియజేసిందని క్యాపిటల్ డైరెక్టర్ స్వప్నిల్ అగర్వాల్ అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పన్ను నిబంధనలలో వచ్చిన మార్పులు ముఖ్యంగా డెట్ మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడులను ప్రభావితం చేశాయి. డెట్ ఫండ్ల కోసం ఇండెక్సేషన్ ప్రయోజనాలను తిరిగి ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.మూలధన లాభాల పన్ను నియమాలను కూడా సరళీకరించాలి. ఇది పన్ను తర్వాత రాబడిని పెంచుతుంది, దీర్ఘకాలిక పెట్టుబడికి మ్యూచువల్ ఫండ్లను ఆకర్షణీయంగా చేస్తుంది. 2023 కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం ఇండెక్సేషన్ ప్రయోజనాలను తొలగించింది, ఇది డెట్ ఫండ్లలో దీర్ఘకాలిక పెట్టుబడులపై ప్రభావం చూపింది. ఆర్థిక వ్యవస్థకు స్థిరమైన దేశీయ మూలధనం అవసరమైన సమయంలో పాలసీ మార్పు డెట్ మ్యూచువల్ ఫండ్ల ఆకర్షణను తగ్గించిందని వాల్‌ట్రస్ట్ డైరెక్టర్, సహ వ్యవస్థాపకుడు రాహుల్ భూటోరియా అన్నారు.డెట్ మ్యూచువల్ ఫండ్లకు పాత పన్ను నియమాలు పునరుద్ధరిస్తే, గృహాల నుండి ఎచ్× మూలధనం నుండి వడ్డీ స్థిర ఆదాయ ఉత్పత్తులపై పెరుగుతుంది. ఇది బాండ్ మార్కెట్లో ద్రవ్యతను కూడా పెంచుతుంది, కంపెనీలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు నిధులను సేకరించడం సులభం చేస్తుంది. మూలధన లాభాల పన్నును తక్కువగా ఉంచాలి, తరచుగా మార్చకూడదు. ఇది ముఖ్యంగా SIPల ద్వారా పెట్టుబడిని పెంచుతుంది. ఇది పదవీ విరమణ-కేంద్రీకృత ఉత్పత్తులపై పెట్టుబడిదారుల ఆసక్తిని కూడా పెంచుతుందని ఆయన అన్నారు.ప్రభుత్వం ఈ చర్యలపై దృష్టి సారించడం కొనసాగిస్తే, క్రమబద్ధమైన పెట్టుబడి ప్రోత్సహించబడుతుంది. పెన్షన్ తరహా మ్యూచువల్ ఫండ్ పథకాలు, పదవీ విరమణ-సంబంధిత ఖాతాలు, రుణ ఆధారిత పొదుపు ఉత్పత్తులను ప్రవేశపెట్టాలని ఆయన సిఫార్సు చేశారు. ఇది కుటుంబాలు తమ దీర్ఘకాలిక పొదుపులను ఆర్థిక ఉత్పత్తులుగా మార్చడానికి సహాయపడుతుంది. ఇది భౌతిక ఆస్తులపై ప్రజల ఆధారపడటాన్ని పెంచుతుంది. వారి పదవీ విరమణ సంసిద్ధతను మెరుగుపరుస్తుంది. మార్కెట్ దృక్కోణం నుండి, మూలధన లాభాల నియమాలను, సెక్యూరిటీ లావాదేవీల పన్నును సరళీకృతం చేయడానికి చర్యలు తీసుకోవాలి.

# పీఎఫ్ అకౌంట్ ఉన్నవారికి భారీ శుభవార్త.. బడ్జెట్‌లో కేంద్రం కీలక ప్రకటన




ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశపెట్టనున్న కేంద్ర బడ్జెట్‌లో ఎలాంటి పన్ను మినహాయింపులు, పథకాలు ప్రవేశపెడతారనే విషయంపై సామాన్య, మధ్యతరగతి ప్రజలు చర్చించుకుంటున్నారు. మరో మూడు రోజులు మాత్రమే బడ్జెట్ ప్రకటనకు సమయం ఉండటంతో ప్రజల్లో అంచనా పెరిగిపోతున్నాయి. ఇక పరిశ్రమలకు ట్యాక్స్ మినహాయింపులు, జీఎస్టీ రేట్లలో సవరణలు, ప్రోత్సాహకాలు బిజినెస్ వర్గాలు ఆశిస్తున్నాయి. ఇలా బడ్జెట్‌పై అందరూ ఆశలు పెట్టుకోగా.. ఉద్యోగులు ట్యాక్స్ శ్లాబుల్లో మినహాయింపులు, ఈపీఎఫ్ విత్ డ్రాలపై ట్యాక్స్ తగ్గింపుల గురించి ఆశలు పెట్టుకున్నారు. ఈ క్రమంలో పీఎఫ్ అకౌంట్లు ఉన్నవారికి బడ్జెట్‌లో కేంద్రం భారీ శుభవార్త అందించనుందని వార్తలు వస్తున్నాయి.పీఎఫ్ విత్ డ్రాలపై ట్యాక్స్ మినహాయింపులుఈపీఎఫ్‌లో వార్షిక చందా రూ.2.65 లక్షలు లేదా యజమాని వాటా లేకపోతే రూ.5 లక్షలు దాటితే వచ్చే వడ్డీపై పన్ను కట్టాల్సి ఉంటుంది. ఉద్యోగులకు ఉపయోగపడేలా ఈ లిమిట్‌ను పెంచాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. దీంతో 2026 బడ్జెట్‌లో దీనిపై నిర్ణయం ఉండే అవకాశముందని తెలుస్తోంది. ప్రస్తుతం రూ.2.5 లక్షలుగా ఉన్న లిమిట్‌ను రూ.10 లక్షల వరకు పెంచే అవకాశముందని ప్రచారం సాగుతోందిమూడేళ్లకు తగ్గింపుప్రస్తుతం ఈపీఎఫ్‌లో ఐదేళ్ల పాటు వరుసగా ఖాతాదారులుగా ఉంటే ఆ తర్వాత పీఎఫ్ విత్ డ్రాలపై పన్ను మినహాయింపు. దీనిని మూడేళ్లకు తగ్గించాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల లే ఆఫ్స్ ఎక్కువైన సమయంలో ఉద్యోగాలు తరచూగా మారాల్సి వస్తుంది. ఇక తరచుగా వివిధ కారణాలతో కొంతమంది ఉద్యోగులు మారుతూ ఉంటారు. దీంతో మూడేళ్ల తర్వాత పీఎఫ్ అమౌంట్ విత్ డ్రా చేసుకున్నా పన్ను మినహాయింపులు ఇవ్వాలనే డిమాండ్లు వస్తున్నాయి. బడ్జెట్‌లో దీనిపై నిర్ణయం ఉంటుందని వార్తలొస్తున్నాయికనీస వేతన పరిమితి పెంపు..?ఇక ఈపీఎఫ్ కనీస వేతన పరిమితి ప్రస్తుతం రూ.15 వేలుగా ఉంది. దీనిని పెంచాలనే డిమాండ్లు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. దీంతో ఈ సారి బడ్జెట్‌లో రూ.21 వేల వరకు కనీస వేతన పరిమితిని పెంచే అవకాశముందని చెబుతున్నారు. దీని వల్ల రూ.21 వేల వరకు శాలరీ తీసుకునేవారు ఈపీఎఫ్, ఈపీఎస్ పరిధిలోకి వస్తారు.పెన్షన్ పెంపుఇక ప్రస్తుతం ఈపీఎఫ్ ఖాతాదారులకు 60 ఏళ్ల తర్వాత కనీస పెన్షన్ రూ.వెయ్యి వరకు ఉండగా.. ఈ లిమిట్‌ను 11 ఏళ్లుగా పెంచలేదు. దీంతో ఇప్పుడు రూ.5 వేల వరకు పెంచాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు.

# ఒప్పుకోకుంటే లేచి పోదామనుకున్నం



'మహానటి' కీర్తి సురేష్ తన చిన్ననాటి స్నేహితుడు, లాంగ్ టైమ్ బాయ్‌ఫ్రెండ్ ఆంటోనీ తట్టిల్‌ను ప్రేమ వివాహం చేసుకుని అభిమానులను సర్ప్రైజ్ చేసిన విషయం తెలిసిందే. అయితే తాజాగా తన ప్రేమ, పెళ్లికి సంబంధించిన కొన్ని షాకింగ్ విషయాలను కీర్తి సురేష్ తాజాగా పంచుకుంది. తాము 15 ఏళ్లుగా ప్రేమలో ఉన్నామని, ఒకానొక దశలో తమ పెళ్లికి పెద్దలు అంగీకరించకపోతే 'లేచిపోయి' పెళ్లి చేసుకోవాలని కూడా నిర్ణయించుకున్నట్లు ఆమె వెల్లడించి అందరినీ ఆశ్చర్యపరిచింది. తమ పెళ్లి ఇంత వైభవంగా, అందరి సమక్షంలో జరుగుతుందని తాము అస్సలు ఊహించలేదని, కానీ చివరికి పెద్దల అంగీకారంతో గోవాలో కుటుంబ సభ్యుల మధ్య తమ వివాహం వేడుకగా జరిగిందని కీర్తి పేర్కొంది.

పెళ్లి సమయంలో జరిగిన భావోద్వేగ క్షణాలను గుర్తు చేసుకుంటూ, ఎప్పుడూ చాలా ధైర్యంగా, దృఢంగా ఉండే ఆంటోనీ తాళి కట్టే సమయంలో తొలిసారి ఎమోషనల్ అయ్యాడని ఆమె తెలిపింది. ఆయన కళ్లలో నీళ్లు చూడటంతో తాను కూడా భావోద్వేగానికి లోనయ్యానని, 15 ఏళ్ల నిరీక్షణ కేవలం 30 సెకన్ల మంగళసూత్ర ధారణతో ఒక అందమైన బంధంగా మారిందని కీర్తి ఆనందం వ్యక్తం చేసింది. ఆ క్షణం ఒక కల నిజమైనట్లు అనిపించిందని, ఆ ఆనందంలో కన్నీళ్లు ఆగలేదని ఆమె చెప్పుకొచ్చింది. ప్రస్తుతం కీర్తి సురేష్ తన వైవాహిక జీవితాన్ని ఎంజాయ్ చేస్తూనే, వరుస సినిమాలతో కెరీర్ పరంగా కూడా దూసుకుపోతోంది.



# వరుసగా సినిమాలతో ప్రభాస్ బిజీ

వరుసగా సినిమాలు పూర్తి చేయడంలో ప్రభాస్ బిజీగా ఉన్నారు. ప్రస్తుతం 'ఫౌజీ', 'స్పిరిట్' సినిమాల చిత్రీకరణ సాగుతుండగా, 'కల్కి2' సినిమానీ పట్టాలెక్కించాలని నిర్ణయించారు. విజయవంతమైన 'కల్కి 2898 ఏడీ'కి కొనసాగింపుగా రూపొందుతున్న చిత్రమే 'కల్కి 2'. నాగ్ అశ్విన్ కొంతకాలంగా ఈ సినిమా పూర్వ నిర్మాణ పనుల్ని చేస్తూ వస్తున్నారు. వచ్చే నెలలోనే ప్రారంభం కానున్న ఈ సినిమాకీ ప్రభాస్ కొన్ని రోజులు డేట్స్ కేటాయించినట్టు తెలుస్తోంది. అంటే... మళ్లీ మూడు సినిమాల్ని ఒకేసారి ముందుకు నడిపిస్తారన్నమాట. 'ది రాజాసాబ్' ఫలితాన్ని దృష్టిలో పెట్టుకుని వీలైనంత త్వరగా ఆయన కొత్త సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే ఉద్దేశంలో ఉన్నట్టు తెలుస్తోంది. నిజానికి ఒక సినిమా పూర్తయ్యాక మరొక సినిమా అనే పద్ధతికి ఎప్పుడో ఫుల్‌స్టాప్ పెట్టేశారు ప్రభాస్. ఆయన కొంతకాలంగా ఒకేసారి రెండు, మూడు చొప్పున సినిమాల్ని ముందుకు నడిపిస్తున్నారు. 'ది రాజాసాబ్' సినిమాతో బిజీగా ఉన్న సమయంలోనే, 'కల్కి 2898 ఎ.డి', 'ఫౌజీ' సినిమాల్నీ చేశారు. దేశవ్యాప్తంగా బలమైన మార్కెట్ ఉన్న ఆయన కోసం పలు కథలు సిద్ధం అవుతున్నాయి. అన్నీ కూడా పాన్ ఇండియా స్థాయిలో, భారీ హంగులతో రూపొందుతున్న కథలే. ఏడాదికి రెండు సినిమాల్నైనా ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలనే లక్ష్యంతో ఆయన ఆయా ప్రాజెక్టుల్ని వెంట వెంటనే పట్టాలెక్కిస్తూ వాటి కోసం డేట్లు కేటాయిస్తున్నారు.

# హైప్ క్రియేట్ చేసినా.. ప్రేక్షకులు ఆదరిస్తారా అన్నదే ముఖ్యం

## సినిమాల తీరుపై నటుడు విజయ్ సేతుపతి కామెంట్స్



తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా ఇమేజ్ ఉన్న యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ యాక్టర్ విజయ్ సేతుపతి. ప్రస్తుతం అరవింద్ స్వామితో కలిసి గాంధీ టాక్స్ సినిమాలో నటిస్తున్నాడు. సాదాసీదా నటనతో ప్రేక్షకులను కట్టిపడేయడం ఈ టాలెంటెడ్ నటుడి స్పెషాలిటీ అని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నాడు మక్కళ్ సెల్వన్. ఈ రోజుల్లో చాలా మంది యాక్టర్లు, డైరెక్టర్లు తమ సినిమాలు ప్రేక్షకులను ఆకర్షించేందుకు హైప్ క్రియేట్ చేసేందుకు ఏదో ఒక విషయాన్ని హైలెట్ చేయాలని ప్రయత్నిస్తుంటారని తెలిసిందే. విజయ్ సేతుపతి తన అప్‌కమింగ్ మూకీ సినిమా 'గాంధీ టాక్స్' గురించి మాట్లాడాడు.. డైలాగ్స్ లేకుండా ఎమోషన్స్‌తో ప్రేక్షకులతో దగ్గరయ్యేందుకు రెడీ అవుతున్నారు విజయ్ సేతుపతి, అరవింద్ స్వామి. ప్రేక్షకులకు వినోదం కోసం థియేటర్లకు వస్తారు కాబట్టి ఫిల్మ్‌మేకర్స్ ప్రేక్షకులు అర్థం చేసుకోలేని విధంగా సినిమా తీయొద్దని సూచించాడు విజయ్ సేతుపతి. ఓ వైపు ప్రయోగాలకు వెల్ కమ్ చెబుతూనే.. మరోవైపు ప్రేక్షకులు ప్రత్యేకించి డబ్బులు చెల్లించి సినిమా చూసేందుకు వస్తున్నప్పుడు వారికి ఖర్చు భారమనిపించేలా సినిమా ఉండకూడదని అన్నాడు విజయ్ సేతుపతి. గాంధీ టాక్స్ స్పెషల్ సినిమా ఏం కాదు.. కానీ సరికొత్త సినిమా చూసిన అనుభూతిని మాత్రం తప్పకుండా ఇస్తుందని ధీమా వ్యక్తం చేశాడు. సినిమా సంప్రదాయ ఫార్మాట్ ను ఫాలో అవకపోవడంతో గాంధీ టాక్స్ చిత్రాన్ని ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో టీం మెంబర్స్ అంతా మొదట ఆందోళన చెందారని.. అయితే దగ్గరి స్నేహితులకు స్పెషల్ స్క్రీనింగ్ వేసిన తర్వాత పాజిటివ్ స్పందన వచ్చిందని.. దాంతో సినిమాపై నమ్మంక పెరిగిందన్నాడు విజయ్ సేతుపతి. అయితే వారిచ్చిన ఫీడ్ బ్యాక్ సినిమా మార్కెట్ కోసం ఉపయోగపడదని కూడా చెప్పాడు. టీం అంతా ముందుగా ఈ చిత్రాన్ని సూపర్ హిట్ అవుతుందని ఆశలు పెట్టుకున్నారు. కానీ వారిప్పుడు సినిమా హిట్టవ్వాలని కోరుకుంటున్నారని చెప్పుకొచ్చాడు.



# యుఫోరియాతో విజయం సాధిస్తా: గుణశేఖర్

కొన్ని సంవత్సరాలు సినిమాలకు దూరంగా విలువైన సమయాన్ని వృథా చేశానని దర్శకుడు గుణశేఖర్ చెప్పారు. కానీ, ఇప్పుడు పూర్తిగా దృష్టిసారించినట్లు తెలిపారు. ఇకపై ఎలాంటి విరామం లేకుండా నిరంతరం సినిమాలు చేస్తానని, బలమైన కంటెంట్‌తో ప్రేక్షకుల ముందుకురావడమే తన లక్ష్యమని వెల్లడించారు. ప్రస్తుతం ఆయన యుఫోరియా సినిమాతో ముందుకు వచ్చారు. ప్రేమ కథలనైనా, దేశభక్తి చిత్రాలైనా, చారిత్రక సినిమాలనైనా తనదైన శైలిలో తెరకెక్కించగల దర్శకుడు గుణశేఖర్. ఇప్పుడాయన 'యుఫోరియా'తో పలకరించేందుకు సిద్ధమయ్యారు. ఈ సినిమా ఫిబ్రవరి 6న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన తన కెరీర్ గురించి మాట్లాడారు. కొన్ని సినిమాలు ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోలేదని 'యుఫోరియా'తో హిట్‌ను సొంతం చేసుకుంటానన్న నమ్మకం ఉందన్నారు. గతంతో పోలిస్తే తన అనుభవం, ఆలోచనా విధానం ఇప్పుడు మరింత ఉన్నతస్థాయికి చేరాయన్నారు. రాబోయే ప్రాజెక్టులు మరింత ప్రత్యేకంగా ఉంటాయని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. 1992లో ఇండస్ట్రీకి వచ్చిన గుణశేఖర్ వరుస సినిమాలతో అలరించారు. 2015లో 'రుద్రమదేవి' తర్వాత 8 సంవత్సరాలు విరామం తీసుకున్నారు. తర్వాత 2023లో సమంతతో 'శాకుంతలం' తీశారు. అది కూడా అనుకున్నస్థాయిలో విజయం సాధించలేదు. ఇప్పుడు మూడేళ్ల తర్వాత 'యుఫోరియా' అనే కొత్త కాన్సెప్ట్‌తో ప్రేక్షకులను పలకరించనున్నారు. నేటి యువతకు, కుటుంబ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే వైవిధ్యమైన కథతో రూపొందిన చిత్రమిదని ఆయన తెలిపారు. భూమిక, సారా అర్జున్, నాజర్, రోహిత్, విఘ్నేశ్ గవిరెడ్డి ప్రధాన పాత్రలు పోషించారు.

# అమ్మా, నీ ఆశీర్వాదమే నా బలం

## తల్లి అంజనాదేవి పుట్టినరోజు చిరు పోస్ట్



పదవులు, ఖ్యాతి, పేరు ఎంత ఉన్నా.. తల్లి ముందు మాత్రం ప్రతి కొడుకు చిన్నవాడే. అదే విషయాన్ని మరోసారి నిరూపించారు మెగాస్టార్ చిరంజీవి. కోట్లాది మంది అభిమానులకు ఆయన లెజెండ్ అయినా, తన తల్లి అంజనా దేవి ముందు మాత్రం ఒక సాధారణ కుమారుడిగా మారిపోతారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా చిరంజీవి చేసిన భావోద్వేగ పోస్ట్ ఇప్పుడు అభిమానులను హత్తుకుంటోంది. జనవరి 29 అంజనా దేవి పుట్టినరోజు కావడంతో, చిరంజీవి సోషల్ మీడియా వేదికగా ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. 'అమ్మా.. నీ ఆశీర్వాదమే నా బలం. పుట్టినరోజు శుభాకాంక్షలు' అంటూ ఎక్స్ లో ఓ ఎమోషనల్ మెసేజ్‌ను పంచుకున్నారు. ఈ సందేశంతో పాటు ఒక ప్రత్యేక వీడియోను కూడా అభిమానులతో షేర్ చేశారు. ఆ వీడియోలో మెగా కుటుంబ సభ్యులందరితో కలిసి అంజనా దేవి గడిపిన అరుదైన క్షణాలు, కుటుంబ వేడుకల ఫోటోలు, మధురమైన జ్ఞాపకాలు కనిపిస్తున్నాయి. ఈ విజువల్స్ అభిమానులను మాత్రమే కాదు, సామాన్య ప్రేక్షకులను కూడా భావోద్వేగానికి గురిచేస్తున్నాయి. వీడియో విడుదలైన కొద్దిసేపటికే సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. మెగా అభిమానులు పెద్ద ఎత్తున స్పందిస్తూ అంజనమ్మకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. చిరంజీవి తన తల్లిపై ఉన్న ప్రేమను ఎప్పుడూ దాచుకోరు. ప్రతి ఏడాది ఆమె పుట్టినరోజు, మదర్స్ డే వంటి సందర్భాల్లో తప్పకుండా ఆమెను గుర్తు చేసుకుంటారు. షూటింగ్‌లు, రాజకీయ కార్యక్రమాలు, ఇతర బాధ్యతలతో ఎంత బిజీగా ఉన్నా.. తల్లితో సమయం గడపడానికి చిరు ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తారని సన్నిహితులు చెబుతుంటారు. కుటుంబ విలువలు, క్రమశిక్షణ, ఓర్పు, సహనం వంటి గుణాలు తన తల్లి నుంచే నేర్చుకున్నానని చిరంజీవి పలు సందర్భాల్లో వెల్లడించారు. మెగా కుటుంబానికి అంజనా దేవి ఒక అండగా, ధైర్యంగా ఉంటారని చిరు ఎప్పుడూ చెబుతుంటారు. గత ఏడాది కూడా ఆమె పుట్టినరోజును కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించారు.

# జోర్డాన్ వెళుతున్న జూనియర్ ఎన్టీఆర్..



యంగ్ టైగర్ ఎన్టీఆర్, సంచలన డైరెక్టర్ ప్రశాంత్ నీల్ కాంబినేషన్లో భారీ బడ్జెట్ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్డేట్ బయటకు వచ్చింది. సినిమా నెక్స్ట్ షెడ్యూల్ ఫిబ్రవరి 5 నుంచి జోర్డాన్ జరగబోతోందని తెలుస్తోంది. హైవోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలను ఈ షెడ్యూల్ లో చిత్రీకరించబోతున్నారు. ఈ కీలక షెడ్యూల్ షూటింగ్ కు సంబంధించి అన్ని ఏర్పాట్లను చిత్ర యూనిట్ పూర్తి చేసింది. అయితే, షూటింగ్ ప్రారంభానికి రెండు, మూడు రోజుల ముందే జూనియర్ ఎన్టీఆర్ జోర్డాన్ కు వెళుతున్నట్టు సమాచారం. ముందే వెళితే అక్కడి వాతావరణానికి అలవాటు పడవచ్చనేది తారక్ ఆలోచనగా తెలుస్తోంది. మరోవైపు ఈ సినిమాపై ఇప్పటికే పాన్ ఇండియా లెవెల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/26/A0019. Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com